ఆదివారం 1 నవంబరు 2026

https://www.telugudesam.org

చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

న్యాయం గెలిచింది

53 రోజుల అక్రమ నిర్బంధం నుంచి.. విడుదలై మూడేళ్లు పూర్తి

- వివరాలు 2 లో.

నేడే పుర పోలింగ్

- 100 పట్టణ స్థానిక సంస్థలకు ఎన్నికలు
- కట్టుదిట్టంగా ఏర్పాట్లు... సర్వం సిద్ధం
- 11,378 పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది
- 36,351 మంది పోలీసు బలగాలు
- సీసీటీవీ, వెబ్‌కాస్టింగ్, వీడియోగ్రఫీతో నిఘా
- ప్రశాంతంగా ఓటుహక్కు వినియోగించుకోవాలి
- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్‌చంద్ర పునేఠా

అమరావతి(చైతన్యరథం): పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. తొలిదశలో 100 పట్టణ స్థానిక సంస్థలకు (13 నగరపాలక సంస్థలు, 87 పురపాలక సంస్థలు/నగర పంచాయతీలు) ఎన్నికలు జరుగనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 17 మున్సిపల్ చైర్మన్ పదవులు ఏకగ్రీవమయ్యాయి. 13 మేయర్, 70 మున్సిపల్ చైర్మన్ స్థానాలకు, డివిజన్ల పరిధిలో వార్డులకు పోలింగ్ జరగ నుంది. 13 మున్సిపల్ కార్పొరేషన్లలో 153 మంది మేయర్ అభ్యర్థులు, 70 మున్సిపాలిటీలలో 367 మంది చైర్మన్ అభ్యర్థులు బరిలో ఉన్నారు. మొత్తం 3,942 వార్డు స్థానాలకు గానూ 756 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో పోలింగ్ జరగనున్న 3,186 వార్డుల్లో 9,642 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. వీరిలో కార్పొరేషన్లలోని 922 వార్డులకు 3,073 మంది, మున్సిపా లిటీల్లోని 2,382 వార్డులకు 6,669 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. మొత్తం ఓటర్ల సంఖ్య 99.36 లక్షలు ఉన్నారు. మొత్తం 11,378 కేంద్రాల్లో పోలింగ్‌ను నిర్వ హించనున్నారు. ఎన్నికల పర్యవేక్షణకు 14,628 సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశారు. 51,716 మంది పోలింగ్ అధికారులు ఇప్పటికే పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లారు.

రాష్ట్రానికి మరో తుఫాన్ ముప్పు...

యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

- 2,3,4 తేదీల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలకు ఆస్కారం
- విద్యుత్, మొబైల్ నెట్‌వర్క్‌కు అంతరాయం కలగరాదు
- అర్నబ్ బాధిత కొబ్బరి, అరటి రైతులకు నష్టపరిహారం
- ప్రభావిత ప్రాంతాల్లో పునరుద్ధరణ పనులు వేగవంతం
- ఆర్టీజీఎస్ నుంచి సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

2



ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం సోమ వారానికి తుఫాన్‌గా బలపడే అవకాశాలున్నాయని... యంత్రాంగం అప్రమత్తంగా ఉండి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. సచివాలయం ఆర్టీజీఎస్ సెంటర్ నుంచి రాష్ట్రంలో ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, అర్నబ్ తుఫాన్ విధ్వంసం అనంతరం చేపడుతున్న పునరుద్ధరణ పనులపై ఉన్నతాధికారులతో సమీక్షించారు. వాయు గుండం గమనాన్ని అంచనా వేస్తూ ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. అర్నబ్ తుఫాన్ ప్రాంతాల్లో పునరుద్ధరణ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు.

తుఫాన్ బాధితులకు ఎస్‌బీఐ రూ.5 కోట్ల విరాళం

సీఎం చంద్రబాబుకు చెక్కును అందజేసిన ప్రతినిధులు



అమరావతి(చైతన్యరథం): అర్నబ్ తుఫాన్‌తో తీవ్రంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌కు తమవంతు సాయం అందించేందుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముందుకొచ్చింది. ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.5.01 కోట్ల విరాళాన్ని అందించింది. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబును క్యాంపు కార్యాలయంలో కలిసి ఎస్‌బీఐ మేనేజింగ్ డైరెక్టర్ అమర రామ్మోహన్‌రావు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతినిధి బృందం చెక్కును అందజేశారు. తుఫాన్ బాధితు లను ఆదుకునేందుకు ఉదారంగా విరాళం అందించిన ఎస్‌బీఐ మేనేజ్‌మెంట్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు.

సీఎంను కలిసిన వారిలో ఎస్‌బీఐ అమరావతి సర్కిల్ సీజీఎం సుశీల్‌కుమార్, అమరావతి సర్కిల్ జీఎం కుందన్ జ్యోతి, అమరావతి సర్కిల్ ఏజీఎం షేక్ షమీన్‌భాను ఉన్నారు.

తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర బృందం

ఆర్నబ్ తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించేందుకు కేంద్ర బృందం శనివారం రాష్ట్రానికి చేరుకుంది. సచివాలయానికి చేరుకున్న కేంద్ర బృందానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, ఇతర అధికారులు స్వాగతం పలికారు. అనంతరం కేంద్ర హోం మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి చిత్తరంజన్ దాస్ నేతృత్వంలో ఏడుగురు సభ్యులతో కూడిన కేంద్ర బృందం అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పర్యటించింది. రావులపాలెం సీఆర్‌సీలో తుఫాన్ ప్రభా వంతో జరిగిన నష్టంపై సమీక్ష నిర్వహించారు. జరిగిన నష్టాన్ని కేంద్ర బృందానికి కలెక్టర్ వివరించారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫొటో గ్యాలరీని కేంద్ర బృందం సందర్శించింది.

ఆ ఉన్మాదిని వదలొద్దు

- రాప్తాడు ఘటనపై సీఎం చంద్రబాబు ఆదేశం
- విద్యార్థినిపై దాడి ఘటనపై తీవ్ర ఆవేదన
- బాధితురాలి తల్లికి ఫోన్‌లో పరామర్శ
- ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా
- మెరుగైన వైద్యానికి బెంగళూరుకు తరలింపు
- గ్రీన్‌ఛానల్ ఏర్పాటుకు మంత్రి లోకేష్ చర్యలు
- నేడు పరామర్శించనున్న లోకేష్

అమరావతి(చైతన్యరథం): అనంతపురం జిల్లా రాప్తాడులోని జిల్లా పరిషత్ హైస్కూలులో పదో తరగతి చదువుతున్న విద్యా ర్థినిపై ఉన్మాది దాడి చేసిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల తరగతి గదిలో రంపం తో అత్యంత అనుమానుషంగా దాడి చేయడంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తీవ్రగాయాల పాలైన విద్యార్థిని ఆరోగ్య పరిస్థితి ని, అందుతున్న చికిత్స గురించి అధికారులతో మాట్లాడారు. నింది తుడిని పట్టుకుని కఠినంగా శిక్షించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. విద్యార్థిని తల్లితో ఫోన్‌లో మాట్లాడి ధైర్యం చెప్పారు. ధైర్యంగా ఉండాలని, నిందితుడిని పట్టుకుని కఠినంగా శిక్షిస్తామని తెలిపారు. విద్యార్థిని కాపాడుకునేందుకు అన్ని ప్రయత్నాలు చేద్దా మని..ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

విద్యార్థినికి అందుతున్న వైద్యసాయంపై స్థానిక ఎమ్మెల్యే పరిటాల సునీతతో కూడా మాట్లాడారు. ఉన్మాది దాడిలో గాయపడిన మరో విద్యార్థిని ఆరోగ్య పరిస్థితి గురించి కూడా అడిగి తెలుసుకున్నారు. ఇద్దరికీ మెరుగైన వైద్యచికిత్స అందించాలని అధికారులను ఆదే శించారు. కాగా ఘటనపై స్పందించిన లోకేష్ ఆదేశాలతో విద్యా ర్థిని మెరుగైన చికిత్స కోసం బెంగళూరు తరలించారు. కర్నాటక ప్రభుత్వంతో మాట్లాడి గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకున్నారు. మంత్రి నారా లోకేష్ ఆదివారం మధ్యాహ్నం బెంగ ళూరు మణిపాల్ ఆస్పత్రికి వెళ్లనున్నారు. అనంతరం చిన్నారి కుటుంబసభ్యులను పరామర్శించనున్నారు.

చైతన్యరథం

రాష్ట్రానికి మరో తుఫాన్ ముప్పు...

యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

- 2,3,4 తేదీల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలకు ఆస్కారం
- విద్యుత్, మొబైల్ నెట్‌వర్క్‌కు అంతరాయం కలగరాదు
- అర్నబ్ బాధిత కొబ్బరి, అరటి రైతులకు నష్టపరిహారం
- ప్రభావిత ప్రాంతాల్లో పునరుద్ధరణ పనులు వేగవంతం
- ఆర్టీజీఎస్ నుంచి సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రానికి మరో తుఫాన్ ముప్పు ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఆగ్నేయ బంగాళాఖాతం లో ఏర్పడిన వాయుగుండం సోమవారానికి తుఫాన్‌గా బలపడే అవకాశాలున్నాయని, నవంబరు 2, 3, 4 తేదీల్లో దక్షిణ కోస్తాం ధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు వివరించారు. సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ నుంచి రాష్ట్రంలో ప్రస్తుత వాతా వరణ పరిస్థితులు, అర్నబ్ తుపాను విధ్వంసం అనంతరం చేపడు తున్న పునరుద్ధరణ పనులపై సీఎం ఉన్నతాధికారులతో సమీక్షిం చారు. ప్రస్తుతం ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుం డం గమనాన్ని ఉపగ్రహ చిత్రాలు, డాప్లర్ రాడార్ల ద్వారా ప్రతి ఆరు గంటలకు ఓసారి అంచనా వేస్తూ ముందస్తు చర్యలు చేప ట్టాలని సూచించారు. సమర్థ నీటి నిర్వహణ ద్వారా వర్షపు నీటిని సద్వినియోగం చేసుకునేందుకు ఉన్న అవకాశాలను కూడా గుర్తిం చి తగిన ప్రణాళిక చేయాలని నిర్దేశించారు.

మొబైల్ నెట్‌వర్క్‌కు అంతరాయం లేకుండా ప్రణాళిక

విద్యుత్ అంతరాయం ఏర్పడినా మొబైల్ నెట్‌వర్క్ పనిచేసేలా అన్ని మండల కేంద్రాల్లో డీజిల్ జనరేటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. రాష్ట్రంలోని బీఎస్ఎన్ఎల్ 4,500 టవర్లతో పాటు ఇతర టెలికాం నెట్‌వర్క్‌లకు నిరంతర విద్యుత్ అందించే ప్రత్యా మ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ అవకాశాలను కూడా పరిశీలించాలని చెప్పారు. అర్నబ్ తుపాను ప్రభావిత ప్రాంతాల్లో 7 వేల మంది సిబ్బంది, 400 యంత్రాలతో విద్యుత్ పునరుద్ధరణ పనులు యుద్ధప్రాతిపదికన జరుగుతు న్నాయని అధికారులు తెలిపారు. వీటిని వేగంగా పూర్తి చేసి అన్ని గృహాలకు విద్యుత్ సరఫరా అందించాలని సీఎం ఆదేశించారు. తుఫాను సమయంలో దెబ్బతిన్న రోడ్లను యుద్ధప్రాతిపదికన పున రుద్ధరించాలని ఆదేశించారు. కాకినాడ వద్ద ప్రొటెక్షన్ వాల్‌ను పునరుద్ధరించాలని తెలిపారు. నరసాపురం, కాట్రేనికోన ప్రాంతా ల్లో కాలువల పూడిక తొలగించాలని సూచించారు. కోనసీమ, పశ్చిమగోదావరి జిల్లాల్లో నీరు దిగువ ప్రాంతాలకు సజావుగా వెళ్లేలా డ్రెయినేజీ వ్యవస్థను మెరుగుపరచాలన్నారు. భవిష్యత్తులో రోడ్లు, కాలువలు ముంపునకు గురికాకుండా ప్రత్యేక ఎస్ఓపీ రూపొందించాలని ఆదేశించారు.

ప్రతి రైతుకూ పంటల బీమా భరోసా

ప్రకృతి విపత్తుల నుంచి రైతులను ఆదుకునేందుకు ఇన్‌పుట్ సబ్సిడీతో పాటు పంటల బీమాపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. వచ్చే సీజన్ నుంచి ప్రతి రైతు బీమా పరిధి లోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. 47 లక్షల మంది రైతు కు చేరువయ్యేందుకు యాప్‌ను వినియోగించుకోవాలని, ప్రకృతి వ్యవసాయంపై చైతన్యం కల్పించాలని చెప్పారు. సాంకేతికతను వినియోగిస్తున్న చాంపియన్ రైతులను గుర్తించాలని సూచించారు. అర్నబ్ తుపాను వల్ల కొబ్బరి, అరటి పంటలకు జరిగిన నష్టంపై ముఖ్యమంత్రి సమీక్షించారు. కొబ్బరి పంట దెబ్బతిన్న 1,293 హెక్టార్లకు హెక్టారుకు రూ.54 వేల చొప్పున, నేల కొరిగిన, తలలు దెబ్బతిన్న ఒక్కో కొబ్బరి చెట్టుకు రూ.1,500 చొప్పున పరిహారం అందించాలని ఆదేశించారు. సుమారు 1.95 లక్షల కొబ్బరి చెట్లు దెబ్బతిన్నట్లు అధికారులు వివరించారు. అలాగే 15 వేల హెక్టార్ల లో దెబ్బతిన్న అరటి పంటకు హెక్టారుకు రూ.35 వేల చొప్పున పరిహారం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సమీక్షలో ఐటీ, ఆర్టీజీఎస్ కార్యదర్శి కాటమనేని భాస్కర్, విద్యుత్, విపత్తుల నిర్వహణ శాఖల ఉన్నతాధికారులు, వివిధ టెలికాం సంస్థల ప్రతినిధులు పాల్గొ న్నారు.

న్యాయం గెలిచింది

- 53 రోజుల అక్రమ నిర్బంధం నుంచి.. విడుదలై మూడేళ్లు పూర్తి
- కోట్లాది మంది స్పందన ఆజన్మాంతం మరువలేను
- గ్రాటిట్యూడ్ కార్యక్రమం జీవితాంతం గుర్తుంటుంది
- మీ ప్రేమను, అభిమానాన్ని ఎల్లప్పుడూ నిలబెట్టుకుంటా
- కష్టకాలంలో అండగా నిలిచిన వారికి ధన్యవాదాలు
- నాటి ఘటనను గుర్తు చేసుకున్న సీఎం చంద్రబాబు

అమరావతి(చైతన్యరథం): గత వైసీపీ ప్రభుత్వంలో అక్రమంగా అరెస్టు చేసి అన్యాయంగా జైలుకు పంపినప్పుడు తనకు మద్దతుగా నిలుస్తూ గళం విప్పిన కోట్లాదిమంది జన స్పందనను తాను ఎప్పటికీ మరువలేనని సీఎం చంద్రబాబు గుర్తుచేసుకున్నారు. 53 రోజుల అక్రమ నిర్బంధం తర్వాత రాజమండ్రి జైలు నుంచి విడుదలై మూడేళ్లు పూర్తయిన సందర్భంగా నాటి ఘటనను గుర్తు చేసుకుంటూ ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. కోట్లాది హృదయాల స్పందన నా జీవితాంతం మర్చిపోలేను. సరిగ్గా మూడేళ్ల క్రితం ఇదేరోజు...53 రోజుల అక్రమ నిర్బంధం తర్వాత రాజమండ్రి జైలు నుంచి బయటకు వచ్చాను. నాడు విధ్వంస పాలనను ప్రశ్ని స్తుంటే సహించలేని పాలకులు ప్రజలను, ప్రతిపక్షాలను అణిచి వేసే ప్రయత్నం చేశారు. ఇందులో భాగంగా కనీసం నోటీసు కూడా ఇవ్వకుండా నంద్యాలలో నన్ను అర్ధరాత్రి అన్యాయంగా అరెస్టు చేశారు. అది అక్రమ నిర్బంధమని, కుట్రపూరిత అరెస్టు అని అందరికీ తెలిసింది. నాలుగున్నర దశాబ్దాల రాజకీయ జీవి తంలో ఆ 53 రోజులూ నా జీవితంలో అత్యంత కఠినమైనవి. న్యాయస్థానం ఇచ్చిన తీర్పుతో ఇదేరోజున మళ్లీ ప్రజల్లోకి వచ్చా ను. నేను జైలులో ఉన్న సమయంలో నాకు అండగా నిలిచిన కోట్లాది తెలుగు ప్రజల మద్దతును నా జీవితంలో మర్చిపోలేను. నిర్బంధంతో నన్ను ఒంటరిని చేయాలనుకున్న కుట్రలు...యావత్ తెలుగుజాతి తిరుగుబాటుతో బద్దలయ్యాయి. గ్రాటిట్యూడ్ పేరుతో మద్దతుగా నిలిచిన వారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

తెలుగు జాతి చొరవ నన్ను నిలబెట్టింది

నియంతల అణిచివేతను ధిక్కరించి తెలుగు జాతి చూపిన చొరవ నన్ను నిలబెట్టింది. మంచి పాలనా విధానాలతో ప్రజలకు మంచి చేస్తే ఎలా గుర్తు పెట్టుకుంటారో, ఎలా మద్దతుగా నిలుస్తా రో ప్రజాస్పందన నిరూపించింది. ముఖ్యంగా ఎంత నిర్బంధం ఉన్నా గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన సీబీఎన్ గ్రాటిట్యూడ్ కార్యక్రమంలో వేలాదిగా తరలివచ్చిన యువత, సాఫ్ట్‌వేర్ ఉద్యోగు లు, ప్రొఫెషనల్స్ నా కోసం నినదించిన ఘటన నాకు జీవితాంతం గుర్తుండిపోతుంది. నేను తెచ్చిన సంస్కరణలు, కల్పించిన అవకా శాలతో మంచి ఉద్యోగాలు పొందిన వారు గ్రాటిట్యూడ్ పేరుతో స్వచ్ఛందంగా రోడ్డెక్కడం ఎంతో గొప్ప విషయం. రాష్ట్రంలో, దేశంలో....ప్రపంచ వ్యాప్తంగా 60కి పైగా దేశాల్లో తెలుగువారు, ప్రజాస్వామ్యవాదులు బయటకు వచ్చి స్వచ్ఛందంగా సంఘీభావం తెలిపారు. రోడ్డెక్కి నాటి పాలకుల కుట్రలపై నిరసనలు తెలిపారు. ప్రభుత్వ దుశ్చర్యను ఖండించారు. పల్లెల్లో సామాన్య మహిళల నుంచి ప్రపంచస్థాయి కార్పొరేట్ కంపెనీల సీఈవోల వరకు... రైతుల నుంచి సాఫ్ట్‌వేర్ నిపుణుల వరకు...విద్యార్థుల నుంచి ప్రవా సాంధ్రుల వరకు...సమాజంలోని ప్రతివర్గం నుంచి వెల్లువెత్తిన మద్దతు అపూర్వం. రాజకీయాలకు ఎప్పుడూ దూరంగా ఉండే నా సతీమణి, నా కుటుంబసభ్యులు సైతం 'నిజం గెలవాలి' అని మీ వద్దకు వస్తే...వారితో కలిసి అడుగేసి నిజాన్ని గెలిపించారు. ధర్మాన్ని నిల బెట్టారు. నాకు మద్దతు పలికిన ప్రతి పౌరుడికి, కార్యకర్తకు, అభిమానికి, ప్రజాస్వామ్యవాదికి, ప్రపంచ వ్యాప్తంగా సంఘీభావం తెలిపిన ప్రతిఒక్కరికీ మరోసారి కృతజ్ఞతలు తెలియ జేస్తున్నాను. నాడు నా కష్టాన్ని తమ కష్టంగా భావించి స్పందించిన, మంచికి మద్దతుగా నిలిచిన ప్రతిఒక్కరికీ శిరస్సు వంచి నమస్క రిస్తున్నాను. మీ ప్రేమను, అభిమానాన్ని, నమ్మకాన్ని నా జీవితాం తం నిలబెట్టుకుంటాను. నా కోసం నిలిచిన మీకోసం చివరి వరకు నిలబడతాను. మీ నమ్మకం, అభిమానం నా బలం. మీ భవిష్యత్తు నా సంకల్పం. మీ అందరి మద్దతు, సహకారం, భాగస్వామ్యంతో 2047 నాటికి తెలుగు జాతిని నెంబర్ 1 చేస్తానని పునరు ద్ఘాటించారు.

జైలు నుంచి చంద్రబాబు విడుదలకు మూడేళ్లు

అక్రమ కేసుల్ని కొట్టివేసిన ఏసీబీ కోర్టు... హైకోర్టు... సుప్రీంకోర్టు

చంద్రబాబు అక్రమ అరెస్టుపై 53 రోజులు విశ్వవ్యాప్త జనాగ్రహం

నిజం గెలిచింది... కూటమికి ఘన విజయం చేకూర్చిన ప్రజలు

- మూడేళ్ల క్రితం 2023 సెప్టెంబరు 9న ప్రజాస్వామ్య విలువలను, న్యాయ వ్యవస్థపై ప్రజలకున్న నమ్మకాన్ని ప్రశ్నార్థకం చేస్తూ అప్పటి వైసీపీ ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిని అక్రమంగా అరెస్టు చేసింది. 2023 అక్టోబరు 31న మూడేళ్ల క్రితం చంద్రబాబు నాయుడు బెయిల్‌పై విడుదలయ్యారు.
- రాజకీయ కక్షతో, అధికార దుర్వినియోగంతో సాగించిన ఆ అరెస్టు ద్వారా చంద్రబాబు నాయుడుని ప్రజలకు దూరం చేయాలని, తెలుగుదేశం పార్టీని బలహీనపరచాలని వైసీపీ ప్రభుత్వం కుట్ర చేసింది. కానీ వారి కుట్రలు ఫలించలేదు.

అక్రమ అరెస్టుతో ఆపలేని నాయకత్వం

- చంద్రబాబునాయుడుని జైలులో పెట్టగలిగారు కానీ ఆయనపై ప్రజలకున్న విశ్వాసాన్ని బంధించలేకపోయారు.
- ఒక నాయకుడిని అణచివేయాలని ప్రయత్నిస్తే ప్రజల మద్దతు మరింత బలపడుతుందని ఆ ఘటన నిరూపించింది.
- రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు నిరసన గళం వినిపించారు.

ప్రజలే ఇచ్చిన సమాధానం

- చంద్రబాబునాయుడుకి జరిగిన అన్యాయంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.
- ఆయన విడుదల కోసం రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ప్రార్థనలు, నిరసనలు, సంఘీభావ కార్యక్రమాలు నిర్వహించారు.
- ప్రజాస్వామ్యంలో అంతిమ నిర్ణేతలు ప్రజలేనని, వారి తీర్పే అత్యంత శక్తివంతమైనదని ఆ పరిణామాలు చాటిచెప్పాయి.
- జైలు నుంచి విడుదల–ప్రజాస్వామ్య పోరాటంలో కీలక ఘట్టం
- న్యాయపోరాటం అనంతరం చంద్రబాబునాయుడు బెయిల్‌పై విడుదలయ్యారు.
- ఆయన విడుదలకేవలం ఒక నాయకుడికి లభించిన స్వేచ్ఛ మాత్రమే కాదు... ప్రజాస్వామ్య విలువలు, న్యాయ వ్యవస్థపై ప్రజల విశ్వాసానికి సంబంధించిన కీలక ఘట్టం.
- ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో ప్రజలు కూటమికి ఘన విజయం అందించి తమ రాజకీయ తీర్పును స్పష్టంగా వెల్లడించారు.

కక్ష సాధింపునకు అభివృద్ధితో సమాధానం

- అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు నాయుడు గారు కక్ష సాధింపుకుకాకుండా రాష్ట్రపునర్నిర్మాణానికి ప్రాధాన్యతఇచ్చారు.
- అమరావతి నిర్మాణం, పోలవరం, పెట్టుబడులు, యువతకు ఉద్యోగావకాశాలు, సంక్షేమ పథకాల అమలు దిశగా ముందుకు సాగుతున్నారు.
- వ్యక్తిగత వేధింపులకు అభివృద్ధి, విధ్వంసక పాలనకు సుపరిపాలనతో సమాధానం చెబుతున్నారు.

ఈ రోజు మనం గుర్తు చేసుకోవాల్సిన సందేశం

- రాజకీయాల్లో విమర్శలు ఉండవచ్చు, పోరాటాలు ఉండవచ్చు. కానీ చట్టాన్ని, ప్రజాస్వామ్య విలువలను గౌరవించాలి.
- అధికారాన్ని రాజకీయ కక్ష సాధింపులకు ఉపయోగించకూడదు.
- ప్రజల కోసం నిరంతరం పనిచేసే నాయకత్వాన్ని ప్రజలు ఎప్పటికీ ఆదరిస్తారు.

ముగింపు సందేశం

- మూడేళ్ల క్రితం చంద్రబాబునాయుడుని జైలులో బంధించారు. కానీ ఆయన ఆత్మవిశ్వాసాన్ని, ప్రజలతో ఆయనకున్న అనుబంధాన్ని బంధించలేకపోయారు.
- అక్రమ అరెస్టుతో ప్రారంభమైన ఆ చీకటి అధ్యాయానికి ప్రజల తీర్పు సమాధానమిచ్చింది. ప్రజల ఆశీర్వాదంతో తిరిగి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నేడు రాష్ట్ర అభివృద్ధి కోసం ముందుకు సాగుతున్నారు.
- ఇది ఒక నాయకుడి పోరాట గాథ మాత్రమే కాదు. ప్రజాస్వామ్యంపై ప్రజలకున్న విశ్వాసానికి, ప్రజాశక్తి ముందు అధికార అహంకారం ఓడిపోతుందనే సత్యానికి నిదర్శనం. నాడు చంద్రబాబుకి అండగా నిలిచిన ప్రతీ ఒక్కరికీ వందనాలు.

జై తెలుగుదేశం! జై చంద్రబాబు!

గాయపడిన విద్యార్థిని బెంగళూరు తరలింపు

- **గ్రీన్ ఛానల్ ఏర్పాటుకు వేగంగా చర్యలు**
- **మెరుగైన వైద్యానికి మంత్రి లోకేష్ పర్యవేక్షణ**

అమరావతి(చైతన్యరథం): అనంతపురం జిల్లా రాప్తాడు జడ్పీ హైస్కూల్‌లో ఉన్మాది దాడితో తీవ్రంగా గాయపడిన పదో తరగతి విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించేందుకు మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు బెంగళూరులోని మణిపాల్ ఆస్పత్రికి తరలించారు. లోకేష్ ముందుగానే మణిపాల్ ఆసుపత్రి ఉన్నతస్థాయి వైద్యవర్గాలతో మాట్లాడి మెరుగైన వైద్యం అందిం చాలని కోరారు. బాలికను తరలించేందుకు గ్రీన్ ఛానల్ ఏర్పాటు కోసం కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడారు. బాధితురాలికి మెరుగైన వైద్యసాయం అందించడమే ధ్యేయంగా మంత్రి ప్రతి క్షణం జిల్లా యంత్రాంగం, వైద్యులతో మాట్లాడుతూ సమన్వయ పరుస్తున్నారు. బాలికపై ఉన్మాది దాడి చేసిన ఘటన తెలిసిన క్షణం నుంచి పోలీసు, విద్య, జిల్లా అధికార యంత్రాంగంతో లోకేష్ మాట్లాడుతూనే... మెరుగైన వైద్యం అందించేందుకు బెంగళూరు తరలింపు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

ఉన్మాదులను ఉక్కుపాదంతో అణిచేస్తాం

అంతకుముందు ఘటన వివరాలు తెలిసిన వెంటనే లోకేష్ స్పందించారు. చిన్నారి చెల్లిని క్లాస్ రూములో నెత్తుటి మడుగులో చూశాక కన్నీళ్లు ఆగడం లేదు. గుండె బరువెక్కింది. రాప్తాడులో ఉన్మాది ఘాతుకం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. ఉన్మాదులను ఉక్కుపాదంతో అణిచేస్తాం. ఆడపిల్లలు, మహిళల వైపు కన్నెత్తి చూడాలంటే భయపడేలా చేస్తాం. పిల్లల భద్రత పట్ల నిర్లక్ష్యం వహించేవారు ఎంతటి వారైనా చర్యలు తప్పవని హెచ్చరించారు.

వల్లభాయ్ పటేల్ ఉక్కు సంకల్పం స్ఫూర్తిదాయకం

- సీఎం చంద్రబాబు ఘన నివాళి



అమరావతి(చైతన్యరథం): సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా సీఎం చంద్రబాబు ఒక ప్రకటనలో ఘన నివాళులర్పించారు. భారతదేశాన్ని ఏకం చేసి అఖండ భారత నిర్మాణానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ పునాదులు వేశారు. దేశ ఐక్యత,సమగ్రత, సార్వభౌమత్వాలను పరిరక్షించడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన అసమానకృషి మరువలేం. ఆయన ఆశయాలను భావితరాలకు అందించాలనే సంకల్పంతో ప్రతిఏటా అక్టోబర్ 31న 'రాష్ట్రీయ ఏక్తా దివస్'జరుపుకుంటున్నాం. సర్దార్ వల్లభాయ్ పటేల్ దార్శనికత, ఉక్కు సంకల్పం యావత్ జాతికి సదా స్ఫూర్తిదాయకమని కొనియాడారు. దేశ ఐక్యతను కాపాడు కోవడం ప్రతి పౌరుడి పవిత్ర బాధ్యత, సంకల్పం కావాలని కోరుకుంటూ అంద రికీ 'రాష్ట్రీయ ఏక్తా దివస్' శుభాకాంక్షలు తెలిపారు.

మంత్రి లోకేష్ నివాళి

స్వాతంత్ర్య సమరయోధులు, భారత మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా మంత్రి లోకేష్ ఘన నివాళులర్పించారు. ఆయన దార్శనికత, అచంచల దేశ భక్తి నేటితరానికి స్ఫూర్తిదాయకం. దేశ సమగ్రత, ఐక్యత కోసం విశేషంగా కృషిచేశారు. జాతీయ ఐక్యతా దినోత్సవం సందర్భంగా ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయ సాధనకు అందరం పునరంకితమవుదామని పిలుపునిచ్చారు.

టీడీపీ మేయర్, చైర్మన్ అభ్యర్థులు - సైకిల్ గుర్తు

ముక్కా శ్రావణి
విశాఖపట్నం

కోవెలమూడి లక్ష్మిఅపర్ణ
గుంటూరు

అవనాపు భార్గవి
విజయనగరం

మన్నెం శ్రీనివాసప్రసాద్
తిరుపతి

అబ్దుల్ అబిదా
మచిలీపట్నం

మట్లి సువర్ణ
కడప

కరారి హేమలత
చిత్తూరు

పాలుబోయిన రూప్‌కుమార్
నెల్లూరు

బొల్లెద్దుల విజయప్రత్యూష
కర్నూలు

నల్లమల్లి శ్రీశిల్ప
ఒంగోలు

మాచాని సునీత
ఎమ్మిగనూరు

లోకేష్‌గౌడ్
బేతంచర్ల

కోట్ల సుజాతారెడ్డి
డోన్


పి.బాబన్
నంద్యాల

చింతకాయల పద్మావతి
నర్సీపట్నం

చెన్నంపల్లి నాగమణి
ఆదోని

చదిపిరాళ్ల జ్యోతి
జమ్మలమడుగు

గీత
పులివెందుల

అర్షియాబాను
కదిరి టౌన్

త్రివేంద్రనాయుడు
పెనుకొండ

వరిసె సుధాకర్ నేతా
ధర్మవరం

యశోధ గౌడ్
గుంతకల్లు

టంకశాల హనుమంతు
రాయదుర్గం

బుట్టా లక్ష్మి
కళ్యాణదుర్గం

షేక్ రేష్మా పర్వీన్
తాడిపత్రి

దొంతు శారదమ్మ
వెంకటగిరి

షేక్ షకీరా
నాయుడుపేట

పిట్ల సుహాసిని
సూళ్లూరుపేట

గుండ్లపల్లి శ్రీరామకుమార్
మదనపల్లి

బొమ్మిరెడ్డి షకీలా
ఆత్మకూరు

చైతన్యరథం

టీడీపీ మేయర్, చైర్మన్ అభ్యర్థులు - సైకిల్ గుర్తు

దొడ్ల విజయలక్ష్మిరెడ్డి
బుచ్చిరెడ్డిపాలెం

రాజ్యలక్ష్మి
పలమనేరు

నరేంద్రుల వినీత
జగ్గయ్యపేట

వక్కలగడ్డ మల్లికార్జునరావు
మార్కాపురం

కన్నెగంటి అమూల్య
కొండపల్లి

యేనుముల సుష్మారెడ్డి
మాచర్ల

రాజ్‌కుమార్
కుప్పం

శాఖమూరి వంశీధర్
నందిగామ

మారెళ్ల రామాంజనేయులు
సత్తెనపల్లి

షమీమ్‌ఖాన్
వినుకొండ

చేదుర్తిపాటి ప్రవీణ్‌కుమార్
ఉయ్యూరు

శిద్దా సుధాకర్
చీమకుర్తి

అశోక్ కాకాని
అద్దంకి

అవర్ణ కుర్ర
రేపల్లె

హానీస్పందన ఎరిచర్ల
చీరాల

విజయలక్ష్మి కంఠమని
కొవ్వూరు

నిలోఫర్ బిలాల్
ఆకివీడు

అక్షిత యార్లగడ్డ
ఏలేశ్వరం



రాజా సూరిబాబు రాజు
పెద్దాపురం

బర్రె ఇళయరాజా
నూజివీడు

రొంగల అనూష
జంగారెడ్డిగూడెం

వేగుళ్ల అజయకుమార్
మండపేట

శేషారావు మేడిశెట్టి
రామచంద్రపురం

రాంబర్కి స్వప్న
బొబ్బిలి

అశి లీలావతి
ఇచ్ఛాపురం

కరుణ బెలగం
పార్వతీపురం

గంగాభవానీ వజ్జా
పలాస కాశీబుగ్గ

మొల్లా సబేరున్నీసా
నందికొట్కూరు

పురుడి మంజునాథ్
హిందూపురం

తెలుగుదేశం పార్టీ

కూటమి అభ్యర్థుల విజయానికి సమష్టి కృషి

- మూడు పార్టీల శ్రేణులంతా ఒక్కటిగా గెలుపునకు కృషి
- రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఐక్యంగా పనిచేస్తాం
- మంత్రి అచ్చెన్నాయుడితో మర్యాదపూర్వక భేటీలో జనసేన నేతలు

కోటబొమ్మాళి (చైతన్యరథం): రాష్ట్ర పార్టీ ఆదేశాలకు అనుగుణంగా కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సమన్వయంతో పనిచేస్తామని జనసేన నాయకులు స్పష్టం చేశారు. రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపునకు అంకితభావంతో, చిత్తశుద్ధితో కృషి చేస్తామని వెల్లడించారు. శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం బోరుబద్ర గ్రామానికి చెందిన జనసేన నాయకుడు వల్లభ శ్రీనివాసరావు జనసేన పార్టీ ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నేపథ్యంలో ఆ పార్టీ నాయకులు కోటబొమ్మాళి మండలం నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎన్నికల కార్యాచరణ, కూటమి పార్టీల మధ్య సమన్వయం, గ్రామాల అభివృద్ధి తదితర అంశాలపై చర్చించారు. జనసేన నాయకులు మాట్లాడుతూ.. పార్టీల మధ్య సమన్వయమే కూటమి బలం.. అభివృద్ధే మా ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలంతా ఒకే కుటుంబ సభ్యులుగా కలిసికట్టుగా పనిచేస్తూ కూటమి అభ్యర్థుల విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని మంత్రికి వివరించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం గత 28 నెలలుగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తామని తెలిపారు. గ్రామస్థాయిలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించి, ఎన్నికల ప్రచారంలో సమష్టిగా ముందుకు సాగుతామని చెప్పారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో చోటుచేసుకున్న అరాచకాలు, ప్రజలు ఎదుర్కొన్న సమస్యలను కూడా ప్రజలకు వివరిస్తామని జనసేన నాయకులు పేర్కొన్నారు. గ్రామాల సమగ్ర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మూడు పార్టీల శ్రేణులు పరస్పర సహకారంతో పనిచేస్తాయని వెల్లడించారు. ఎన్నికల వేళ కూటమి ఐక్యతను చాటుతూ, పార్టీ అధిష్టానం నిర్దేశించిన కార్యాచరణ ప్రకారం ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వల్లభ శ్రీనివాసరావు, వల్లభ రవి, వల్లభ జోగారావు, డి. నవీన్, తదితరులు పాల్గొన్నారు.

నిజం గెలిచింది.. రాష్ట్రం అభివృద్ధి బాట పట్టింది

- అక్రమ నిర్బంధం నుంచి చంద్రబాబు విడుదలకు మూడేళ్లు
- న్యాయస్థానాల్లో వీగిపోయిన తప్పుడు కేసులు, చంద్రబాబు నిజాయితీకి నిదర్శనం
- ప్రతీకార రాజకీయాలు మా నైజం కాదు, అభివృద్ధితోనే ప్రత్యర్థులకు సమాధానం
- టీడీపీ నేత ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ

అమరావతి (చైతన్యరథం):తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ కేసులను ఎదుర్కొని జైలు నుంచి విడుదలై సరిగ్గా మూడేళ్లు పూర్తవుతోందని టీడీపీ నేత ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ పేర్కొన్నారు. ఆనాడు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పెట్టిన తప్పుడు కేసులన్నీ కోర్టుల్లో నిలబడలేక వీగిపోయాయని, అంతిమంగా సత్యమే గెలిచిందని ఆయన స్పష్టం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా నంద్యాలలో చంద్రబాబు నాయుడుని అర్ధరాత్రి వేళ అక్రమంగా అరెస్ట్ చేశారన్నారు. గత జగన్ ప్రభుత్వం సృష్టించిన అబద్ధపు కేసులన్నింటినీ ఏసీబీ కోర్టు, హైకోర్టు, చివరకు సుప్రీంకోర్టు సైతం కొట్టివేశాయి. అధికారాన్ని అడ్డం పెట్టుకుని చేసిన దుర్మార్గానికి ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎన్నికల్లో వైసీపీకి కేవలం 11 సీట్లు ఇచ్చి తగిన రీతిలో శిక్షించారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు నాణ్యమైన నైపుణ్యాలు నేర్పించి, వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించి, వారి కుటుంబాలను ఆదుకోవాలనే మహత్తర ఆశయంతో 2014-19 మధ్య చంద్రబాబు స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టును తీసుకొచ్చారు. ఈ సెంటర్ల ద్వారా సుమారు 2.13 లక్షల మందికి పైగా యువతకు శిక్షణ అందింది. వేలాది మంది యువతీయువకులు ఉపాధి పొంది స్థిరపడ్డారు. ఇంతటి పవిత్రమైన పథకంలో అవినీతి జరిగిందంటూ అసత్యాలు ప్రచారం చేసి, చంద్రబాబుని అన్యాయంగా 53 రోజుల పాటు జైల్లో పెట్టారు. చంద్రబాబు నిజాయితీ, రాష్ట్రం కోసం ఆయన పడిన కష్టం ప్రజలకు స్పష్టంగా తెలుసు. అందుకే ఆ 53 రోజులు కేవలం టీడీపీ కార్యకర్తలే కాకుండా, సామాన్య ప్రజలు, మహిళలు, యువత స్వచ్ఛందంగా రోడ్లపైకి వచ్చి శాంతియుత నిరసనలు చేపట్టారు. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు ఆనాడు హైటెక్ సిటీ, ఇంజినీరింగ్ కాలేజీలతో తీర్చిదిద్దిన నిపుణులు ప్రపంచవ్యాప్తంగా ఉండటంతో, విదేశాల్లో సైతం ఆయన కోసం నిరసన గళాలు వినిపించాయి. ధర్మం, న్యాయం ఎప్పటికీ ఓడిపోవని, చివరకు న్యాయస్థానాలు చంద్రబాబు నాయుడు నిజాయితీని నిరూపించాయని వర్మ స్పష్టం చేశారు.



చెక్కుచెదరని ప్రజల అభిమానం

చంద్రబాబు నాయుడుని అక్రమంగా జైల్లో పెట్టి టీడీపీని భూస్థాపితం చేయాలని చూసిన వారికి రాష్ట్ర ప్రజలు ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పారని వర్మ పేర్కొన్నారు. చంద్రబాబుని జైలు గోడల మధ్య బంధించగలిగారేమో కానీ, ప్రజల మనసుల్లో ఆయనపై ఉన్న నమ్మకాన్ని, అచంచలమైన అభిమానాన్ని ఎవరూ బంధించలేకపోయారని ఆయన స్పష్టం చేశారు. ఒక రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రికి అన్యాయం జరిగితే, ప్రపంచవ్యాప్తంగా ఇంతటి నిరసనలు, ఉద్యమాలు రావడం చూసి ప్రపంచ దేశాలే ఆశ్చర్యపోయాయి. ఆ 53 రోజులు టీడీపీ శ్రేణులు, సామాన్య ప్రజలు చేపట్టిన శాంతియుత సత్యాగ్రహాలు, వెల్లువెత్తిన ప్రజా ఆగ్రహాన్ని చూసి జగన్మోహన్ రెడ్డి తాను చేసిన తప్పుకు లోలోపల ఎంతగానో తలపట్టుకుని ఏడ్చారు. ఇటువంటి నాయకుడి పాలనను భరించలేమని, ఈ రాష్ట్రం బాగుపడాలంటే చంద్రబాబే రావాలని ప్రజలు అప్పుడే నిశ్చయించుకుని ఎన్నికల్లో చారిత్రాత్మక తీర్పునిచ్చారు. ప్రజాస్వామ్య విలువలు, న్యాయవ్యవస్థపై చంద్రబాబు నాయుడుకి, తెలుగుదేశం పార్టీకి సంపూర్ణ గౌరవం ఉంది. ఎలాంటి తప్పు చేయకపోయినా 53 రోజుల పాటు జైల్లో పెట్టి వేధించారు. వేరే నాయకుడైతే అధికారం రాగానే అదే తరహాలో ప్రతీకారం తీర్చుకునేవారు. ఇవాళ వైసీపీ నేతలను, జగన్మోహన్ రెడ్డిని అరెస్ట్ చేయడం మా ప్రభుత్వానికి పెద్ద పని కాదు, చేయగలం కూడా. కానీ 'వాళ్లకు విచక్షణ లేనంత మాత్రాన మనం కూడా చట్టాన్ని అతిక్రమించకూడదు' అన్నదే చంద్రబాబు సిద్ధాంతం. రాజ్యాంగం, న్యాయవ్యవస్థ నిర్దేశించిన పరిధిలోనే నడుస్తూ, దుర్మార్గాలకు సుపరిపాలనతోటే సమాధానం చెబుతున్నారు. ప్రత్యర్థుల దుర్మార్గాలకు కక్షలతో కాకుండా, రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపించి అభివృద్ధితోటే సమాధానం చెబుతున్నాం. గత ప్రభుత్వం సర్వనాశనం చేసిన రాజధాని అమరావతిని నేడు శరవేగంగా పునర్నిర్మిస్తున్నాం. ఇప్పటికే సీఆర్‌డీఏ భవనం అందుబాటులోకి వచ్చింది, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారుల క్వార్టర్స్ పూర్తవుతున్నాయి, అసెంబ్లీ భవన నిర్మాణం పరుగులు పెడుతోంది. అలాగే గతంలో పడుకోబెట్టిన జీవనాడి పోలవరం ప్రాజెక్టును తిరిగి పట్టాలెక్కించి, మొన్ననే లెఫ్ట్ మెయిన్ కెనాల్ ద్వారా విశాఖపట్నం వరకు తాగునీరు అందించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుదే. అతి త్వరలోనే పోలవరం పనులన్నీ పూర్తి చేసి, యావత్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడమే లక్ష్యంగా చంద్రబాబు రేయింబవళ్లు శ్రమిస్తున్నారని వర్మ అన్నారు.

అక్రమ నిర్బంధాన్ని ఆత్మవిశ్వాసంతో జయించారు

చంద్రబాబు నాయుడుని అక్రమంగా జైల్లో నిర్బంధించి మానసికంగా కుంగదీయాలని గత వైసీపీ ప్రభుత్వం చూసినప్పటికీ, ఆయన ఏనాడూ ఆత్మవిశ్వాసాన్ని కోల్పోలేదని పేర్కొన్నారు. జైలు నుంచి విడుదలై మూడేళ్లు పూర్తవుతున్న సందర్భంగా, ఆనాటి చీకటి రోజులను, అక్రమ కేసులను ఎదుర్కొని నేడు రాష్ట్రాన్ని ఎలా పునర్నిర్మిస్తున్నారో ప్రజలంతా గుర్తు చేసుకుంటున్నారని ఆయన స్పష్టం చేశారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం వైపు చూడడానికే భయపడిన పారిశ్రామికవేత్తలు, నేడు పరిశ్రమలు పెట్టేందుకు క్యూ కడుతున్నారు. చంద్రబాబు నాయకత్వంలో, మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో ఏకంగా రూ. 29 లక్షల కోట్ల భారీ పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయి. 'యువగళం' పాదయాత్రలో తల్లిదండ్రులు తమ పిల్లల ఉద్యోగాల కోసం పెట్టుకున్న మొరలను గుర్తుపెట్టుకుని, కూటమి మేనిఫెస్టో హామీల మేరకు యువతకు విస్తృతంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తూ రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తున్నారు. గతంలో ఇద్దరు పిల్లలుంటే ఒక్కరికే ఇచ్చే అరకొర సంక్షేమానికి స్వస్తి పలికి, నేడు ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా వారందరికీ 'తల్లికి వందనం' అందిస్తున్నాం. పెంచిన పెన్షన్లు, రైతుల సంక్షేమం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు మేనిఫెస్టోలో చెప్పని ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రతి ఇంటికీ మేలు చేకూరుస్తున్నారు. ఆనాడు పోలీసులను దుర్వినియోగం చేస్తూ చేసిన రౌడీయిజానికి, అక్రమాలకు వ్యతిరేకంగా ప్రజలు, టీడీపీ శ్రేణులు శాంతియుత సత్యాగ్రహాలు చేశారు. చివరికి ఏసీబీ కోర్టు, హైకోర్టులు తప్పుడు కేసులను కొట్టివేసి చంద్రబాబుని 'కడిగిన ముత్యం'లా నిరూపించాయి. న్యాయవ్యవస్థ క్లీన్ చిట్ ఇస్తే.. ప్రజావ్యవస్థ ఎన్నికల్లో తప్పు చేసిన వారిని కేవలం 11 సీట్లకు పరిమితం చేసి, చంద్రబాబుకి అఖండ మెజారిటీతో పట్టం కట్టింది. కష్టకాలంలో వెన్నంటి నిలిచి, ఇంతటి ప్రేమాభిమానాలు చూపించిన రాష్ట్ర ప్రజలందరికీ చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం పార్టీ ఎప్పటికీ రుణపడి ఉంటాయి. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపించి, ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే లక్ష్యంగా మా ప్రభుత్వం ముందుకెళ్తుందని వర్మ స్పష్టం చేశారు.

ఎక్స్‌లో హోరెత్తిన 'సీబీఎన్ విడుదలకు మూడేళ్లు'

అమరావతి (చైతన్యరథం): 'సీబీఎన్ విడుదలకు మూడేళ్లు' హ్యాష్‌ట్యాగ్ ఎక్స్‌లో హోరెత్తించింది. గొడ్డలిపార్టీ పాలనలో తప్పుడు కేసులో అరెస్టయి రాజమండ్రి జైలులో 53 రోజుల అక్రమ నిర్బంధం తరవాత 2023, అక్టోబర్ 31న చంద్రబాబు నాయుడు (సీబీఎన్) విడుదలయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో #3yrsSinceCBNreleased హ్యాష్ ట్యాగ్ శనివారం దేశవ్యాప్తంగా ఎక్స్‌లో మొదటి స్థానంలో ట్రెండ్ అయింది.

మరో తుఫాన్ ముప్పు?

- వాయుగుండంగా బలపడిన అల్పపీడనం
- నేటి సాయంత్రానికి తుఫాన్‌గా మారే అవకాశం
- మూడు రోజులపాటు పలు జిల్లాలకు భారీ వర్షసూచన



అమరావతి (చైతన్యరథం): అర్నబ్ తుఫాన్ నష్టం నుంచి కోలుకోక ముందే రాష్ట్రానికి మరో తుఫాన్ ముప్పు రానుంది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా బలపడింది. ఆగ్నేయ బంగాళాఖాతం, అండమాన్ సముద్ర ప్రాంతాల్లో ఇది కేంద్రీకృతమైంది. రానున్న 12 గంటల్లో ఇది తీవ్ర వాయుగుండంగా బలపడే అవకాశముంది. ఆదివారం సాయంత్రానికి తుఫాన్‌గా మారి.. సోమవారం సాయంత్రానికి తీరానికి దగ్గరగా చేరుకునే అవకాశం ఉందని వాతావరణశాఖ అంచనా వేస్తోంది. మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

రాప్తాడులో బాలికపై దాడి ఘటన దారుణం

ఉన్మాదిని కఠినంగా శిక్షించాలి: కలెక్టర్, ఎస్పీతో మాట్లాడిన మంత్రి సవిత

పెనుకొండ (చైతన్యరథం): పదోతరగతి బాలికపై రంపంతో దాడిచేసిన ఘటనపై మంత్రి సవిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆ ఉన్మాదిని కఠినంగా శిక్షించాలన్నారు. అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, ఎస్పీ జగదీశ్ తో ఫోన్ మాట్లాడిన మంత్రి సవిత నిందితుడు ఎంతటివాడైనా, ఏ పార్టీ వాడైనా ఉపేక్షించొద్దని స్పష్టం చేశారు. క్షమించరాని నేరానికి పాల్పడిన ఉన్మాది. మహిళలు, బాలికల భద్రతే కూటమి ప్రభుత్వం లక్ష్యం. భవిష్యత్తులో మహిళల వైపు ఎవరైనా కన్నెత్తి చూడాలంటే భయపడేలా కఠినంగా శిక్షించండి. తరగతి గదిలోనే విద్యార్థినిపై రంపంతో దాడి చేయడం బాధాకరం. చదువుల తల్లి ఒడి విద్యార్థిని రక్తంతో తడవడం ఆవేదనకు గురిచేస్తోంది. బాధిత కుటుంబానికి అండగా ఉంటాం. విద్యార్థినికి మెరుగైన వైద్యమందిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు.

అనంతపురం జిల్లా రాప్తాడులోని ప్రభుత్వ పాఠశాలలో పదోతరగతి చదువుతున్న విద్యార్థినిపై శనివారం ఓ ఉన్మాది రంపంతో దాడి చేశాడు. దీంతో ఆమె ముఖం, తల, వీపు భాగాల్లో తీవ్ర గాయాలయ్యాయి. దాడిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన మరో విద్యార్థిని కూడా గాయపడింది. అప్రమత్తమైన సహచర విద్యార్థులు, ఉపాధ్యాయులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ప్రాణాపాయంలో ఉన్న బాలికను చికిత్స నిమిత్తం అనంతపురం సర్వజన ఆస్పత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు అక్కడి నుంచి బెంగళూరుకు తరలించారు.

నగదు, తాయిలాలతో ప్రలోభాలు

- చీమకుర్తి, నందికొట్కూరు మున్సిపాలిటీల్లో వైసీపీ ఎన్నికల అక్రమాలు
- రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసిన టీడీపీ నేతలు పర్చూరి అశోక్‌బాబు, కుప్పం రాజశేఖర్

అమరావతి (చైతన్యరథం): మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు ముందు నందికొట్కూరు, చీమకుర్తిలో ఓటర్లకు వైసీపీ నేతల ప్రలోభాలపై రాష్ట్ర ఎన్నికల సంఘానికి టీడీపీ నేతలు మాజీ ఎమ్మెల్సీ పర్చూరి అశోక్‌బాబు, ఏపీఈడబ్ల్యూఐడీసీ ఛైర్మన్ కుప్పం రాజశేఖర్ ఫిర్యాదు చేశారు. ఇందుకు సంబంధించిన సంభాషణల ఆడియో రికార్డులను కూడా అందజేశారు.

నంద్యాల జిల్లా నందికొట్కూరులో ఓటర్లకు నగదు, తాయిలాల పంపిణీ విషయమై వైసీపీ నేతల మాటలతో కూడిన ఆడియో రికార్డింగ్‌ను అందజేశారు. వైఎస్సార్సీపీ తరఫున ఓటర్లను ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ ఒక్కో ఓటుకు రూ.2000 చొప్పున నాలుగు ఓట్లకు రూ.8000 ఇస్తామని చెబుతున్నట్లు ఆ ఆడియోలో వినిపిస్తోంది. అలాగే చైర్ పర్సన్ అభ్యర్థిగా ఫాతిమాబీ, కౌన్సిలర్ అభ్యర్థిగా నాయక్ పేర్లను కూడా ప్రస్తావించారు. ఓటర్లకు 5 కిలోల బియ్యం ప్యాకెట్లు స్వీట్ బ్యాగులు పంపిణీ చేసినట్లు, ఇది మూడోసారి రావడమని, సిద్ధార్థ్ రెడ్డి కూడా వచ్చి చెప్పినట్లు ఆ సంభాషణలో పేర్కొన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరపాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కు టీడీపీ నేతలు వినతిపత్రం సమర్పించారు.

అదే విధంగా ప్రకాశం జిల్లా చీమకుర్తి 23వ వార్డులో వైసీపీ నేతల నగదు పంపిణీ ఆరోపణలపై విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేశారు. చీమకుర్తి మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లకు నగదు పంపిణీ చేస్తున్న అభ్యర్థి సుబ్రమణ్యంతో పాటు ఉన్న సురేశ్ రెడ్డి అనే వ్యక్తిని చీమకుర్తి ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (సీఐ) దాసరి ప్రసాద్ గుర్తించి అదుపులోకి తీసుకుని వారితో ఉన్న నగదును స్వాధీనం చేసుకున్నారు. ఓటర్లను ప్రలోభాలు పెడుతున్న వ్యక్తులపై తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌ను టీడీపీ నేతలు ఫిర్యాదు ద్వారా కోరారు.

పుర పోలింగ్‌కు సర్వం సిద్ధం!

- ఏకగ్రీవాలు పోను 13 మేయర్, 70 మున్సిపల్ చైర్మన్ స్థానాలకు నేడు ఎన్నికలు
- కార్పొరేటర్లు, కౌన్సిలర్ స్థానాలకు కూడా...
- రాష్ట్ర వ్యాప్తంగా కట్టుదిట్టమైన భద్రత, పటిష్ట ఏర్పాట్లు చేశామన్న ఎస్ఈసీ
- 12 వేల సీసీ కెమెరాల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో ఆదివారం జరగనున్న పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. తొలిదశలో 100 పట్టణ స్థానిక సంస్థలకు (13 నగరపాలక సంస్థలు, 87 పురపాలక సంస్థలు/నగర పంచాయతీలు) ఎన్నికలు జరుగనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 17 మున్సిపల్ ఛైర్మన్ పదవులు ఏకగ్రీవమయ్యాయి. దీంతో 13 మేయర్, 70 మున్సిపల్ ఛైర్మన్ స్థానాలకు పోలింగ్ జరగనుంది. బరిలో 153 మంది మేయర్ అభ్యర్థులు, 367 మంది మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థులు ఉన్నారు. మొత్తం 3,942 వార్డు స్థానాలకు గాను 755 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. పోలింగ్ జరగనున్న 3,187 వార్డుల్లో 9,742 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. నగరపాలక సంస్థల్లో 118 మంది కార్పొరేటర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మొత్తం ఓటర్ల సంఖ్య 99.36 లక్షలు ఉండగా.. వీరిలో మహిళా ఓటర్ల సంఖ్యే అత్యధికం (51.05 లక్షలు), పురుష ఓటర్లు 48.29 లక్షలు ఉన్నారు.

మొత్తం 12,244 పోలింగ్ కేంద్రాలను గుర్తించగా, ఏకగ్రీవాలు మినహాయించి 11,378 కేంద్రాల్లో పోలింగ్‌ను నిర్వహించనున్నారు. ఎన్నికల పర్యవేక్షణకు 14,628 సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశారు. 3,535 సమస్యాత్మక కేంద్రాలు, 2,131 అతి సమస్యాత్మక, 71 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించారు. ఓట్ల లెక్కింపు కోసం 138 కౌంటింగ్ కేంద్రాలు, 556 కౌంటింగ్ హాళ్లు, 6,831 కౌంటింగ్ టేబుళ్లను ఏర్పాటు చేశారు. కౌంటింగ్ విధుల్లో 27,324 మంది అసిస్టెంట్లు పాల్గొననున్నారు.

పకడ్బందీ ఏర్పాట్లు: ఎస్ఈసీ

పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు సర్వం సిద్ధమైందని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) అనిల్ చంద్ర పునేఠా స్పష్టం చేశారు. ఓటర్లు స్వేచ్ఛగా ఓటు వేసేలా, పారదర్శక వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి, శాంతిభద్రతలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ప్రతి జిల్లాలో జనరల్, వ్యయ పరిశీలకులతో పాటు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేశామని వెల్లడించారు.

ఏకగ్రీవాలు పోను మిగిలిన 13 కార్పొరేషన్లు, 79 మున్సిపాలిటీల్లోని మొత్తం - 3,186 వార్డులకు పోలింగ్ జరగనుందని వివరించారు. ఈ ఎన్నికల కోసం మొత్తం 11,378 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి, 51,716 మంది సిబ్బందిని విధుల్లో నియమించామని చెప్పారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో సీసీటీవీ కవరేజ్, వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామని తెలిపారు. సీసీటీవీ ఫుటేజ్‌ను భద్రపరిచే గడువును 30 రోజుల నుంచి 60 రోజులకు పెంచామని తెలిపారు. ఎలక్షన్ పిటిషన్లు పరిష్కారమయ్యే వరకు వీటిని స్ట్రాంగ్ రూమ్‌ల్లో భద్రపరుస్తామని పేర్కొన్నారు.

పటిష్ట పోలీసు బందోబస్తు: ఐజీ రాజకుమారి

మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల పోలింగ్ కోసం రాష్ట్ర వ్యాప్తంగా పటిష్ట పోలీసు బందోబస్తు నిర్వహిస్తున్నట్లు ఐజీ రాజకుమారి తెలిపారు. ఎన్నికల విధుల్లో మొత్తం 36,351 మంది పోలీసు బలగాలు విధుల్లో ఉన్నాయని వెల్లడించారు. సమస్యాత్మక, హింసాత్మక ప్రాంతాల్లో 130 ప్లాటూన్ల ఏపీ స్పెషల్ పోలీసు బలగాలను ఏర్పాటు చేశామన్నారు. హైపర్ సెన్సిటివ్, సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాల్లో 1+4, 1+3 స్కేల్‌తో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా డీఎస్పీ, అదనపు ఎస్పీల ఆధ్వర్యంలో స్ట్రైకింగ్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్సెస్ విధుల్లో ఉన్నాయని చెప్పారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు అత్యధిక పోలింగ్ కేంద్రాల్లో సీసీటీవీలు, వెబ్ కాస్టింగ్, వీడియోగ్రఫీ ద్వారా నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

12,000 సీసీటీవీ కెమెరాలు..

6,600 పోలింగ్ కేంద్రాల్లో దాదాపు 12,000 సీసీటీవీ కెమెరాల ఏర్పాటు చేసినట్లు ఐజీ రాజకుమారి వివరించారు. బ్యాలెట్ బాక్సుల తరలింపు, రూట్ క్లియరెన్స్ కోసం 1,543 రూట్ మొబైల్ వాహనాల వినియోగిస్తున్నట్లు చెప్పారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఎస్పీ, సీనియర్ అధికారుల పర్యవేక్షణలో క్విక్ రియాక్షన్ టీమ్‌లను ఏర్పాటు చేశామని అన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలను అడ్డుకునేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలింగ్ రోజున ప్రతి రెండు గంటలకోసారి పోలింగ్ శాతం డేటాను అధికారులు వెల్లడిస్తారని ఐజీ రాజకుమారి పేర్కొన్నారు.

సిబ్బంది పారితోషకాలు పెంపు

స్థానిక సంస్థల ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బందికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. వారి పారితోషికాన్ని పెంచుతున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయా కేటగిరీల వారీగా గతంలో ఉన్న పారితోషికంలో మార్పులు చేస్తూ జీవో జారీ చేసింది. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి వివిధ కారణాలతో ప్రమాదం సంభవిస్తే ఇచ్చే పరిహారంలోనూ మార్పులు చేసింది. ఈ మేరకు జీవో నంబర్ - 1345, 1346లను మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్ కుమార్ జారీ చేశారు.

తుఫాన్ హెచ్చరికలు..
రైతులు అప్రమత్తంగా ఉండాలి

- పంటల రక్షణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి
- రైతులకు అండగా వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో ఉండాలి
- భారీ వర్షాల ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారించాలి
- రైతులు అధైర్యపడవద్దు, ప్రభుత్వం అండగా ఉంటుంది
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

అమరావతి (చైతన్యరథం): బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మరింత బలపడి తుఫాన్‌గా మారే అవకాశమున్న నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా రైతులంతా అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్య శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సూచించారు. భారత వాతావరణ శాఖ అంచనాల ప్రకారం నవంబర్ 2వ తేదీ సాయంత్రానికి తుఫాను ఆంధ్రప్రదేశ్ తీరానికి సమీపించే అవకాశం ఉందని, నవంబర్ 2, 3 తేదీల్లో కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయని తెలిపారు. ముఖ్యంగా కృష్ణా, గుంటూరు, బాపట్ల, ఎన్టీఆర్, పల్నాడు, ఏలూరు, పశ్చిమ గోదావరి, ప్రకాశం, నెల్లూరు తదితర జిల్లాల రైతులు మరింత జాగ్రత్తగా ఉండాలని కోరారు. భారీ వర్షాల వల్ల పంటలకు నష్టం వాటిల్లకుండా రైతులు ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. వరి, పత్తి, మిర్చి, ఉద్యాన పంటల పొలాల్లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా కాలువలను సిద్ధం చేసుకోవాలని, కోతలు పూర్తయిన పంట ఉత్పత్తులను సురక్షిత ప్రాంతాలకు తరలించి తడవకుండా కాపాడుకోవాలని తెలిపారు. వాతావరణ పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చే వరకు పంట కోతలు, పురుగుమందుల పిచికారీ, ఎరువుల వినియోగాన్ని వాయిదా వేసుకోవాలని సూచించారు. బలమైన గాలులు, పిడుగులు పడే సమయంలో రైతులు పొలాల్లోకి వెళ్లవద్దని, పశువులను సురక్షిత ప్రాంతాల్లో ఉంచాలని విజ్ఞప్తి చేశారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లకుండా వాతావరణ శాఖ హెచ్చరికలను తప్పనిసరిగా పాటించాలని కోరారు.

రైతులకు వ్యవసాయ, ఉద్యానవన, పశు సంవర్ధక, మత్స్యశాఖల అధికారులుఅన్ని విధాలా అండగా నిలవాలని మంత్రి స్పష్టం చేశారు. అధికారులు కార్యాలయాలకే పరిమితం కాకుండా గ్రామస్థాయిలో అందుబాటులో ఉంటూ పంటల సంరక్షణపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. వ్యవసాయ శాస్త్రవేత్తలతో సమన్వయం చేసుకొని పంట నష్టాన్ని తగ్గించే సాంకేతిక సూచనలు అందించాలని, అవసరమైన విత్తనాలు, ఇతర వ్యవసాయ ఉత్పాదకాలను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. వర్షాల ప్రభావంతో ఎదురయ్యే సమస్యలపై వెంటనే స్పందించాలని, రైతుల నుంచి అందే సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు నివేదించాలని సూచించారు. ఇటీవల అర్నబ్ తుఫాన్ ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొన్న రైతులు మరోసారి వర్షాల హెచ్చరికల నేపథ్యంలో ఆందోళన చెందవద్దని మంత్రి భరోసా ఇచ్చారు. రైతుల ప్రయోజనాల పరిరక్షణే కూటమి ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యమని, ప్రతి రైతుకు అండగా నిలవాల్సిన బాధ్యత అధికారులపై ఉందని పేర్కొన్నారు. వాతావరణ శాఖ, విపత్తుల నిర్వహణ సంస్థ జారీ చేసే తాజా సూచనలను రైతులందరికీ చేరవేయాలని, ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

విద్యార్థినిపై రంపంతో దాడి ఘటన బాధాకరం

- గాయపడిన విద్యార్థినులకు మెరుగైన వైద్యం అందించాలి
- మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డా. రాయపాటి శైలజ
- బాధితురాలి తల్లికి ఫోన్‌లో పరామర్శ, భరోసా

అమరావతి (చైతన్యరథం): అనంతపురం జిల్లా రాప్తాడులో పదో తరగతి విద్యార్థినిపై రంపంతో దాడి జరిగిన ఘటన తీవ్రంగా బాధించిందని ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డా. రాయపాటి శైలజ పేర్కొన్నారు. ఈ ఘటన జరిగిన వెంటనే మహిళా కమిషన్ బృందం స్పందించిందని తెలిపారు. ఘటనలో గాయపడిన విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీసినట్లు వెల్లడించారు. దాడికి గురైన విద్యార్థిని లక్ష్మీగోపికను మెరుగైన వైద్యం కోసం బెంగళూరులోని ఆస్పత్రికి తరలిస్తున్న నేపథ్యంలో, ఆమె తల్లితో ఫోన్‌లో మాట్లాడి ధైర్యం చెప్పినట్లు చైర్‌పర్సన్ తెలిపారు. బాధిత కుటుంబానికి అవసరమైన సహాయం అందించేందుకు మహిళా కమిషన్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఎలాంటి సహాయం అవసరమైనా, ఏవైనా ఇబ్బందులు ఎదురైనా తనను సంప్రదించాలని సూచించినట్లు పేర్కొన్నారు. విద్యార్థిని లక్ష్మీగోపిక త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు డా. రాయపాటి శైలజ తెలిపారు.

మహిళలు, విద్యార్థినులు ఎవరైనా వేధింపులకు గురైనా, ఎవరైనా ఇబ్బందులకు గురిచేసినా భయపడకుండా వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పోలీసులను సంప్రదించి సహాయం కోరాలని చైర్‌పర్సన్ సూచించారు. తమకు ఎదురయ్యే సమస్యలను మౌనంగా భరించకుండా ధైర్యంగా ముందుకొచ్చి ఫిర్యాదు చేయాలని పిలుపునిచ్చారు. మహిళలు, బాలికల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని డా. రాయపాటి శైలజ పేర్కొన్నారు.

టీడీపీ కేంద్ర కార్యాలయంలో పటేల్‌కు నివాళులు

అమరావతి (చైతన్యరథం): సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం పార్టీ నాయకులు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. దేశ సమగ్రత, ఐక్యత కోసం పటేల్ విశేషంగా కృషి చేశారని కొనియాడారు. పటేల్ గౌరవార్థం ఆయన జయంతి రోజు అక్టోబర్ 31న 'రాష్ట్రీయ ఏక్తా దివస్' జరుపుకుంటున్నామన్నారు. పటేల్ దార్శనికత, ఉక్కు సంకల్పం, దేశభక్తి నేటితరానికి స్ఫూర్తిదాయకమన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పర్చూరి అశోక్‌బాబు, మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ, టీడీపీ నాలెడ్జ్ సెంటర్ చైర్మన్ గురజాల మాల్యాద్రి, బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్, శ్రీశైలం దేవస్థానం బోర్డు సభ్యుడు ఏవీ రమణ, తదితరులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థుల గెలుపు, అభివృద్ధికి మలుపు

- మాయ మాటలతో మభ్యపెట్టే గొడ్డలి పార్టీకి ఓటుతో బుద్ధి చెప్పాలి
- ప్రజలు, రాష్ట్రం బాగు కోసం నిత్యం ఆలోచించేది కూటమి ప్రభుత్వం మాత్రమే
- పెద్దపట్నం, కానూరు గ్రామాల్లో పరిషత్ ఎన్నికల ప్రచారంలో మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం (చైతన్యరథం): అభివృద్ధి కోరుకునే ప్రతి ఒక్కరూ కూటమికే మద్దతిస్తారని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నం నార్త్ మండలం జెడ్పీటీసీ అభ్యర్థి లంకె ఉషారాణి, కానూరు ఎంపీటీసీ అభ్యర్థి కాకర భవానీ, పార్టీ సీనియర్ నాయకులు కొనకళ్ల జగన్నాథరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యన్నారాయణతో కలిసి శనివారం పరిషత్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజల జనసందోహం మధ్య ప్రచారం హోరెత్తించారు. కూటమి అభ్యర్థులకే తమ మద్దతు ఉంటుందని ప్రజలు నీరాజనాలు పలికారు.

మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశామన్నారు. ఎల్ నినో కారణంగా ప్రపంచం మొత్తం ఇబ్బందులు పడుతున్నప్పటికీ.. గతంలో చంద్రబాబు నాయుడు నిర్మించిన పట్టిసీమ ప్రాజెక్ట్‌తో నేడు ఈ ప్రాంతం మొత్తాన్ని సస్యశ్యామలం చేశారు. పట్టి సీమ ద్వారా సుమారు 500 టీఎంసీల సాగునీరు ప్రాంతానికి తీసుకొచ్చిన ఘనత చంద్రబాబుది. మంగినపూడి, పెదపట్నం పరిసర ప్రాంతాలన్నింటినీ పర్యాటకంగా అభివృద్ధి చేయబోతున్నాం. గతంలో బీచ్ ఫెస్టివల్ నిర్వహించాం. తాజాగా సాగరతీర మహాగణపతి ఉత్సవాల నిర్వహణతో ఆ ప్రాంతం పర్యాటకంగా అభివృద్ధి చేస్తున్నాం. టెంపుల్ టూరిజం ఏర్పాటు చేస్తాం. ఫలితంగా ఈ ప్రాంత ప్రజలకు ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయన్నారు.

బందరు మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించే లక్ష్యంతో ఉత్తర మండలం, దక్షిణ మండలాలుగా విభజించాం. ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో రాష్ట్రం అభివృద్ధికి దూరమైంది. వైసీపీ దుర్మార్గాలను సహించలేక కూటమిని గెలిపించారు. ప్రజల ఆశలు, ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలో పాలన సాగుతోంది. అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నాం. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, తాగునీటి సదుపాయాలు, డ్రైనేజీల నిర్మాణానికి అధిక ప్రాధాన్యమిచ్చాం. జగన్ రెడ్డి ఐదేళ్లు అధికారంలో ఉండి.. కేంద్రం నిధులు కూడా తీసుకురాలేకపో యారు. కనీసం స్థానిక ఎన్నికలు కూడా నిర్వహించకుండా అభివృద్ధిని దెబ్బతీశారు. కానీ కూటమి అధికారంలోకి రాగానే కేంద్రం నిధులు విస్తృతంగా తీసుకొచ్చాం. వందల కోట్ల కేంద్ర నిధులు తీసుకొచ్చి నియోజకవర్గంలో పనులు చేస్తున్నాం. కానూరు–మోరి గ్రామానికి మధ్య రూ.20 కోట్ల వ్యయంతో వంతెన, రోడ్డు నిర్మాణం చేస్తున్నాం. పోలాటితిప్ప–గరాలదిబ్బ మధ్య గడిమేరు, గుండేరుపై రెండు వంతెనలు నిర్మిస్తున్నామని చెప్పారు.

గతంలో సెంటు స్థలం పేరుతో పేదలను దగా చేశారు. కానీ నేడు అందరికీ కనీసం 2 సెంట్ల స్థలం ఇచ్చేలా ప్రణాళిక రచిస్తున్నాం. సబ్సిడీ కూడా రూ.2.50 లక్షలు మంజూరు చేయనున్నాం. పెద్దపట్నం గ్రామంలో తాగునీటి కుళాయిల ఏర్పాటుకు చిత్తశుద్ధితో ఉన్నాం. కేంద్రంలో రాష్ట్రంలో ఉమ్మడి ప్రభుత్వం ఉంది. స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపుతో ట్రిపుల్ ఇంజిన్ సర్కారును ఏర్పాటు చేస్తాం. పెద్దపట్నం గ్రామానికి 24 గంటల విద్యుత్ అందించిన ఘనత కూడా కూటమి ప్రభుత్వానిదే. చేపలు, రొయ్యల చెరువులకు సబ్సిడీతో విద్యుత్ సదుపాయం కల్పిస్తున్నాం. పని చేసే వారిని గెలిపించండి. మాటలు చెప్పి మభ్యపెట్టే వైసీపీ నేతల్ని రాష్ట్రం నుండి తరిమికొడదాం. పెద్దపట్నం తీరాన్ని కూడా అభివృద్ధి చేస్తాం. బందరు కోటలో సీ వీడ్ పరిశ్రమ ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. తద్వారా స్థానిక మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించబోతున్నాం. రాష్ట్రం అభివృద్ధి కోసం కూటమి చేస్తున్న అభివృద్ధిని గుర్తించండి. ఇల్లు లేని ప్రతి ఒక్కరికీ సొంత ఇంటి కలను సాకారం చేసి చూపిస్తాను. వచ్చే సంవత్సరం నుండి బందరు పోర్టు వినియోగంలోకి రాబోతోంది. రూ.8000 కోట్లతో యుద్ధ నౌకల తయారీ పరిశ్రమను బందరుకు తీసుకొచ్చాం. బందరు యువతకు ఇక్కడే ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు.

గొడ్డలి పార్టీ ఐదేళ్ల పాలనలో అరాచకాలు, దాడులు, దౌర్జన్యాలు తప్ప సాధించిందేమీ లేదు. రాష్ట్రంలో స్వేచ్ఛ లేకుండా చేశారు. బందరు మండలంలో అభివృద్ధి జరిగిందంటే అది కేవలం కూటమి ప్రభుత్వ హయాంలో మాత్రమే. అన్ని ప్రాంతాలకు రోడ్డు సదుపాయం కల్పిస్తున్నాం. లంక గ్రామాలకు వంతెనలు ఏర్పాటు చేసి అనుసంధానం పెంచుతాం. బందరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలిపితీరుతాను. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని విజయవంతంగా అమలు చేశాం. సూపర్ సిక్స్ హామీలు అమలు చేశాం. మత్స్యకారులకు వేట నిషేధ భృతి రూ.20 వేల చొప్పున అందిస్తున్నాం. తాజాగా వచ్చిన తుపానుతో నష్టపోయిన ప్రతి ఒక్కరికీ ఆర్థిక సాయం అందిస్తా. అభివృద్ధికి.. అరాచకానికి మధ్య జరుగుతున్న ఈ ఎన్నికల సమరంలో ప్రజలే తమ ఓటు ఎవరికో నిర్ణయించుకోవాలని మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు.

చంద్రబాబు అక్రమ అరెస్టు సమయంలో...

ప్రజల మద్దతు ఎప్పటికీ మరువలేము

- 'నిజం గెలవాలి' అని మీ వద్దకు వచ్చినప్పుడు మా కష్టాన్ని మీ కష్టంగా భావించారు
- నాటి కష్టకాలంలో అండగా నిలిచిన వారికి కృతజ్ఞతలు తెలుపుతూ భువనేశ్వరి భావోద్వేగ ట్వీట్
- అక్రమ నిర్బంధం నుంచి చంద్రబాబు విడుదలకు మూడేళ్లు పూర్తి

అమరావతి (చైతన్యరథం): మూడేళ్ల కిందట చంద్రబాబు అక్రమ అరెస్ట్, నిర్బంధ సమయంలో తమ కుటుంబం పట్ల ప్రజలు చూపించిన మద్దతును ఎప్పటికీ మరువలేమని ఆయన సతీమణి నారా భువనేశ్వరి భావోద్వేగంతో ట్వీట్ చేశారు. ఈ మేరకు శనివారం ఎక్స్‌లో ఆమె పోస్ట్ పెట్టారు.

ప్రతి ఒక్కరి జీవితంలో కొన్ని ఘటనలు ఎప్పటికీ గుర్తుంటాయి. నిత్యం ప్రజల కోసం శ్రమించే చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు ఘటనతో పాటు...ఆ కష్ట సమయంలో మాకు, మా కుటుంబానికి ప్రజలు ఇచ్చిన మద్దతు కూడా నాకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది. చంద్రబాబు అక్రమ నిర్బంధంలో ఉన్న ఆ 53 రోజులు ప్రజలు చూపిన మద్దతు జీవితాంతం మర్చిపోలేం. నాటి పాలకుల అక్రమ నిర్బంధం అనంతరం మూడేళ్ల క్రితం ఇదే రోజున చంద్రబాబు నాయుడు మళ్లీ ప్రజల్లోకి వచ్చారు. ఈ సందర్భంగా నాడు ప్రజలు పలికిన మద్దతును, ఇచ్చిన సహకారాన్ని, అండగా నిలిచిన విధానాన్ని గుర్తుచేసుకుని వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

రాజకీయ వ్యవహారాలకు దూరంగా ఉండే నేను 'నిజం గెలవాలి' అంటూ చంద్రబాబు అక్రమ అరెస్టుపై మీ వద్దకు వచ్చినప్పుడు....నా కష్టాన్ని మీ కష్టంగా భావించి నిజాన్ని గెలిపించారు. పల్లెల్లోని ఆడబిడ్డల నుంచి ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారి వరకు...స్వచ్ఛందంగా ముందుకొచ్చి తెలిపిన సంఘీభావం మా కుటుంబాన్ని నిలబెట్టింది. హైదరాబాద్ గచ్చిబౌలిలో 'సీబీఎన్ గ్రాటిట్యూడ్' పేరుతో వేలాదిగా తరలివచ్చిన యువత, ఉద్యోగులు, వివిధ రంగాల నిపుణులు చూపిన అభిమానం.... చంద్రబాబు ప్రజల కోసం పడిన దశాబ్దాల కష్టం వృథా కాలేదని నిరూపించింది. ముఖ్యంగా ఆడబిడ్డలు, మహిళలు నాటి పాలకుల అణిచివేతను ధిక్కరించి రోడ్డెక్కి మరీ గళం విప్పారు. ప్రజలు చూపిన ఆత్మీయతకు, మద్దతుకు, నమ్మకానికి జీవితాంతం కృతజ్ఞురాలిని అని మరోసారి తెలియజేస్తున్నానని భువనేశ్వరి పేర్కొన్నారు.

ప్రశాంత ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

- అల్లర్లు సృష్టించేందుకు గొడ్డలిపార్టీ కుట్రలు
- మచిలీపట్నం కార్పొరేషన్‌పై వైసీపీది దింపుడు కళ్లెం ఆశలు మాత్రమే
- తల్లిని, చెల్లిని పట్టించుకోని జగన్ రాష్ట్రానికి ఏదో చేస్తాననడం హాస్యాస్పదం
- చంద్రబాబు కుటుంబంపై బందర్ పిచ్చోడు పేర్ని నాని అడ్డగోలు మాటలు
- నాలుగు గోడల మధ్య ప్రెస్ మీట్లు కాదు.. ప్రజాక్షేత్రంలోకి రావాలని పేర్నికి మంత్రి కొల్లు రవీంద్ర సవాల్

మచిలీపట్నం (చైతన్యరథం): స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించే ఉద్దేశ్యంతో కూటమి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, గొడ్డలి పార్టీ నాయకులు మాత్రం రాష్ట్రంలో అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు. నామినేషన్ల సమయంలోనే నానా యాగీ చేసిన వైసీపీకి చివరికి అభ్యర్థులు కూడా దొరకని పరిస్థితి నెలకొందని ఎద్దేవా చేశారు. అభ్యర్థులు లేక ఎవరో ఒకర్ని తీసుకొచ్చి నామినేషన్లు వేయించారు. తర్వాత వారితో నామినేషన్లు ఉపసంహరించుకునేలా చేసి.. కూటమి ప్రభుత్వంపై బురదజల్లేందుకు ప్రయత్నించి అబాసుపాలయ్యారన్నారు. మచిలీపట్నం కార్పొరేషన్‌పై ఆశలు వదిలేసుకున్న వైసీపీ అనవసర ఆరోపణలు చేస్తోందని మండిపడ్డారు.

నామినేషన్లు వేసేందుకు ప్రశాంతమైన వాతావరణం కల్పించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఎక్కడా ఎలాంటి అవాంతరాలు లేకుండా నామినేషన్లు వేసేలా చూసుకున్నాం. అయినప్పటికీ.. వైసీపీ నేతలు నీతిలేని మాటలు మాట్లాడుతున్నారు. ప్రజలు కూటమి అభ్యర్థుల్ని ఏకపక్షంగా గెలిపించాలని ప్రయత్నిస్తుంటే వైసీపీ నేతలకు దిక్కుతోచక అభాండాలు వేస్తున్నారు. కూటమి అభ్యర్థుల్ని గెలిపించుకోవాలనే దృఢ సంకల్పంతో ప్రజలున్నారు. రెండున్నరేళ్ల కూటమి పాలనపై ప్రజలంతా సంతోషంగా ఉన్నారు. కుల మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయి. మారుమూల గ్రామాలకు కూడా అభివృద్ధి చేర్చాం. ప్రత్యేకంగా ఐదేళ్ల వైసీపీ పాలన తర్వాత రాష్ట్రంలోని ప్రతి పౌరుడూ స్వేచ్ఛగా ఉండటంతో వైసీపీ నేతలు కుళ్లుకుంటున్నారని మంత్రి రవీంద్ర అన్నారు.

జగన్ రాష్ట్రానికి వస్తాడు.. బురద జల్లుతాడు... నాలుగు ఆరోపణలు చేస్తాడు... బెంగళూరు ప్యాలెస్‌కి పోతాడు. సొంత తల్లికి చెల్లికి న్యాయం చేయని వ్యక్తి రాష్ట్ర ప్రజలకు న్యాయం చేస్తారంటే ఎవరైనా నమ్ముతారా? కుమార్తె పెళ్లి చేసుకోవాలని చెల్లెలు షర్మిల ప్రయత్నిస్తే కూడా నిరాకరించాడంటే.. జగన్ రెడ్డి మనస్తత్వం ఎలాంటిదో అర్థం చేసుకోవాలి. బెంగళూరులోని యలహంక ప్యాలెస్‌లో షర్మిలకు కూడా వాటా ఉందని అక్కడ పెళ్లి చేసుకుంటామంటే నానా యాగీ చేస్తున్నారు. బెంగళూరు ప్యాలెస్ గురించి సమాధానం చెప్పమంటే.. చంద్రబాబు ఆస్తుల గురించి మాట్లాడుతున్నారు. నందమూరి తారకరామారావు కుమార్తె ఆస్తులు ఆమె భర్త, కుమారుడికి వస్తే దానిపై కూడా బందరు పిచ్చోడు పేర్ని నాని అడ్డగోలుగా మాట్లాడుతున్నాడు. నమ్మినోళ్లను నట్టేట ముంచడం జగన్ రెడ్డికి, పేర్ని నానికి వెన్నతో పెట్టిన విద్య. పేర్ని నాని బలవంతంగా పోటీలో పెట్టి.. తర్వాత చేతులెత్తేశారని వైసీపీ అభ్యర్థులంతా వాపోతున్నారు. కనీసం ఎన్నికల ప్రచారంలో కూడా పాల్గొనకుండా పేర్ని నాని చేతులెత్తేశాడని మంత్రి రవీంద్ర ఎద్దేవా చేశారు.

మీడియా ముందుకొచ్చి అడ్డగోలుగా వాగడం తప్ప.. ప్రజల్లోకి ఎందుకు రావడం లేదో సమాధానం చెప్పాలి. ప్రజాస్వామ్యంలో ప్రజల ముందుకు వచ్చేవాడే నాయకుడు. ప్రజలు ఛీదరించుకుంటున్నారు.. బయటకొస్తే కొడతారనే భయంతో ప్రచారం నుండి తప్పించుకున్నారు. రాష్ట్రంలో అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తున్నాం. బందరులో కార్పొరేటర్లుగా రౌడీ షీటర్లను వైసీపీ నేతలు నిలబెట్టారు. కానీ మేము ప్రజాసేవ చేయాలనే లక్ష్యంతో ఉన్న యువత విద్యావంతుల్ని అభ్యర్థులుగా ఎంపిక చేశామన్నారు.

ఎల్ నినో పరిస్థితుల్లో కూడా కృష్ణా డెల్టాలో పంటలు పండుతున్నాయంటే చంద్రబాబు నాయుడు దూరదృష్టి కారణం. పట్టిసీమ ద్వారా గోదావరి జలాలు కృష్ణాలో కలిపితే.. వైసీపీ నేతలు గతంలో ఆ పంపుల్ని ఉల్లిపాయలకు అమ్ముకోవాలన్నారు. కానీ.. పట్టిసీమ ద్వారా ఏకంగా 500 టీఎంసీల నీరు కృష్ణా డెల్టాకు తెచ్చాం. మచిలీపట్నం సహా కృష్ణా డెల్టాలో పంటలు కనిపించడం లేదా పేర్ని నానీ? పోలవరం ప్రాజెక్టు పూర్తై ఉంటే.. గ్రావిటీ ద్వారా ఇప్పటికి మరింత నీరు వచ్చేది. కానీ.. జగన్ రెడ్డి దుర్మార్గం కారణంగానే ఆలస్యమైంది. త్వరలోనే పట్టిసీమ పూర్తి చేస్తాం. ఉత్తరాంధ్రకు ఇప్పటికే పోలవరం ఎడమ కాలువ ద్వారా నీరు ఇస్తున్నామన్నారు.

బందరులో 15 సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉన్నావ్. మంత్రిగా ఉన్నావ్. బందరు డ్రైనేజీ వ్యవస్థ కోసం ఏ రోజైనా కనీసం పని చేశావా? ఒకప్పుడు కోనేరు సెంటర్లో పడవలు వేసుకుని తిరిగాం. కానీ అర్నబ్ తుపాను ధాటికి 112 మి.మీల వర్షం నమోదైనప్పటికీ.. 24 గంటల్లో ఆ ప్రాంతం మొత్తం నీరు తరలిపోయింది. నీవు అధికారంలో ఉన్న రోజులకు.. ఇప్పటికీ మారిన పరిస్థితులు తెలుసుకో పేర్ని నానీ. ఆరోపణలు చేయడం కాదు.. ఎవరేం చేశారో ప్రజలకు తెలుసు. ఐదేళ్లు అధికారంలో ఉండగా.. గంజాయి బ్యాచ్ తో అరాచకాలు సృష్టించటం తప్ప ఇంకేమైనా ఉందా? ప్రజలు బుద్ధి చెప్పినప్పటికీ.. తండ్రీ కొడుకులకు కనీసం బుద్ధి రాలేదు. చంద్రబాబు గురించి, వారి కుటుంబ సభ్యుల గురించి అడ్డగోలుగా మాట్లాడడం మానుకో. అర్నబ్ తుపాను సమయంలో నిద్రాహారాలు మాని సీఎం చంద్రబాబు పని చేశారు. మీరు గానీ మీ గొడ్డలి పార్టీ నాయకుడు గానీ.. ఏ రోజైనా అలా పని చేశారా? చంద్రబాబు పనితీరు కారణంగానే ఇంత పెద్ద తుఫాన్‌లోనూ ఎక్కడా ఎలాంటి ప్రాణ నష్టం లేకుండా కాపాడుకోగలిగాం. అదీ ఆయన పనితనం.

మచిలీపట్నంలో వందలాది చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలిపోయినప్పటికీ.. అన్నీ సరిచేశాం. తుఫాన్ బాధితులకు 24 గంటల్లోనే నష్టపరిహారం ప్రకటించాం. మత్స్యకారులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశాం. పునరావాస కేంద్రాల్లో ఉన్నవారికి నిత్యావసర వస్తువులు అందించి సురక్షితంగా ఇళ్లకు చేర్చాం. దాదాపు 15 వేల మందికి రెండు రోజుల పాటు నిరంతరం ఆహారం అందించాం. వైసీపీ హయాంలో ఏ రోజైనా తుఫాన్‌లు వచ్చినపుడు క్షేత్రస్థాయిలో పని చేశారా అని ప్రశ్నించారు. ఆరోపణలు చేయడం తప్పించుకోవడం కాదు.. పేర్నినానికి ధైర్యముంటే ప్రజల మధ్యచర్చకు రావాలని మంత్రి కొల్లు రవీంద్ర సవాల్ చేశారు.

పాలకొల్లులో విద్యుత్ పునరుద్ధరణ పనుల్లో అపశృతి

- సిబ్బందికి సాయం చేస్తూ కరెంటు షాక్‌తో యువకుడు మృతి
- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి నిమ్మల రామానాయుడు
- మృతుడి కుటుంబానికి ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ

పాలకొల్లు (చైతన్యరథం): తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థ పునరుద్ధరణ పనుల్లో చోటుచేసుకున్న ప్రమాదంలో కరెంట్ షాక్ తగిలి పలివెల కిషోర్ అనే యువకుడు మృతి చెందడం పట్ల రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు పట్టణంలోని 10వ వార్డుకు చెందిన కిషోర్, విద్యుత్ సిబ్బందికి సహాయం చేస్తున్న క్రమంలో శనివారం సాయంత్రం విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందడం అత్యంత బాధాకరమని మంత్రి రామానాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లిన మంత్రి రామానాయుడు.. కిషోర్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. ఈ విషాద సమయంలో ప్రభుత్వం బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

విద్యుత్ పునరుద్ధరణ పనులు చేపడుతున్న అధికారులు, సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలని మంత్రి నిమ్మల సూచించారు. పనుల్లో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా అన్ని రకాల భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ పనుల్లో తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకున్న తర్వాతే పనులు చేపట్టాలని, సిబ్బంది ప్రాణాలకు ఎలాంటి ముప్పు వాటిల్లకుండా అవసరమైన రక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు.

ఉద్యోగులకు అండగా కూటమి ప్రభుత్వం

- హక్కులను కాలరాసి, ఉద్యోగుల కష్టార్జితాన్ని సైతం దోచుకున్న జగన్
- చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రివర్స్ పీఆర్సీ ఇచ్చిన ఘనుడు
- టీచర్లను మద్యం దుకాణాల వద్ద కాపలా పెట్టిన హీన చరిత్ర గొడ్డలిపార్టీది
- సీఎం చంద్రబాబు హయాంలో ఉద్యోగులకు స్వర్ణయుగం
- గత ప్రభుత్వం పెట్టిన బకాయిల్లో రూ.28 వేల కోట్ల వరకూ చెల్లింపు
- వైసీపీ మాయమాటలు నమ్మబోరు.. స్థానిక ఎన్నికల్లోనూ కూటమికే ఉద్యోగుల ఓటు
- మాజీ ఎమ్మెల్సీ పర్చూరి అశోక్ బాబు

అమరావతి (చైతన్యరథం): గత మూడు నాలుగు రోజులుగా ఉద్యోగ సర్వీస్ నుంచి డిస్మిస్ అయిన ఒక మాజీ ఉద్యోగ సంఘ నాయకుడు, వైసీపీ ప్రభుత్వ హయాంలో ఉద్యోగులకు ఏదో మేలు జరిగిపోయినట్లు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉద్యోగులంతా వైసీపీకి మద్దతు ఇవ్వాలంటూ బాధ్యతారాహిత్యంగా ప్రకటనలు చేయడం హాస్యాస్పదం, సిగ్గుచేటని మాజీ ఎమ్మెల్సీ పర్చూరి అశోక్ బాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగ సంఘ నాయకుడిగా ఉంటూ ఉద్యోగుల సమస్యల కోసం పోరాడాల్సింది పోయి, వైసీపీ పంచన చేరి పూర్తిస్థాయి రాజకీయ నాయకుడిలా వ్యవహరించినందుకే ప్రభుత్వం ఆయన్ను ఉద్యోగం నుంచి డిస్మిస్ చేసిందన్నారు. అంతగా రాజకీయాలు చేయాలనుకుంటే 2024 ఎన్నికల ముందే వీఆర్ఎస్ తీసుకుని, అధికారికంగా వైసీపీలో చేరి పోటీ చేసి ఉంటే కనీసం ఒక రాజకీయ నాయకుడిగా గుర్తింపు ఉండేదన్నారు. సర్వీస్ నిబంధనలు ఉల్లంఘించి, ప్రభుత్వం చేత డిస్మిస్ కాబడిన వ్యక్తి ఇప్పుడు వైసీపీ తరపున మాట్లాడటానికి ఏ నైతికత ఉందో సమాధానం చెప్పాలి. వైసీపీ ప్రభుత్వం ఉద్యోగులకు ఎంతో మేలు చేసిందని, కాబట్టి లోకల్ బాడీ ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలనడం పచ్చి అబద్ధం. సొంత పత్రిక, సొంత టీవీ ఛానల్ ఉన్నాయి కదా అని నోటికొచ్చినట్లు ప్రచారం చేసుకుంటే వాస్తవాలు మారిపోవు. రాష్ట్రంలో ఒక్క ఉద్యోగి అయినా వైసీపీకి ఓటు వేసే పరిస్థితి ఉందా? ఉద్యోగుల్లో ఉన్న తీవ్ర అసంతృప్తి వల్లే 2024 ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ల నుంచి సాధారణ ఓటింగ్ వరకు 95 శాతానికి పైగా ఉద్యోగులు వైసీపీకి వ్యతిరేకంగా ఓటేశారు. ఆ దెబ్బకే ఆ పార్టీ 11 సీట్లకు పరిమితమైంది. అధికారంలోకి రాకముందు అది చేస్తాం, ఇది చేస్తాం అని ఉద్యోగులను నిలువునా మోసం చేశారు. వారం రోజుల్లో రద్దు చేస్తామన్న సీపీఎస్ ను ఐదేళ్ల పాలనలో ఎందుకు రద్దు చేయలేదు? ఉద్యోగుల చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా కోతలు విధించి రివర్స్ పీఆర్సీ ఇచ్చి నట్టేట ముంచింది నిజం కాదా? ఉద్యోగులకు రావాల్సిన డీఏలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, అలవెన్సులు అన్నీ ఎగ్గొట్టారు. ఉద్యోగులు తమ కష్టార్జితాన్ని దాచుకున్న జీపీఎఫ్ నిధులను సైతం దొంగచాటుగా దారిమళ్లించి వాడుకున్న దానికంటే దారుణమైన పాలన మరొకటి ఉంటుందా? ఉద్యోగుల పొట్టకొట్టి, వారి హక్కులను కాలరాసిన వైసీపీ కోసం ప్రచారం చేయడానికి ఆ నాయకుడికి అసలు మానసిక విచక్షణ ఉందా అని అశోక్ బాబు ప్రశ్నించారు. ఉద్యోగులను సర్వనాశనం చేసిన వైసీపీని, వారి తొత్తులుగా మారిన ఇలాంటి వ్యక్తులను ఉద్యోగ సమాజం ఎప్పటికీ క్షమించదని, లోకల్ బాడీ ఎన్నికల్లోనూ ఆ పార్టీకి ఉద్యోగులు తగిన గుణపాఠం చెబుతారని ఆయన స్పష్టం చేశారు.

టీడీపీ హయాంలో ఉద్యోగులకు స్వర్ణయుగం

ఉద్యోగుల హక్కులను కాలరాసి, వారి కష్టార్జితాన్ని దొంగిలించిన గత వైఎస్సార్సీపీ ప్రభుత్వానికి, ఉద్యోగుల సంక్షేమాన్ని ప్రాధాన్యతగా చేసుకున్న తెలుగుదేశం ప్రభుత్వానికి నక్కకి నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని అశోక్ బాబు స్పష్టం చేశారు. టీడీపీ పాలన ఉద్యోగుల చరిత్రలోనే ఒక స్వర్ణయుగమని ఆయన పేర్కొన్నారు. 2015లో రాష్ట్ర విభజన జరిగి రూ.15,000 కోట్ల లోటు బడ్జెట్‌తో ఆంధ్రప్రదేశ్ అల్లాడుతున్న సమయంలో కూడా ఉద్యోగుల ప్రయోజనాలను సీఎం చంద్రబాబు నాయుడు కాపాడారు. ఉద్యోగుల విభజన ఇంకా పూర్తికాలేదు కాబట్టి, రెండు రాష్ట్రాల ఉద్యోగులకూ ఒకే విధంగా 43% పీఆర్సీ ఇవ్వాలని గట్టిగా కోరగానే, ఆర్థిక ఇబ్బందులున్నా ఉద్యోగులకు ఇచ్చిన మాటకు కట్టుబడి 43% ఫిట్‌మెంట్ అమలు చేశారు. విభజన వల్ల ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి.. అమరావతికి వచ్చిన ఉద్యోగులందరికీ ఉచిత వసతి, ప్రత్యేక రైలు సౌకర్యం, కుటుంబాలను చూసుకోవడానికి వారానికి 5 రోజుల పనిదినాలు కల్పించి వెసులుబాటు కల్పించింది తెలుగుదేశం ప్రభుత్వమే. కక్ష సాధింపులు లేకుండా ఉద్యోగుల పట్ల పూర్తి సానుభూతితో వ్యవహరించిన చరిత్ర చంద్రబాబుది. ఆ రోజుల్లో వచ్చిన కొన్ని సమస్యలు వామపక్ష భావజాలం ఉన్న కొందరి స్వార్థ ఉద్యమాల వల్ల వచ్చినవే తప్ప, ప్రభుత్వపరంగా ఉద్యోగులకు ఏనాడూ అన్యాయం జరగలేదు. దేశంలోనే తొలిసారిగా సీపీఎస్ ఉద్యోగులకు ఫ్యామిలీ పెన్షన్, గ్రాట్యుటీ అమలు చేసిన ఘనత ఆంధ్రప్రదేశ్‌కే దక్కుతుంది. నాడు సీపీఎస్ ఉద్యోగి చనిపోతే రూ.1,000 కూడా రాని పరిస్థితి నుంచి వారి కుటుంబాలకు అండగా నిలిచాం. హెచ్‌ఆర్‌ఏ పెంపు, మహిళా ఉద్యోగులకు చైల్డ్ కేర్ లీవ్స్, కాంట్రాక్ట్–ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సెలవులు, గ్రాట్యుటీ సహా ఉద్యోగులకు లబ్ధి చేకూరుస్తూ 60 నుంచి 65 కీలక జీవోలను ఇచ్చాం. అధికారంలోకి రాగానే వారం రోజుల్లో సీపీఎస్ రద్దు చేస్తానని ఉద్యోగులకు మాయమాటలు చెప్పి గద్దెనెక్కిన జగన్, ఆ తర్వాత అసెంబ్లీ సాక్షిగా తన ఆర్థిక మంత్రితో 'రద్దు సాధ్యం కాదు' అని చేతులెత్తేయించారు. ఐదేళ్లలో ఏ రోజూ ఉద్యోగులతో ముఖాముఖి మాట్లాడిన పాపాన పోలేదు. ఉద్యోగులకు సంబంధించిన జీపీఎఫ్, పీఎఫ్ నిధులను ఏజీ ఆఫీస్ నుంచి అక్రమంగా దారిమళ్లించి వాడుకున్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రెండేళ్లపాటు ఇవ్వకుండా వేధించారు. 2024 జూన్ నాటికి డీఏలు, సరెండర్ లీవ్‌లు, రిటైర్మెంట్ ప్రయోజనాల రూపంలో ఉద్యోగులకు దాదాపు రూ.38,000 కోట్ల నుంచి రూ.40,000 కోట్ల వరకు బకాయిలు పెట్టి వెళ్లారు. వైసీపీ పెట్టిన కొండంత బకాయిల్లో ఇప్పటివరకు చంద్రబాబు ప్రభుత్వం సుమారు రూ.28,000 కోట్లను ఉద్యోగులకు చెల్లించి ఆదుకుంది. అంతేకాకుండా, గత ప్రభుత్వం నిధులు జమచేయక దేశంలోనే అట్టడుగు స్థానంలో ఉన్న సీపీఎస్ ప్రభుత్వ కాంట్రిబ్యూషన్‌ను సరిదిద్దడానికి వెంటనే దాదాపు రూ.5,000 కోట్లు జమ చేశాం. దీంతో నేడు ఉద్యోగుల సీపీఎస్ వాటా చెల్లింపుల్లో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిచింది. ఉద్యోగుల పొట్టకొట్టి నిధులు దోచుకున్న వైసీపీని, వారి తొత్తులుగా మారిన సంఘ నాయకులను ఉద్యోగ లోకం ఎప్పటికీ నమ్మదని, ఉద్యోగుల సంక్షేమం ఎల్లప్పుడూ తెలుగుదేశం ప్రభుత్వంతోనే సాధ్యమని అశోక్ బాబు తేల్చిచెప్పారు.

ఓట్లడగటానికి సిగ్గుండాలి

ఐదేళ్లపాటు ఉద్యోగులను అడుగడుగునా వంచించి, బెదిరింపులకు గురిచేసి, వేధింపులకు గురిచేసిన వైఎస్సార్సీపీ నాయకులు ఇప్పుడు ఏ మొహం పెట్టుకుని ఉద్యోగుల ఓట్లు అడుగుతున్నారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రివర్స్ పీఆర్సీ ఇచ్చి, ఉద్యోగుల పొట్టకొట్టిన జగన్ ప్రభుత్వాన్ని ఏ ఒక్క ఉద్యోగి కూడా క్షమించరని ఆయన స్పష్టం చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం గతంలో 20% ఐఆర్ (ఇంటెరిమ్ రిలీఫ్) ఇస్తే, జగన్ అధికారంలోకి రాగానే 27% ఐఆర్ ఇచ్చి ఉద్యోగులతో జైకొట్టించుకున్నారు. తీరా అసలు పీఆర్సీ ఇచ్చేసరికి చేతులెత్తేసి దాన్ని 23 శాతానికి తగ్గించారు. అంటే చరిత్రలో ఎన్నడూ లేని 'రివర్స్ పీఆర్సీ'ని ఉద్యోగుల నెత్తిన రుద్దారు. ఐఆర్ ఎక్కువ ఇచ్చి పీఆర్సీ తగ్గిస్తే రికవరీలు వస్తాయని తెలిసి, ఆ నెపాన్ని కప్పిపుచ్చుకోవడానికి ఐదు పెండింగ్ డీఏలను కలిపి ఏదో గొప్ప చేసినట్లు డ్రామా ఆడారు. కానీ ఉద్యోగులు, ముఖ్యంగా పెన్షనర్లు తీవ్రంగా నష్టపోయారన్న సత్యం అందరికీ తెలుసు. జగన్ పాలనలో ఉద్యోగ సంఘాలకు కనీస గౌరవం లేకపోయింది. ముఖ్యమంత్రి అపాయింట్‌మెంట్ అస్సలు దొరకదు; ఏ సమస్య వచ్చినా 'ఆల్ డిపార్ట్‌మెంట్స్ మినిస్టర్' సజ్జల గారి దగ్గరకు వెళ్లమనేవారు. ఆయన్ను కలవడానికే ఉద్యోగ సంఘ నాయకులకు నెలల తరబడి సమయం పట్టేది. తమకు అనుకూలమైన సంఘాలతో మాత్రమే రహస్య రాయబారాలు నడిపి, మిగిలిన నాయకులను బెదిరించి, లొంగదీసుకుని బలవంతంగా రివర్స్ పీఆర్సీని రుద్దారు. ఆ అన్యాయంపై విజయవాడ సూర్యారావుపేట రోడ్లలో ఉద్యోగులు కదం తొక్కిన చారిత్రాత్మక పోరాటమే జగన్ ప్రభుత్వంపై ఉద్యోగ వర్గాల్లో ఉన్న తీవ్ర వ్యతిరేకతకు ప్రత్యక్ష నిదర్శనం. న్యాయమైన హక్కుల కోసం ఉద్యమాల్లో పాల్గొంటే కేసులు పెట్టారు, క్రమశిక్షణా చర్యలు తీసుకున్నారు. తమ వాళ్లయితే ఒక న్యాయం, కాకపోతే మరో న్యాయం అన్నట్లుగా వ్యవహరించారు. భరించలేక ఎంతోమంది నిజాయితీపరులైన అధికారులు సెలవులపై వెళ్లిపోయారు; పోలీసులను వీఆర్ లకు పంపారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను సైతం పోస్టింగులు ఇవ్వకుండా పక్కన పడేశారు. ఉద్యోగులను ఇంతలా వేధించిన పాపాన్ని ఎవరూ మర్చిపోలేదు. ఆ కక్షతోనే 2024 ఎన్నికల్లో ఉద్యోగ సమాజం ఒక్కటై వైసీపీకి వ్యతిరేకంగా తీర్పు ఇచ్చింది. ఉద్యోగులు, పెన్షనర్ల వద్ద నుంచి ప్రతినెలా హెల్త్ స్కీమ్ కోసం క్రమం తప్పకుండా డబ్బులు వసూలు చేసి.. ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులకు మాత్రం బిల్లులు చెల్లించకుండా ఎగ్గొట్టారు. దీంతో జబ్బు చేసి ఆసుపత్రులకు వెళ్తే అడ్మిషన్ ఇవ్వక, చేర్చుకోక వేలాది మంది పెన్షనర్లు, ఉద్యోగులు నరకయాతన అనుభవించారు. చివరికి రీయింబర్స్‌మెంట్లు కూడా రాక కన్నీళ్లు పెట్టుకున్న దుస్థితి జగన్ పాలనలోనే చూశాం. మహిళా ఉద్యోగుల సంక్షేమం నుంచి అన్ని వర్గాల ప్రయోజనాలను నాశనం చేశారు. 2014–19 మధ్య చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన ప్రతి హక్కును, ఆర్థిక ప్రయోజనాన్ని ఒక్కొక్కటిగా లాక్కున్న చరిత్ర జగన్‌ది. అలాంటి పార్టీకి ఇప్పుడు ఉద్యోగులు ఎందుకు ఓటెయ్యాలి? జగన్ రెడ్డి పుట్టినరోజు వస్తే మేక తలకాయలు కోసి రక్తంతో ఫ్లెక్సీలకు తర్పణం చేసే ఉన్మాద తత్వం, కుల–ప్రాంతీయ పిచ్చి ఉన్న ఒక 2–3 శాతం మంది తప్ప.. ఆత్మాభిమానం, విజ్ఞత ఉన్న ఏ ఒక్క ఉద్యోగి కూడా వైసీపీ వైపు కన్నెత్తి చూసే ప్రసక్తే లేదు. సర్వీస్ నుంచి డిస్మిస్ అయిన నేతలు చిలక పలుకులు పలికినా ఉద్యోగ లోకం నమ్మదని, రాబోయే స్థానిక ఎన్నికల్లోనూ వైసీపీని ఉద్యోగులు పూర్తిగా తిరస్కరిస్తారని అశోక్ బాబు హెచ్చరించారు.

వైసీపీకి నైతిక హక్కు లేదు

గౌరవప్రదమైన ఉపాధ్యాయ వృత్తిని కించపరిచి, నిరుద్యోగులను మోసం చేసి, ఉద్యోగుల కష్టార్జితాన్ని దొంగిలించిన వైఎస్సార్సీపీ నేతలు ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని

(తరువాయి 11లో..)

ఓటే వజ్రాయుధం

ఆంధ్రప్రదేశ్‌లో జరగబోతున్న మున్సిపల్ ఎన్నికలు పట్టణాల భవిష్యత్తును నిర్ణయించబోతున్నాయి. ఐదేళ్ల పాటు మన వీధుల వెలుగులు, తాగునీటి సరఫరా, పారిశుధ్యం, రోడ్ల నిర్మాణం వంటి దైనందిన మౌలిక వసతులను ప్రభావితం చేసే మున్సిపల్ ఎన్నికల ఘట్టం ఏపీలో మొదలు కాబోతుంది. ప్రత్యక్ష ప్రజాస్వామ్యానికి నిజమైన అద్దంపట్టేవి పట్టణ, నగర స్థానిక సంస్థలే. తమ డివిజన్ లేదా వార్డును ఏలే ప్రజా ప్రతినిధి ఎవరో ఎన్నుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క ఓటరుపై ఉంది. ఈ ఎన్నికల్లో ప్రతి ఓటూ అత్యంత విలువైనది. మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థలు ప్రజల నిత్య జీవితంతో ముడిపడిన పాలనా వ్యవస్థలు. పట్టణాల్లో రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ, వీధి దీపాలు, పారిశుధ్యం, చెత్త నిర్వహణ, మురుగునీటి శుద్ధి, దోమల నివారణ, ప్రజారోగ్యం, పార్కులు, వీధి వ్యాపారుల సమస్యలు వంటి అనేక అంశాలపై మున్సిపల్ పాలన ప్రభావం ఉంటుంది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక సంస్థలకు కేటాయించే కోట్లాది రూపాయల నిధులు నిజమైన అభివృద్ధికి ఉపయోగపడాలంటే సమర్థులైన ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవాలి. ప్రజాస్వామ్య సమరంలో అభ్యర్థుల అర్హతలు, వారి ఆలోచనా దృక్పథం, గతంలో వారు సమాజానికి చేసిన సేవలు, స్థానిక సమస్యలపై వారికున్న అవగాహనను పరిగణలోకి తీసుకోవాలి. ప్రలోభాలకు, కుల, మత రాజకీయాలకు అతీతంగా కేవలం అభివృద్ధి, సమర్థత, పారదర్శకత ప్రాతిపదికన మాత్రమే అభ్యర్థులను ఎన్నుకోవాల్సిన అవసరం ఉంది. ఓటు వేయడం కేవలం హక్కు మాత్రమే కాదు. నగర-పట్టణ పౌరుడిగా ప్రాథమిక బాధ్యత. పట్టణ పాలన పారదర్శకంగా ఉండాలన్నా, మన పిల్లలకు స్వచ్ఛమైన, పరిశుభ్రమైన వాతావరణం లభించాలన్నా ప్రతి ఓటరు పోలింగ్ బూత్‌కు వచ్చి తన ఓటు హక్కును వినియోగించుకోవాలి. బాధ్యతాయుతమైన ఓటుతోనే నవ సమాజ నిర్మాణం సాధ్యమవుతుంది.

ప్రజాస్వామ్య వ్యవస్థలో పౌరుడికి రాజ్యాంగం ఇచ్చిన అత్యంత శక్తివంతమైన సాధనం ఓటు. అర్హులైన నాయకులను ఎన్నుకుంటేనే పట్టణాలు సుందరంగా, సౌకర్యవంతంగా మారతాయి. కాబట్టి కౌన్సిలర్‌గా, కార్పొరేటర్‌గా ఎన్నికయ్యే వ్యక్తి ప్రజలకు అందుబాటులో ఉండే వారిని, సమస్యలు చెప్పుకోవడానికి ప్రజలు వారి చుట్టూ తిరగాల్సిన పరిస్థితి లేకుండా ప్రజల వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకుని పరిష్కరించే తత్వం ఉన్న వారిని ఎన్నుకోవాలి. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు వేసే ప్రతి ఓటు పట్టణ ప్రగతికి ఒక పునాది కావాలి. రాజ్యాంగ బద్ధంగా పొందిన మీ ఓటు పట్టణ ప్రాంత ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి. మీ ఓటు అవినీతి, అసమర్థ, విధ్వంసకుల విద్వేషకుల గుండెల్లో గునపం కావాలి, మీ ఓటు అభివృద్ధి నిరోధకులపై వేటు కావాలి. మీ ఓటు రాష్ట్ర ప్రగతిని పరుగులు పెట్టించాలి. మీ ఓటు పేదల బతుకుల్లో ఆశాజ్యోతి కావాలి. అందుకే ఓటరు దేవుడు విజ్ఞతతో వ్యవహరించాలి. ప్రజాస్వామ్యం బతికి బట్టకట్టాలంటే పాపాల భైరవులకు పట్టం కట్టకూడదు. కావున ఓటు అనేది ప్రజల చేతిలో వజ్రాయుధం. అనైతికుల, అప్రజాస్వామికులపై ఓటుతో దండెత్తాలి. ఓటు ద్వారా మీ తలరాతలు మారుస్తామంటారు. కానీ తర్వాత మీ తల కాయలు మాయం చేస్తారు. అందుకే ఓటరు క్రియాశీలకంగా వ్యవహరించవలసిన సమయమిది. చదువుకున్నవారు, ఆలోచించగలిగిన వారు ఓటును బాధ్యతగా వినియోగిస్తేనే సమాజానికి భావితరాలకు మేలు జరుగుతుంది. పట్టణ ప్రాంతాల్లో విద్యాధికులు, యువత ఓటింగ్ పట్ల ఉదాసీనత చూపడం ఆందోళన కలిగించే అంశం. ఎవరు గెలిస్తే మనకేంటి? అనే భావన ప్రజాస్వామ్యానికి చేటు చేస్తుంది. ఓటు వేయనివారికి ప్రశ్నించే హక్కు కూడా ఉండదు. అందుకే ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటింగ్ ప్రక్రియలో పాల్గొనాలి. గడిచిన కాలపు వ్యధలు, వేదనలను గుర్తు తెచ్చుకొని విజ్ఞతతో తెలివిగా ఆలోచించి అభివృద్ధికి, సుపరిపాలనకు, సమర్థతకు ఓటు వెయ్యండి. మీ భవిష్యత్తును బాగు చేసుకోవడానికి ఓటుకు మించిన బ్రహ్మాస్త్రం లేదు. మీ చూపుడు వేలితో సరైన తీర్పు చెప్పాల్సిన సమయం ఇది. మీ చూపుడు వేలుపై వేసే సిరా చుక్క పట్టణాల అభివృద్ధికి దిక్సూచి కావాలి. ప్రజాస్వామ్యాన్ని మేడిపండుగా మార్చే కుట్ర రాజకీయానికి ఓటర్లు సమాధి కట్టాలి. ప్రజల కోసం నిరంతరం శ్రమించే వారే నాయకులు, స్వలాభం కోసం, పదవుల కోసం, అక్రమాలు, సక్రమాల కోసం పాటుపడేవారు నాయకులు కాదు. కావున అవినీతిపరులకు, అసమర్థులకు అవకాశం ఇచ్చి భవిష్యత్తు అంధకారమైందని బాధపడటం వల్ల ప్రయోజనం లేదు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకున్నప్పుడే ప్రజాస్వామ్యం తలెత్తుకుంటుంది. గ్రామీణ ప్రాంతాల్లో 75 నుంచి 80 శాతం ఓటు హక్కును వినియోగించుకుంటుండగా పట్టణాలు, నగరాల్లో 55 శాతం మించి ఓటు హక్కును వినియోగించుకోవట్లేదు. ఓటు హక్కు వినియోగించుకునేందుకు ప్రభుత్వ, ప్రైవేటు, వాణిజ్య వ్యాపార సంస్థలు సెలవు ప్రకటించినా ఓటింగ్ శాతం 55శాతం దాటలేదు. అందుకే ఓటర్ల ఆలోచనలు మారాలి. ఓటరు మహాశయుడు మేల్కొనాలి. విజ్ఞతతో వ్యవహరించకపోతే బలహీనతలకు లోబడితే మరో ఐదేళ్లు శిక్ష అనుభవించక తప్పదు.

మంచి సమాజాన్ని నిర్మించుకోవాలంటే ఎన్నికల్లో యువత నిర్ణయాత్మక పాత్ర పోషించాలి. యువశక్తి అనన్య సామాన్య మైనది. యువతకు తగిన నైపుణ్యాలను కల్పించి వారిని సుశిక్షుతులుగా మార్చి ఆధునిక సవాళ్లకు అనుగుణంగా తీర్చిదిద్దే నాయకత్వం అవసరం. ఆదర్శాలు వల్లె వేయకుండా స్వచ్ఛంగా, నిర్భయంగా బతికి చూపే నాయకత్వం నేడు యువతరానికి అవసరం. యువత తమ భవితను బాగుచేసుకోవడానికి ఓటుకు మించిన బ్రహ్మాస్త్రం లేదు. సంకుచిత రాజకీయం నూరిపోసి యువతని తప్పుదారి పట్టించి రాజకీయ ప్రయోజనం పొందాలని ఆరాటపడుతున్న వారిపట్ల బాధ్యతగా వ్యవహరించాలి. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకున్నప్పుడే ప్రజాస్వామ్యం తలెత్తుకుంటుంది. ప్రజాస్వామ్య వజ్రాయుధం ఓటే. ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని ఉద్ధరిస్తాను అంటూ మభ్యపెట్టే మాటలతో ఓటర్లను ఓడించి తాము గెలవాలని చూస్తున్న మాయలోళ్లకు ఓటర్లు గుణపాఠం చెప్పాలి. మున్సిపల్ ఎన్నికలు కేవలం కౌన్సిలర్లు, కార్పొరేటర్లను ఎన్నుకునే రాజకీయ ప్రక్రియ మాత్రమే కాదు. పట్టణాల భవిష్యత్తును నిర్ణయించేవి కూడా. మీ వీధులు ఎలా ఉండాలి? మీ కాలనీల్లో పారిశుధ్యం ఎలా మెరుగుపడాలి? తాగునీటి సమస్యలు ఎలా పరిష్కారం కావాలి? డ్రైనేజీ వ్యవస్థ, రహదారులు, వీధి దీపాలు, ప్రజారోగ్యం, పట్టణ మౌలిక సదుపాయాలు ఎలా అభివృద్ధి చెందాలి? అన్నింటికీ సమాధానం మీ చేతిలో ఉన్న ఓటులోనే ఉంది. ఎన్నికల సమయంలో తీయని మాటలు చెప్పేవారిని కాకుండా ప్రజల మధ్య ఉండి పనిచేసే వారిని గుర్తించాలి. ఓటు వేయడం మన హక్కు మాత్రమే కాదు. మన పట్టణంపై మనకున్న బాధ్యతకు నిదర్శనం. అందుకే ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి. ప్రతి ఓటు విలువైనదే. ప్రజాస్వామ్యంలో ప్రజల చేతిలో ఉన్న అత్యంత శక్తివంతమైనది వజ్రాయుధం ఓటే. ఆ ఆయుధాన్ని విచక్షణతో ప్రయోగించి, అభివృద్ధికి పట్టంకట్టి అవినీతి, అసమర్థతలకు చరమగీతం పాడాలి. మీ ఓటుతో మీ పట్టణాన్ని మార్చుకోండి. మీ ఓటుతో పట్టణంతో పాటు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి బాటలు వెయ్యండి. కావున ఓటే వజ్రాయుధం... ప్రజలే ప్రజాస్వామ్యానికి అసలైన సారథులు.

- నీరుకొండ ప్రసాద్

ఉద్యోగులకు అండగా కూటమి ప్రభుత్వం

(10వ పేజీ తరువాయి..)

ఉద్యోగులను ఓట్లు అడుగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదేళ్ల అరాచక పాలనపై ఉద్యోగ, ఉపాధ్యాయ లోకానికి ఉన్న అసహ్యం మాటల్లో చెప్పలేనిదని ఆయన స్పష్టం చేశారు. ప్రపంచంలోనే అత్యంత పవిత్రమైన, గౌరవప్రదమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి. అలాంటి ఉపాధ్యాయుల నియామకాలకు సంబంధించి ఐదేళ్ల పాలనలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించకపోగా, టీచర్లను మద్యం దుకాణాల (వైన్ షాపుల) ముందు నిలబెట్టి క్యూలైన్లను అజమాయిషీ చేయించిన హీనమైన చరిత్ర జగన్ ప్రభుత్వానిది. విద్యాబుద్ధులు నేర్పే గురువులను ఇలా రోడ్లమీద అవమానించిన సంఘటనను దేశ చరిత్రలో ఎవరూ చూడలేదు. పార్టీ స్వార్థం కోసం కార్యకర్తలను వాలంటీర్లుగా మార్చి, నెలకు రూ.5,000 ఇస్తూ వారి చేత పార్టీ పనులు చేయించుకున్నారు. 'జగన్‌కు ఓటేస్తేనే పథకాలు వస్తాయి, లేకపోతే రావు' అని ప్రతి 50 కుటుంబాలపై నిఘా పెట్టి, ప్రజలను బెదిరిస్తూ బ్లాక్‌మెయిల్ చేశారు. చివరికి ఆ రెండు లక్షల మంది వాలంటీర్లను కూడా రెన్యూవల్ చేయకుండా నట్టేట ముంచి పారిపోయారు. అందుకే నేడు వాలంటీర్ వ్యవస్థ రద్దయినా ప్రజలు బాధపడటం లేదు; నిఘా, బెదిరింపుల నుంచి స్వేచ్ఛాయుతమైన వాతావరణం వచ్చిందని ఊపిరి పీల్చుకుంటున్నారు. 1985 నుంచి నేటివరకు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న దాదాపు 2 లక్షల మంది ఉపాధ్యాయులను రిక్రూట్ చేసిన ఘనత ముమ్మాటికీ తెలుగుదేశం ప్రభుత్వానిదే (ఒక్క రాజశేఖర్ రెడ్డి హయాంలో తప్ప మిగిలినవన్నీ టీడీపీ పాలనలోనే జరిగాయి). ఐదేళ్లపాటు ఒక్క ఉద్యోగం ఇవ్వని జగన్,ఇప్పుడు మాట్లాడుతుంటే హాస్యాస్పదంగా ఉంది. చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టగానే 16,000 పోస్టులతో మెగా డీఎస్సీ విడుదల చేశారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసి పెండింగ్‌లో పెట్టిన 6,000 కానిస్టేబుల్ పోస్టులకు అపాయింట్‌మెంట్ లెటర్లు ఇవ్వడమే కాకుండా, వారి స్టైపండ్‌ను కూడా పెంచి నిరుద్యోగులకు అండగా నిలిచారు. ఉద్యోగుల పనిభారం తగ్గించేందుకు వార్షిక జాబ్ క్యాలెండర్‌ను ప్రభుత్వం ప్రకటిస్తోంది. జగన్ హయాంలో ఉద్యోగుల రిటైర్‌మెంట్ వయస్సును 60 నుంచి 62 ఏళ్లకు పెంచింది ఉద్యోగులపై ప్రేమతో కాదు.. తన హయాంలో ఎవరూ రిటైర్ కాకూడదు, రిటైర్మెంట్ బెనిఫిట్లు ఇవ్వకూడదనే దుర్బుద్ధితోనే జగన్ ఈ నిర్ణయం తీసుకున్నారు. తీరా రిటైర్మెంట్లు మొదలయ్యాక, ఒక్కొక్కరికీ రావాల్సిన రూ.25 నుంచి రూ.30 లక్షల ప్రయోజనాలను రెండేళ్లపాటు ఇవ్వకుండా తీవ్ర మానసిక క్షోభకు గురిచేశారు. చంద్రబాబు ప్రభుత్వం వచ్చాక రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలన్నింటినీ ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ తక్షణమే లబ్ధి చేకూరుస్తోంది.

ఉద్యోగులు, పెన్షనర్లు ప్రతినెలా రూ.300 నుంచి రూ.450 వరకు ప్రీమియం కడుతున్నప్పటికీ, ఆ సొమ్మును ప్రభుత్వం దారిమళ్లించి ఆసుపత్రులకు రూ.3,000 కోట్ల బకాయిలు పెట్టింది. దీంతో ఆసుపత్రులు హెల్త్ కార్డులను నిలిపివేసి, వేలాది మంది పెన్షనర్లు వైద్యం అందక నానా అవస్థలు పడ్డారు. ఎంప్లాయిస్ డబ్బే కాదు.. డ్వాక్రా మహిళల నిధులు, కార్మికుల వెల్ఫేర్ ఫండ్స్, యూనివర్సిటీల నిధులు, కేంద్ర ప్రభుత్వ గ్రాంట్లు, చివరికి గ్రామ పంచాయతీ ఫండ్స్‌ను కూడా జగన్ వాడేసుకున్నారు. ఫలితంగా గ్రామాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లలేని, పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు ఇవ్వలేని దుస్థితి ఏర్పడింది. తమను గెలిపించిన ఉద్యోగ వర్గాలకు అండగా నిలవాలన్న లక్ష్యంతో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఒక్కొక్కటిగా సమస్యలను పరిష్కరిస్తోంది. సీపీఎస్ ఉద్యోగుల ప్రభుత్వ కాంట్రిబ్యూషన్ నిధులను వెంటనే జమ చేశాం. ఉద్యోగులకు రావాల్సిన రెండు డీఏ (DA)లను విడుదల చేశాం. రిటైర్ అయిన ఉద్యోగులకు సకాలంలో బెనిఫిట్స్ అందజేస్తున్నాం. ఉద్యోగులు కడుతున్న హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియం నిధులను వెంటనే ఆరోగ్యశ్రీ ట్రస్ట్‌కు బదిలీ చేసి, ఆసుపత్రులకు బకాయిలు లేకుండా సకాలంలో నగదు రహిత నాణ్యమైన వైద్యం అందేలా ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకుంది. ఉద్యోగుల గౌరవాన్ని కాలరాసి, ఆర్థికంగా దివాళా తీయించిన వైసీపీ నేరపూరిత పాలనను ఉద్యోగ, ఉపాధ్యాయ సమాజం ఎప్పటికీ క్షమించదని అశోక్ బాబు హెచ్చరించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ వైసీపీకి ఉద్యోగులు గట్టి బుద్ధి చెప్పడం ఖాయమని ఆయన తేల్చిచెప్పారు.

కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలి

దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లోనే ఉద్యోగులకు ఐదేళ్లకోసారి పీఆర్సీ ఇచ్చే గొప్ప సంప్రదాయం ఉందని, అటువంటి వ్యవస్థను జగన్ ప్రభుత్వం పూర్తిగా భ్రష్టు పట్టించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 11వ పీఆర్సీని రివర్స్ పీఆర్సీగా మార్చి, 12వ పీఆర్సీ కమిషన్‌కు కనీసం ఆఫీసు గది, టేబుల్, కుర్చీ కూడా ఇవ్వకపోవడంతో ఆ కమిషనర్ రాజీనామా చేసి వెళ్లిపోయిన దౌర్భాగ్యపు పాలనను ఉద్యోగులు జగన్ హయాంలో చూశారని ఆయన మండిపడ్డారు. సీపీఎస్ రద్దు చేస్తానని ఉద్యోగులను నమ్మించి ఓట్లు వేయించుకున్న జగన్.. తీరా అధికారంలోకి వచ్చాక 'తూచ్.. రద్దు చేయలేం' అంటూ కేంద్రానికి మాట ఇచ్చాననే నెపంతో ఉద్యోగులపై జీపీఎస్‌ను బలవంతంగా రుద్దే ప్రయత్నం చేశారు. ఉద్యోగుల ఆకాంక్షలకు అనుగుణంగా ఎన్నికల హామీ మేరకు కూటమి ప్రభుత్వం రాగానే ఆ జీపీఎస్‌ను పక్కనబెట్టి అబయన్స్‌లో ఉంచింది. జగన్ ఐదేళ్ల పాలనలో 60 నెలలకు గాను కనీసం నాలుగైదు నెలలు కూడా ఒకటో తారీఖున జీతాలు ఇచ్చిన పాపాన పోలేదు. 5, 8, 10వ తేదీల వరకు జీతాలు రాక ఈఎంఐలు, బ్యాంక్ లోన్ వాయిదాలు చెల్లించలేక ఉద్యోగులు పెనాల్టీలు కట్టి తీవ్ర మనోవేదన అనుభవించారు. నేడు చంద్రబాబు ప్రభుత్వంలో చిన్న క్లాస్ ఫోర్ ఉద్యోగి, ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ సిబ్బంది నుంచి చీఫ్ సెక్రెటరీ వరకు, అలాగే పెన్షనర్లకు సైతం ఒకటో తారీఖునే ఠంచనుగా జీతాలు, పెన్షన్లు అందుతున్నాయి.కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సెలవులు, గ్రాట్యుటీ హక్కులను కల్పించింది కూడా తెలుగుదేశం ప్రభుత్వమే. 1985 నుంచి ఇప్పటివరకు తెలుగుదేశం పార్టీ ఏ రోజూ ఉద్యోగులకు నష్టం చేసే ఒక్క నిర్ణయం కూడా తీసుకోలేదు. చంద్రబాబు నాయుడు బాధ్యతగా పని చేయమంటారు తప్ప ఎవరి హక్కులనూ కాలరాయలేదు. కానీ జగన్ పాలనలో ఉద్యోగులకు మిగిలింది కష్టాలు, అక్రమ కేసులు, ఆర్థిక నష్టాలే. పని ఒత్తిడితో పాటు, హక్కుల కోసం ఉద్యమం చేస్తే కేసులు పెట్టి వేధించారు, జీతభత్యాల్లో తీవ్ర కోతలు విధించారు. వైసీపీకి తొత్తులుగా మారిన రిటైర్డ్, డిస్మిస్డ్ సంఘ నాయకులకు వైసీపీ ప్రభుత్వంపై అంత ప్రేమే ఉంటే.. బహిరంగ చర్చకు రావాలని అశోక్ బాబు సవాల్ విసిరారు. మీ సాక్షి టీవీలోనే కూర్చుందాం.. జగన్ ప్రభుత్వం ఇచ్చిన జీవోలు మీరు తీసుకురండి, 2014 నుంచి నేటివరకు తెలుగుదేశం ప్రభుత్వం ఉద్యోగులకు మేలు చేస్తూ ఇచ్చిన జీవోలను నేను తీసుకొస్తా. మీరు చెప్పిన ఛానల్‌కైనా సరే, మేం చెప్పే ఛానల్‌కైనా సరే చర్చకు రావాలి. మైకులు, సొంత పత్రికలు ఉన్నాయని ఉద్యోగులకు ఏదో ఉద్ధరించినట్లు మాట్లాడితే ఎవరూ నమ్మరని తేల్చిచెప్పారు. గతంలో జేఏసీ ఛైర్మన్‌గా పనిచేసిన అనుభవంతో రాష్ట్ర ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లందరికీ విజ్ఞప్తి చేస్తున్నానని, ఏ ప్రభుత్వంలో ఉద్యోగుల గౌరవం నిలబడింది, ఎవరి హయాంలో ఆర్థిక భరోసా దక్కిందో నిష్పక్షపాతంగా ఆలోచించాలని అశోక్ బాబు కోరారు. కుహనా రాజకీయాలు చేసే వైసీపీ నాయకులను తిరస్కరించి, ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడిన కూటమి ప్రభుత్వాన్ని నిండు మనసుతో ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు.

ఓటర్లకు వైసీపీ ప్రలోభాలు

- **కర్నూలు, గూడూరులో డబ్బులతో పోలీసులకు పట్టుబడిన వైసీపీ నేతలు**
- **తిరుపతిలో అనైతిక రీతిలో హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలతో తప్పుడు ప్రచారం**
- **చర్యలు తీసుకోవాలని ఎస్ఈసీకి ఫిర్యాదు చేసిన ఎమ్మెల్సీ వర్ల రామయ్య**

అమరావతి (చైతన్యరథం): పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్‌కు ముందు ఓటర్లను ప్రభావితం చేసేందుకు వైసీపీ అనైతిక చర్యలకు పాల్పడుతోందిని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎసీఈసీ)కి శనివారం టీడీపీ ఎమ్మెల్సీ వర్ల రామయ్య ఫిర్యాదు చేశారు. ప్రజాస్వామ్య మార్గాల ద్వారా ప్రజల మద్దతు కూడగట్టడంలో విఫలమైన వైఎస్సార్‌సీపీ, ఓటర్లను అనుచితంగా ప్రభావితం చేయడానికి చట్టవిరుద్ధమైన మార్గాలను అవలంబిస్తోందన్నారు. ప్రచారంపై నిషేధం ఉన్నప్పటికీ సరిగ్గా పోలింగ్‌కు ఒక రోజు తిరుపతి నగరంలో ఓటర్లను తప్పుదోవ పట్టించడానికి తప్పుడు సమాచారం వ్యాప్తి చేసేలా పోస్టర్లను, హోర్డింగ్‌లను ఏర్పాటు చేయటం నిబంధనక ఉల్లంఘన కిందకే వస్తుందన్నారు. అంతే కాకుండా హింసను ప్రేరేపించడం, ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు డబ్బు పంపిణీ చేయడం వంటి చర్యలకు వైఎస్సార్‌సీపీ పాల్పడుతోందన్నారు.

తిరుపతి నగరంలో, ఓటర్లను, ప్రజలను తప్పుదోవ పట్టించడానికి వైఎస్సార్‌సీపీ విస్తృతంగా తప్పుడు సమాచారం వ్యాప్తికి పాల్పడింది. రిగ్గింగ్‌ను ఆపాలని పోలీసులకు నగర ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నట్లుగా వైఎస్సార్‌సీపీ మద్దతుదారులు నగరంలోని కొన్ని ప్రాంతాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఓటర్లలో భయాందోళనలు సృష్టించి, వారిని ఉద్దేశపూర్వకంగా ఓటింగ్‌కు దూరంగా ఉంచడానికే వైఎస్సార్‌సీపీ ఇటువంటి చట్టవిరుద్ధమైన చర్యలకు పాల్పడుతోందని జనం భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో, ఎన్నికల వాతావరణాన్ని కలుషితం చేసేందుకు తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తూ, పుకార్లను వ్యాపింపజేస్తున్న బాధ్యులపైనా, వైఎస్సార్‌సీపీపైనా కఠిన చర్యలు తీసుకోవాలి.

ఓటర్లను ప్రభావితం చేయడానికి డబ్బు పంపిణీకి పాల్పడుతోంది. చీమకుర్తి, నందికోట్కూరుల్లో ఇలాంటి ఘటనల తరువాత కర్నూలు నగరంలో మరో ఘటన వెలుగు చూసింది. వైఎస్సార్‌సీపీ మద్దతుదారుడైన అమర్‌నాథ్ రెడ్డి, కర్నూలు నగరంలోని నాగిరెడ్డి రెవెన్యూ కాలనీలో రూ. 76 లక్షల నగదును దాచిపెట్టి పోలీసులకు దొరికిపోయాడన్నారు. పోలింగ్‌కు ముందు రోజు ఓటర్లను అక్రమంగా ప్రభావితం చేసేందుకు, పంపిణీ చేయడానికి ఈ డబ్బును ఉంచినట్లు తెలుస్తోంది. పోలీసులు దాడి చేసి ఆ డబ్బును స్వాధీనం చేసుకున్నారు. సదరు నగదుకు సంబంధించి ఎటువంటి చట్టబద్ధమైన లెక్కాపత్రాలు లేవు. అంతేకాకుండా, వైఎస్ఆర్‌సీపీకి చెందిన పలువురు నాయకులు తమ బంధువులు, స్నేహితుల ఇళ్లలో డబ్బును దాచి ఉంచినట్లు తెలిసింది. ఇదే తరహాలో, గూడూరు నగర పంచాయతీలో వైఎస్ఆర్‌సీపీ తరపున చైర్‌పర్సన్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పద్మావతి భర్త వెంకటేశ్వర్లు, ఓటర్లకు పంచేందుకు గాను రూ. 5 లక్షలను తన స్నేహితుడైన జిలానీ ఇంట్లో దాచి ఉంచినట్లు బయటపడింది. ఓటర్లను ప్రభావితం చేసేందుకు వైఎస్ఆర్‌సీపీ ఎంతటి నీచ స్థాయికి దిగజారటం దిగ్భ్రాంతికరం. ఈ నేపథ్యంలో, ఓటర్లను అనైతిక మార్గాల్లో ప్రభావితం చేసేందుకు ప్రయత్నించిన అమర్‌నాథ్ రెడ్డి, పద్మావతి, వైఎస్ఆర్‌సీపీలపై కఠిన చర్యలు తీసుకుని స్వేచ్ఛయుత వాతావరణంలో ఎన్నికలు జరగేలా చర్యలు తీసుకోవాలి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని వర్ల రామయ్య కోరారు.

జలాశయాలకు తగ్గని ఇన్‌ఫ్లో

డుడుమ, జోలాపుట్టులకు నీటి ఉధృతి - గరిష్ఠ స్థాయిలో నీటిమట్టం నమోదు - ఐదు రోజులుగా నీటి విడుదల

ముంచంగిపుట్టు(చైతన్యరథం): ఆంధ్ర–ఒడిశా రాష్ట్రాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న మాచ్‌ఖండ్ జలవిద్యుత్ కేంద్రానికి నీరందించే డుడుమ, జోలాపుట్టు జలాశయాలలో నీటి ఉధృతి కొనసాగుతోంది. రెండు జలాశయాల్లో వరద నీరు ఇన్‌ఫ్లో ఎక్కువ గా వస్తోంది. దీంతో గత ఐదు రోజులుగా భారీగా నీటిని విడుదల చేస్తున్నారు. జోలాపుట్టు జలాశయంలో 2,750 అడుగుల గరిష్ఠ నీటి సామర్థ్యం కాగా శనివారం 2,747.40 అడుగులు నీటిమట్టం నమోదైంది. ప్రస్తుతం ఈ జలాశయానికి 10వేల క్యూసెక్కులు ఇన్‌ఫ్లో వస్తుందని ప్రాజెక్టు అధికారులు తెలిపారు. జోలాపుట్టు ప్రధాన జలాశయం, స్పిల్‌వే డ్యాంల నుంచి దిగువ ప్రాంతంలో గల డుడుమకు 18 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. అలాగే డుడుమ జలాశయంలో 2,590 అడుగుల గరిష్ఠ నీటి సామర్థ్యం కాగా ప్రస్తుతం 2,584.20 అడుగుల నీటిమట్టం నమోదైంది. ఇక్కడ నుంచి దిగువ ప్రాంతంలో ఉన్న బలిమెలకు 18వేల క్యూసెక్కుల నీటి విడుదల కొనసాగుతున్నది. విద్యుత్ ఉత్పాదనకు అవసరమైన నీటిని డుడుమ డ్యాం నుంచి సరఫరా చేస్తున్నారు. ప్రస్తుతం జలాశయంలో మూడు జనరేటర్ల సహాయంతో 51 మెగావాట్ల విద్యుత్ ఉత్పాదన జరుగుతున్నది. మరో మూడు జనరేటర్లను వినియోగంలోకి తీసుకువచ్చేందుకు ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది శ్రమిస్తున్నారు. ఆరు జనరేటర్లతో 120 మెగావాట్ల విద్యుత్ ఉత్పాదన చేసే సామర్థ్యం ఈ ప్రాజెక్టుకు ఉంది.

శ్రీశైలంలో వైభవంగా స్వర్ణ రథోత్సవం

శ్రీశైలం (చైతన్యరథం): శ్రీశైల క్షేత్రంలో మల్లికార్జున స్వామి, భ్రమరాంబ అమ్మవార్ల స్వర్ణ రథోత్సవాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. ఆరుద్ర నక్షత్ర పర్వదినం సందర్భంగా తెల్లవారు జామున స్వామికి అర్చక వేదపండితులు మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకంతో పాటు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం గంగాధర మండపం వద్దకు పల్లకీలో వచ్చిన ఆది దంపతులకు శాస్త్రోక్త పూజలు నిర్వహించి స్వర్ణరథంపై ఆశీనులుజేశారు. గంగాధర మండపం నుంచి నంది ఆలయం వరకు జరిగిన రథోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రథోత్సవ ప్రారంభంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ సంకల్పం పఠించిన వేదపండితులు దేశంలో అతివృష్టి, అనావృష్టి లేకుండా సకాలంలో వర్షాలు కురిసి రైతాంగం సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ ఎన్నికల్లో అక్రమాల నిరోధానికి 'క్విక్ రియాక్షన్ టీమ్'

- **ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు పిలుపు**
- **హెల్ప్‌లైన్ నెంబర్లను వెల్లడించిన గుంటూరు జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణ**

గుంటూరు (చైతన్యరథం): గుంటూరు నగరపాలక సంస్థ ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రత్యేకంగా 'క్విక్ రియాక్షన్ టీమ్' ఏర్పాటు చేస్తున్నట్టు గుంటూరు జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణ వెల్లడించారు. పోలింగ్ బూత్‌ల వద్ద ప్రత్యర్థి పార్టీల కుట్రలు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలు లేదా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకున్నా తక్షణం స్పందించేందు కు ఈ బృందం అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు.

ఫిర్యాదు చేయాల్సిన సమస్యలు:

- దొంగ ఓట్లు వేయడం
- ఇతరుల పేరుతో ఓటు వేసేందుకు యత్నించడం
- ఓటర్లను రకరకాల ప్రలోభాలకు గురిచేయడం
- ఓటర్లను భయాందోళనలకు గురిచేయడం లేదా ఒత్తిడి తేవడం
- పోలింగ్ బూత్ పరిసర ప్రాంతాల్లో అనధికారికంగా ప్రచారం నిర్వహించడం
- ఓటర్లను ఒక నిర్దిష్ట అభ్యర్థికే ఓటు వేయాలని ప్రభావితం చేయడం

వచ్చిన ఫిర్యాదుల తీవ్రతను బట్టి తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు పిల్లి మాణిక్యరావు, కూటమి ముఖ్య నేతల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ఎలక్షన్ కమిషన్, కలెక్టర్, ఎస్పీల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటామని సాయికృష్ణ స్పష్టం చేశారు.

క్విక్ రియాక్షన్ టీమ్ సభ్యులు-ఫోన్ నెంబర్లు

రావిపాటి సాయి కృష్ణ (గుంటూరు జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు) – 99899 99889

మన్నవ వంశీకృష్ణ (గుంటూరు జిల్లా టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు) – 85229 61111

ఇరంటి వరప్రసాద్ (బాబు) (మాజీ కార్పొరేటర్) – 94901 14449

పెద్ది విక్రమ్ – 98852 99282

ఈ సందర్భంగా ప్రజాస్వామ్యబద్ధంగా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు ముగిసేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని యావత్ ప్రజానీకానికి, వివిధ రాజకీయ పార్టీల నాయకులకు సాయికృష్ణ పిలుపునిచ్చారు.

విపత్తు నిర్వహణలో చంద్రబాబు మార్క్

దేశం దృష్టిని ఆకర్షిస్తున్న నాయకత్వం



ప్రకృతి విపత్తులు ఏ ప్రభుత్వానికైనా పరీక్షలాంటివే. అయితే ఆ పరీక్షలో పాలకుల సమర్థత బయటపడేది విపత్తు వచ్చిన తర్వాత కాదు... అది ముంచుకొస్తున్నప్పుడు తీసుకునే ముందస్తు చర్యల్లో! ప్రజల ప్రాణాలను కాపాడటం, ఆస్తి నష్టాన్ని తగ్గించడం, దెబ్బతిన్న వ్యవస్థలను వీలైనంత త్వరగా తిరిగి గాడిలో పెట్టడం... ఇవన్నీ నాయకత్వానికి అసలైన గీటురాళ్లు. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు మరోసారి తనదైన ముద్ర వేశారు. అర్నబ్ తుఫాను సమయంలో ఆయన వ్యవహరించిన తీరు ఇప్పుడు రాష్ట్ర సరిహద్దులు దాటి జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా మారింది.

నిన్న కేటీఆర్... నేడు బీజేపీ ఎంపీ

చంద్రబాబు పనితీరుకు ప్రశంసలు కురిపిస్తున్నది కేవలం ఆంధ్రప్రదేశ్‌లోని రాజకీయ వర్గాలే కాదు. తెలంగాణకు చెందిన నాయకులు సైతం ఆయన విపత్తు నిర్వహణ తీరును ప్రస్తావించడం విశేషం. ఇటీవల కేటీఆర్ చేసిన వ్యాఖ్యల తర్వాత తాజాగా నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా ఆసక్తి రేకెత్తిస్తున్నాయి. తుఫానును ఎదుర్కోవడంలో చంద్రబాబు చూపించిన ముందుచూపు, ప్రణాళిక, అధికార యంత్రాంగాన్ని సమన్వయం చేసిన తీరు ప్రత్యేకమని ఆయన ప్రశంసించారు. ప్రకృతి విపత్తులను ఎదుర్కోవడంలో అనుభవానికి, సాంకేతిక పరిజ్ఞానానికి ఉన్న ప్రాధాన్యతను చంద్రబాబు మరోసారి చాటారని అభిప్రాయపడ్డారు.

ఇక్కడ గమనించాల్సిన విషయం ఒక్కటే. రాజకీయంగా వేర్వేరు పార్టీలకు చెందిన నాయకులు సైతం ఒక అంశంపై చంద్రబాబు పనితీరును ప్రస్తావిస్తున్నారంటే, ఆయన చేపట్టిన చర్యలు ఎంతటి చర్చకు దారితీశాయో అర్థం చేసుకోవచ్చు. రాజకీయ విమర్శలు, ఆరోపణలు ఎప్పుడూ ఉంటాయి. కానీ ప్రజల ప్రాణాలను కాపాడే విషయంలో చూపించే చొరవకు మాత్రం రాజకీయ రంగులు ఉండవు.

విపత్తు వచ్చాక పరుగులు కాదు... రాకముందే ప్రణాళిక

తుఫాను తీరం దాటిన తర్వాత సహాయక చర్యలు చేపట్టడం ఒక ఎత్తయితే, అది తీరం దాటకముందే ప్రమాదాన్ని అంచనా వేసి యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడం మరో ఎత్తు. చంద్రబాబు విధానంలో కనిపించే ప్రధానమైన ప్రత్యేకత ఇదే. వాతావరణ శాఖ హెచ్చరికలను ఎప్పటికప్పుడు

కరెంట్ అనాలిసిస్
తెలుసుకుందాం | విశ్లేషిద్దాం | సిద్ధమవుదాం

జమ్ము సాయి కల్యాణ్, అనలిస్ట్, టీడీపీ నాలెడ్జ్

విశ్లేషించడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడం, క్షేత్రస్థాయి అధికారులకు నిరంతర ఆదేశాలు ఇవ్వడం, ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయడం... ఇలా ప్రతి అంశానికీ ప్రాధాన్యత ఇచ్చారు. తుఫాను గమనం మారుతున్న కొద్దీ పరిస్థితులను సమీక్షిస్తూ అధికార యంత్రాంగాన్ని సమన్వయం చేయడం ద్వారా నష్టాన్ని తగ్గించే ప్రయత్నం చేశారు. ముఖ్యంగా ప్రాణనష్టం జరగకుండా చూడటమే లక్ష్యంగా యంత్రాంగాన్ని నడిపించారు. విపత్తు సమయంలో ప్రభుత్వ యంత్రాంగం ఎంత వేగంగా స్పందిస్తుందనేదే ప్రజలకు కొండంత భరోసా. అందుకే కష్టకాలంలో నాయకుడు కార్యాలయానికే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పరిస్థితులను పర్యవేక్షించాలన్న చంద్రబాబు ఆలోచన మరోసారి చర్చకు వచ్చింది.

అనుభవం ఊరికే రాదు... విపత్తులే నేర్పిన పాఠాలు

హుద్‌హుద్, తిత్లీ వంటి తుఫానుల అనుభవం చంద్రబాబుకు ప్రకృతి విపత్తుల నిర్వహణలో విలువైన పాఠాలను నేర్పింది. గతంలో ఎదురైన సవాళ్ల నుంచి నేర్చుకున్న పాఠాలను తర్వాతి విపత్తుల సమయంలో అమలు చేయడం ఆయన పనితీరులో కనిపించే అంశం. ప్రతి విపత్తునూ ఒక కొత్త సవాలుగా తీసుకుంటూనే గత అనుభవాలను ప్రణాళికల్లో భాగం చేయడం వల్లే స్పందనలో వేగం పెరుగుతోంది.

అనుభవం అనేది కేవలం గతాన్ని గుర్తు చేసుకోవడానికి కాదు. భవిష్యత్తులో ఎదురయ్యే ప్రమాదాలను ముందుగానే అంచనా వేయడానికి ఉపయోగపడాలి. చంద్రబాబు విషయంలో ఈ కోణం స్పష్టంగా కనిపిస్తోంది. అందుకే తుఫాను ముప్పు పొంచి ఉన్నప్పుడు సమీక్షలు, ముందస్తు ఏర్పాట్లు, క్షేత్రస్థాయి పర్యవేక్షణకు ఆయన అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు. ఆపదలో ఉన్నప్పుడు ఆదుకోవడం ఎంత ముఖ్యమో, ఆపద రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం అంతకంటే ముఖ్యమనే విషయాన్ని ఈ పరిణామాలు గుర్తుచేస్తున్నాయి.

పక్క రాష్ట్రంలో ప్రశంసలు... తెలంగాణలో విమర్శలు

చంద్రబాబు విపత్తు నిర్వహణను ప్రశంసించిన ఎంపీ అరవింద్, తెలంగాణలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వ పనితీరుపై విమర్శలు గుప్పించడం మరో రాజకీయ చర్చకు తెరతీసింది. వాతావరణ మార్పులు, ఎల్-నినో పరిస్థితులను ఎదుర్కోవడంలో తెలంగాణ ప్రభుత్వం తగిన ముందస్తు చర్యలు తీసుకోలేకపోయిందని ఆయన ఆరోపించారు. ఏపీలో చంద్రబాబు ముందస్తు ప్రణాళికలతో విపత్తును ఎదుర్కొనే ప్రయత్నం చేస్తుంటే, తెలంగాణలో మాత్రం ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తోందని విమర్శించారు.

రెండు రాష్ట్రాల ప్రభుత్వాల పనితీరును పోల్చి చూడటం రాజకీయంగా ఎవరి అభిప్రాయం వారిది కావచ్చు. కానీ ఒక విషయం మాత్రం స్పష్టం. ప్రకృతి విపత్తులు రాష్ట్రాల సరిహద్దులను చూసి రావు. వాటిని ఎదుర్కొనే ప్రభుత్వాల సంసిద్ధతే ప్రజలకు రక్షణ కవచంగా నిలుస్తుంది. అందుకే విపత్తు నిర్వహణ అనేది ప్రచారానికి పరిమితమయ్యే అంశం కాకూడదు. ప్రతి శాఖ, ప్రతి అధికారి, ప్రతి వ్యవస్థ ఒకే లక్ష్యంతో పనిచేసేలా నాయకత్వం ఉండాలి.

మనమిత్రకు కేంద్ర బృందం కితాబు.. దేశానికి ఆదర్శంగా ఏపీ విధానం

చంద్రబాబు విపత్తు నిర్వహణలో మరో ప్రత్యేకత మనమిత్ర వ్యవస్థ. తుఫాను సమయంలో ప్రజలు తమ సమస్యలతో ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా, నేరుగా తమ ఇబ్బందులను ప్రభుత్వానికి తెలియజేసేలా మనమిత్ర ద్వారా ఫిర్యాదులు, సమస్యలను స్వీకరించడం కీలకంగా మారింది. ప్రజల నుంచి అందిన సమాచారాన్ని సంబంధిత అధికారులకు చేరవేయడం, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం ద్వారా బాధితులకు ప్రభుత్వం మరింత చేరువైంది. విపత్తు సమయంలో ప్రజలకు కావాల్సింది కేవలం భరోసా మాటలు కాదు.. తమ సమస్యను వినే వ్యవస్థ, వెంటనే స్పందించే యంత్రాంగం. ఆ రెండింటినీ అనుసంధానించడంలో మనమిత్ర కీలక పాత్ర పోషించింది. ఈ విధానాన్ని కేంద్ర బృందం సైతం ప్రత్యేకంగా అభినందించడం గమనార్హం. తుపాను సమయంలో ప్రజల నుంచి సమస్యలను స్వీకరించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకున్న తీరును ప్రశంసించిన కేంద్ర బృందం... ఆంధ్రప్రదేశ్ అనుసరించిన ఈ విధానాన్ని ఇతర రాష్ట్రాలు కూడా అమలు చేసేలా సూచిస్తామని వెల్లడించింది. అంటే ఏపీలో అమలైన ఒక ప్రజా సమస్యల పరిష్కార విధానం జాతీయ స్థాయిలోనూ గుర్తింపు పొందిందన్న మాట. విపత్తు నిర్వహణ అంటే కేవలం వాతావరణ హెచ్చరికలు జారీ చేయడం, సహాయక బృందాలను రంగంలోకి దించడం మాత్రమే కాదు... బాధితుడి సమస్యను నేరుగా తెలుసుకుని పరిష్కరించే వ్యవస్థను అందుబాటులో ఉంచడం కూడా అంతే ముఖ్యం. మనమిత్ర ద్వారా ఏపీ ప్రభుత్వం ఆ దిశగా ఒక మంచి విధానాన్ని ఆచరణలో పెట్టింది. ఒక రాష్ట్రంలో అమలైన విధానం దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవడం కంటే గొప్ప గుర్తింపు ఏముంటుంది?

24 గంటల్లో వ్యవస్థల పునరుద్ధరణ... అదే అసలైన సవాల్

తుఫాను తగ్గుముఖం పట్టినంత మాత్రాన ప్రభుత్వ బాధ్యత ముగిసిపోదు. రహదారులు దెబ్బతింటే రాకపోకలు పునరుద్ధరించాలి. విద్యుత్ సరఫరా నిలిచిపోతే యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించాలి. తాగునీరు, పారిశుధ్యం, నిత్యావసర సరుకుల సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలి. రైతులకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి ఆదుకునే చర్యలు చేపట్టాలి. అంటే విపత్తు సమయంలో స్పందన ఎంత ముఖ్యమో, ఆ తర్వాత సాధారణ పరిస్థితులను తిరిగి తీసుకురావడం కూడా అంతే ముఖ్యం. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో రవాణా, విద్యుత్ వంటి కీలక వ్యవస్థలను వేగంగా పునరుద్ధరించేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఈ దిశగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి. అయితే తక్షణ పునరుద్ధరణతో పాటు బాధిత కుటుంబాలకు పరిహారం, రైతులకు నష్టపరిహారం, దెబ్బతిన్న మౌలిక సదుపాయాల మరమ్మతులు కూడా సమర్థంగా పూర్తయినప్పుడే ప్రభుత్వ బాధ్యత సంపూర్ణమవుతుంది.

మాటల కంటే చేతలే ముఖ్యం

రాజకీయాల్లో విమర్శలు చేయడం సులభం. హామీలు ఇవ్వడం కూడా పెద్ద కష్టమేమీ కాదు. కానీ వేలాది మంది ప్రజలు ప్రమాదంలో ఉన్నప్పుడు, ప్రకృతి ప్రకోపం ముంచుకొస్తున్నప్పుడు ప్రభుత్వాన్ని సమర్థంగా నడిపించడం మాత్రం అంత సులభమైన విషయం కాదు. అలాంటి సమయంలో తీసుకునే నిర్ణయాలే నాయకుడి సామర్థ్యాన్ని నిరూపిస్తాయి. చంద్రబాబు తన రాజకీయ అనుభవాన్ని, పరిపాలనా పటిమను విపత్తు నిర్వహణలో ఉపయోగించు కుంటున్నారన్న అభిప్రాయం తాజాగా తెలంగాణ నాయకుల వ్యాఖ్యలతో మరింత బలపడింది. 'ముందు జాగ్రత్త మేలు.. తర్వాతి బాధ కంటే' అన్న సామెతను పాలనలో ఆచరణలో పెట్టినప్పుడే ప్రజలకు నిజమైన రక్షణ లభిస్తుంది. ప్రకృతి విపత్తులను పూర్తిగా ఆపడం ఎవరి చేతుల్లోనూ లేదు. కానీ వాటి ప్రభావాన్ని తగ్గించడం, ప్రాణ నష్టాన్ని నివారించడం, ప్రజలకు ధైర్యం చెప్పడం మాత్రం ప్రభుత్వాల చేతుల్లోనే ఉంటుంది. అర్నబ్ తుఫాను సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన చర్యలు ఈ అంశాన్ని మరోసారి గుర్తు చేశాయి.

నిన్న కేటీఆర్... నేడు బీజేపీ ఎంపీ అరవింద్... తెలంగాణ నాయకుల నోటి నుంచి చంద్రబాబు పనితీరుపై ప్రశంసలు రావడం వెనుక రాజకీయ కోణాలు ఉండొచ్చు. కానీ విపత్తు వేళ ప్రజలకు అండగా నిలవడమే పాలకుడి అసలైన బాధ్యత. ఆ బాధ్యతను ఎంత సమర్థంగా నిర్వర్తిస్తే అంతటి గుర్తింపు లభిస్తుంది. చివరికి ప్రజలకు కావాల్సింది మాటల నాయకత్వం కాదు..కష్టకాలంలో తమకు అండగా నిలిచే చేతల నాయకత్వం. అదే చంద్రబాబు పాలనా శైలికి అసలైన పరీక్ష. అదే ఆయనకు లభిస్తున్న ప్రశంసలకు ప్రధాన కారణం.

వైసీపీకి మరో ఎదురుదెబ్బ.. టీడీపీలోకి 18 కుటుంబాలు!

●మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరికలు

●పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత గుర్తింపు, గౌరవం కల్పిస్తాం

●రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

కోటబొమ్మాళి (చైతన్యరథం): టెక్కలి నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. కోటబొమ్మాళి మండలం కొత్తపేట గ్రామానికి చెందిన వైకాపా నాయకులు, కార్యకర్తలకు చెందిన 18 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. ఈ మేరకు శనివారం నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమక్షంలో వారంతా తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం, గుర్తింపు, గౌరవం ఉంటాయని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో కృషి చేయాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కొత్తగా చేరిన వారంతా చిత్తశుద్ధితో పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దుక్క సంపచలం, డి.శ్రీను, రాజశేఖర్, డి.ప్రతాప్, జి.రాంబాబు, సి.వేణు, పి.శంభు, బారిక వాడు, రొక్కం రాము, ఎం.శ్రీనివాసరావు, జి.జగదీష్, ఆర్.కంతు, తేజేశ్వరరావు, చల్లా వెంకటరమణ, పి.శ్రీను, బాజ్జి, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కూటమి పాలనలో పల్లెలకు మహర్ధశ : ఎమ్మెల్యే కోండ్రు

రాజాం (చైతన్యరథం): కూటమి పాలనలో పల్లెలకు మహర్ధశ పట్టిందని.. ప్రగతి బాటలో గ్రామాలు సస్యశ్యామలంగా ఉన్నాయని మాజీ మంత్రి, టీడీపీ రాజాం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ అన్నారు. శ్యాంపురం టీడీపీ క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో రాజాం మండలం గడ్డిముడిదాం పంచాయతీ, పీఎస్ఆర్పురం గ్రామానికి చెందిన 30 కుటుంబాలు, రేగిడి మండలం లచ్చరాయపురం (కుమ్మర అగ్రహారం)కు చెందిన 50 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... స్థానిక ఎన్నికల విజయంలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. విజయమే లక్ష్యంగా పార్టీలో చేరినవారు, కార్యకర్తలు కృషిచేయాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనతికాలంలోనే పల్లెలు ప్రగతి బాట పట్టాయన్నారు. కూటమి ప్రభుత్వంలో చేస్తున్న అభివృద్ధి – సంక్షేమానికి ఆకర్షితులై పలువురు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారన్నారు. రాజాం నియోజకవర్గంలో రెండేళ్లలో గ్రామాల రూపురేఖలు పూర్తిగా మార్చామన్నారు. గ్రామీణ ప్రాంతాల మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యం కల్పిస్తున్నామన్నారు, సీసీ, బీటీ రహదారుల నిర్మాణం, తాగునీటి సౌకర్యాలు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, డ్రైనేజీ వ్యవస్థలను మెరుగుపరచి, పల్లెల్లో అభివృద్ధికి కృషిచేసినట్లు పేర్కొన్నారు.

ఏపీకి మరో తుఫాను ముప్పు... నేటి సాయంత్రానికి తుఫానుగా మారే అవకాశం... వెల్లడించిన ఏపీ విపత్తుల శాఖ



అమరావతి (చైతన్యరథం): ఏపీ వైపు మరో తుఫాను దూసుకొస్తోంది. ఆర్నాబ్ నష్టం నుంచి కోలుకోక ముందే మరో తుఫాను పైన తాజా హెచ్చరికలు జారీ అయ్యాయి. ఈ మేరకు ఏపీ విపత్తుల నిర్వహణ శాఖ కీలక సమాచారం వెల్లడించింది. ఆగ్నేయ బంగాళాఖాతం, దానికి ఆనుకుని ఉన్న అండమాన్ సముద్ర ప్రాంతాల్లో అల్పపీడనం రాబోయే ఆరు గంటల్లో వాయుగుండంగా బలపడి నేడు (ఆదివారం) సాయంత్రానికి తుఫానుగా మారే అవకాశం ఉందని పేర్కొంది. దీంతో, పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఏపీని వరుస తుఫాన్లు వెంటాడుతున్నాయి. అండమాన్ లో ఏర్పడిన అల్పపీడనం రానున్న ఆరు గంటల్లో వాయుగుండంగా మారుతుందని ఏపీ విపత్తుల నిర్వహణ శాఖ వెల్లడించింది. ఇది మరింత బలపడి రేపు సాయంత్రానికి తుపానుగా మారే అవకాశం ఉందని పేర్కొంది. సోమవారం సాయంత్రానికి పశ్చిమ మధ్య బంగాళాఖాతం ఆంధ్రప్రదేశ్ తీరం సమీపంలోని చేరుకునే అవకాశం ఉందని అంచనా వేస్తోంది. సోమ, మంగళవారాల్లో సెంట్రల్ ఆంధ్రా, రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని.. కొన్నిచోట్ల భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. తీరం వెంబడి 45-65 కిమీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని చెప్పిన అధికారులు.. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లరాదని సూచించారు. లోతట్టు ప్రాంత ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. విపత్తుల నిర్వహణ శాఖ అంచనాలతో ఈ తుఫాను మధ్య కోస్తాంధ్రలో మచిలీపట్నం – బాపట్ల మధ్య ఇది తీరం దాటే సూచనలు ఉన్నాయి. దీంతో.. కోస్తాంధ్రలో నవంబర్ 1 నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే ఆర్నాబ్ తుఫాను కారణంగా కోనసీమ భారీగా నష్టపోయింది. ఉత్తరాంధ్ర జిల్లాలు వణికిపోయాయి. దాదాపు రూ 4, 600 కోట్ల మేర నష్టం జరిగినట్లు ప్రభుత్వం తాజాగా అంచనా వేసింది. కేంద్రం నుంచి వచ్చిన ప్రత్యేక టీంలు తుఫాను ప్రభావిత జిల్లాల్లో పర్యటిస్తున్నాయి. బాధితులకు ఏపీ ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. కాగా.. ఇప్పుడు వెంటనే మరో తుఫాను కోస్తాంధ్ర పైన ప్రభావం చూపనుంది. దీంతో.. కోస్తాంధ్ర జిల్లాలకు తాజా అలర్ట్ జారీ అయ్యాయి. ఈ నెల 2,3 తేదీల్లో భారీ వర్షాలతో అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

కూటమి అభ్యర్థులను గెలిపించాలి : ఎమ్మెల్యే అదితి గజపతిరాజు

విజయనగరం (చైతన్యరథం): ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే అదితి గజపతిరాజు కోరారు. విజయనగరం మండలం సారిక, కోరుకొండలో ఆమె కూటమి అభ్యర్థుల తరపున ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అభివృద్ధి కోరుకునే ప్రతి ఒక్కరూ కూటమి అభ్యర్థుల పక్షాన ఉండాలన్నారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందని ఆరోపించారు. అనంతరం లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షుడు బిశెట్టి బాబి మాట్లాడుతూ.. జయప్రకాశ్ నారాయణ సూచనలు మేరకు కూటమి అభ్యర్థులకు లోక్‌సత్తా మద్దతు ఇస్తుందని తెలిపారు. ఈ ప్రచారం కూటమి అభ్యర్థులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్.కోట మండలంలో ముమ్మరంగా స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం

●ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, జెడ్పీటీసీ అభ్యర్థి దోకుల సునీత పర్యటన

శృంగవరపుకోట (చైతన్యరథం): ఎస్.కోట మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. శనివారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో కూటమి నాయకులు విస్తృతంగా పర్యటించి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, జెడ్పీటీసీ అభ్యర్థి దోకుల సునీత ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. గ్రామగ్రామాన స్థానిక నాయకులు, కార్యకర్తలు వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి మాట్లాడుతూ... గ్రామాల సమగ్ర అభివృద్ధి స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి బలపరిచిన అభ్యర్థుల గెలుపుతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను, పథకాలను ప్రతి ఇంటికీ వివరించారు. ఎస్.కోట మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు జెడ్పీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న దోకుల సునీతని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. అనంతరం మండలంలోని మూలబొడ్డవర, అమ్మపాలెం, లచ్చన్నదొరపాలెం, కాపుసోంపురం గ్రామాల్లో నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఆయా గ్రామాల ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ, స్థానిక సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ గొంప కృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు దోకుల అచ్చం నాయుడు, PACS చైర్మన్ గొర్రిపోటు సింహాచలం నాయుడు, పార్లమెంట్ అధికార ప్రతినిధి ఇందుకూరు శ్రీనురాజు, స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఏపీ స్థానిక సంస్థల ఎన్నికల వేళ ఎస్ఈసీ కొత్త పోర్టల్

●ఓటు ఎక్కడుంది, పోలింగ్ బూత్ వివరాలతో సహా

●ఆన్‌లైన్‌లో వివరాలు తెలుసుకునే అవకాశం

అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతున్నాయి. కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలు, జెడ్పీటీసీ, ఎంపీటీసీ, పంచాయతీలకు ఎన్నికలు నిర్వహిస్తున్నారు. మున్సిపల్ ఎన్నికలకు నవంబర్ 1న.. జెడ్పీటీసీ, ఎంపీటీసీల ఎన్నికలు నవంబర్ 5న.. పంచాయతీలకు మూడు దశల్లో (నవంబర్ 26, నవంబర్ 29, డిసెంబర్ 2న) పోలింగ్ నిర్వహిస్తున్నట్లు ఎస్ఈసీ ప్రకటించింది. ఈ స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ రోజు చాలామంది ఓటర్లు తమ ఓటు ఏ వార్డు పరిధిలో ఉంది, ఏ పోలింగ్ బూత్‌కు వెళ్లి ఓటు వేయాలో తెలియక ఇబ్బందిపడుతుంటారు. అలా ఇబ్బందిపడే ఓటర్ల కోసం ఆన్‌లైన్‌లో ఓటు ఎక్కడుంది, పోలింగ్ బూత్ ఎక్కడుందో వివరాలను తెలుసుకునేలా ఎన్నికల సంఘం కొత్త పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఓటు వివరాలతో పాటుగా స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన పూర్తి సమాచారం ఈ పోర్టల్ ద్వారా సులభంగా తెలుసుకోవచ్చు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్ https://sec-ems.ap.gov.in/apsec/ ఓపెన్ చేయగానే అక్కడ ఓటర్ పోర్టల్ ఆప్షన్ ఉంటుంది.. దానిపై క్లిక్ చేయగానే ఏడు రకాల సేవలు కనిపిస్తాయి. అక్కడ పేరు, ఐడీ కార్డు నంబరు ద్వారా ఓటుకు సంబంధించిన వివరాలు సెర్చ్ చేయొచ్చు. ఓటర్ కార్డు డౌన్‌లోడ్, పోలింగ్ స్టేషన్ వివరాలు తెలుసుకునేందుకు వేర్వేరుగా ఆప్షన్లు అందుబాటులో ఉన్నాయి. వీటితో పాటుగా స్థానిక సంస్థల రిజర్వేషన్లకు సంబంధించిన వివరాలు, ఎన్నికలకు సంబంధించిన నిబంధనలు, ఓటింగ్ సరళి తెలుసుకునేందుకు ఆప్షన్లు అందుబాటులోకి తీసుకొచ్చారు.

సులభంగా పోలింగ్ స్టేషన్ అడ్రస్, లోకేషన్

ఓటరు ఐడీ కార్డు గుర్తింపు నంబరుతో పోలింగ్ స్టేషన్ అడ్రస్, లొకేషన్ కూడా సులభంగా తెలుసుకోవచ్చు. అంతేకాదు జిల్లావారీగా, మండలంవారీగా, పంచాయతీ వారీగా, వార్డు వారీగా, మున్సిపాలిటీ డివిజన్ల వారీగా ఎంత మంది ఓటర్లు ఉన్నారో చూడొచ్చు. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల వివరాలు, పోలింగ్ సరళి, ఫలితాలను కూడా తెలుసుకునే అవకాశం కల్పించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్ https://sec-ems.ap.gov.in/apsec/ ద్వారా అన్ని వివరాలు తెలుసుకునే అవకాశాన్ని కల్పించారు. అంతేకాదు ఎన్నికల సమయంలో అభ్యర్థులు, పార్టీల నేతలు, కేడర్ [illegible] నిబంధనల్ని కచ్చితంగా పాటించాలి.. లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటారు. పోలింగ్ సమయంలో బయట ప్రాంతాల నుంచి వచ్చిన వారు ఉండకూడదు. ఓటర్లకు నగదు, మద్యం, ఇతర వస్తువులు పంపిణీ చేయకూడదు. అంతేకాదు ఓటు వేసేందుకు వెళ్లేవారు వెంట ఓటర్ ఐడీ కార్డు తీసుకెళ్లాలి.. ఒకవేళ కార్డు లేని పక్షంలో ఓటర్ స్లిప్ కూడా తీసుకెళ్లొచ్చు. ఓటర్ల జాబితాలో పేరు ఉంటే కనుక ఆధార్, పాన్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్‌పోర్ట్, బ్యాంక్ బుక్, పోస్టాఫీస్ బుక్ సహా ఇతర గుర్తింపు కార్డుల్ని తీసుకెళ్లొచ్చు.

విద్యుత్ సరఫరాను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించాలి : ఎంపీ సానా సతీష్‌బాబు

● అధికారులకు రాజ్యసభ్యుడు, ఎంపీ హరీశ్ బాలయోగి సూచన

అమలాపురం (చైతన్యరథం): అర్నబ్ తుఫాన్ కారణంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థను వీలైనంత త్వరగా పునరుద్ధరించాలని రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు, అమలాపురం ఎంపీ హరీశ్ బాలయోగి విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. శనివారం అమలాపురంలో క్షేత్రస్థాయిలో జరుగుతున్న విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులను ఎంపీ హరీశ్ బాలయోగితో కలిసి రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు పరిశీలించారు. దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలు, విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టి, వీలైనంత త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో అదనపు సిబ్బందిని, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి మరమ్మతు పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. తుఫాన్ కారణంగా విద్యుత్ అంతరాయంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం అందుబాటులో ఉండాలని ఎంపీ సానా సతీష్ బాబు సూచించారు. ప్రతి ఇంటికి విద్యుత్ సరఫరా పునరుద్ధరించి, ప్రజల సాధారణ జీవన పరిస్థితులను వీలైనంత త్వరగా మెరుగుపరచడమే లక్ష్యంగా పనిచేయాలని స్పష్టం చేశారు.

ఎంపీటీసీ అభ్యర్థితో కలిసి ఎమ్మెల్యే ముప్పిడి ప్రచారం

కొవ్వూరు (చైతన్యరథం): తాళ్లపూడి మండలం ప్రక్కిలంక గ్రామంలో కూటమి బలపరిచిన తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి శివ దేరా పద్మకి మద్దతుగా నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నవంబర్ 5వ తేదిన జరిగే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థికి సైకిల్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. గ్రామ ప్రజలను అభ్యర్థిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్ట్‌తో జగన్ విశ్వవ్యాప్తంగా జనాగ్రహాన్ని చవిచూశాడు : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట (చైతన్యరథం): జగన్ అరాచకాలు, దుర్మార్గాల నుంచే కూటమి ఏర్పాటైందని, అధికారగర్వంతో నాడు చంద్రబాబు అక్రమ అరెస్ట్ తో జగన్ విశ్వవ్యాప్తంగా జనాగ్రహాన్ని చవిచూశాడని, దాంతో తప్పుచేశానని పశ్చాత్తాపంతో తలపట్టుకునే పరిస్థితి ఆయనకు వచ్చిందని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. జగన్ రాజకీయ కక్ష సాధింపుల్లో భాగంగా జైలుకెళ్లిన చంద్రబాబు, 53 రోజుల నిర్బంధం తర్వాత 2023 అక్టోబర్ 31న విడుదలయ్యారని, అది జరిగి సరిగ్గా నేటికి మూడేళ్లైందని ప్రత్తిపాటి చెప్పారు. ఆనాడు సెప్టెంబర్ 9న చంద్రబాబును నంద్యాలలో అరెస్ట్ చేసినప్పుడు రాష్ట్రంలో మరెక్కడా లేని విధంగా చిలకలూరిపేట టీడీపీ శ్రేణులు నిర్వహించిన ఉద్యమం, చూపిన పోరాట పటిమ చరిత్రలో ఎప్పటికీ నిలిచి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఆనాడు దాదాపు 2 గంటలపాటు జాతీయ రహదారిపై పార్టీ శ్రేణులు లాఠీఛార్జీని సైతం లెక్కచేయకుండా ప్రాణాలకు తెగించి చేసిన ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమం, రాష్ట్రానికే స్ఫూర్తినిచ్చిందన్నారు.

రాజకీయకక్షతోనే అక్రమ అరెస్టు

ఆనాడు అధికార గర్వంతో జగన్.. చంద్రబాబును జైలుకు పంపగలిగాడు గానీ, ప్రజల్లో ఆయనపట్ల ఉన్న నమ్మకాన్ని, విశ్వాసాన్ని బంధించలేకపోయాడని ప్రత్తిపాటి చెప్పారు. రాజకీయకక్షతో జగన్ చేయించిన అక్రమ అరెస్టతో తానే నష్టపోయాడన్నారు. ప్రజా నాయకుడిని అణచివేయాలన్న జగన్ దురాలోచన తనకే బెడిసి కొట్టి, చివరకు ప్రజాగ్రహానికి బలయ్యాడని ప్రత్తిపాటి తెలిపారు. ఆనాడు జనసేన అధినేత పవన్ కల్యాణ్ నేరుగా చంద్రబాబును కలిసి తన మద్ధతు తెలిపి, వైసీపీ ప్రభుత్వ దురాగతాలపై, జగన్ నియంతృత్వ పోకడలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారని ప్రత్తిపాటి తెలిపారు. జగన్ అరాచకాలు, దుర్మార్గాల నుంచే నాడు కూటమి ఏర్పాటైందని, ఆనాడు పడిన బీజం.. నేడు ప్రజాప్రభుత్వాన్ని పరిరక్షించే మహావృక్షంగా మారిందన్నారు. 2024 ఎన్నికల్లో కూటమికి 94 శాతం మెజారిటీ రావడానికి కారణం జగన్ అనుసరించిన నియంతృత్వ పోకడలేనని ప్రత్తిపాటి స్పష్టం చేశారు.

రాజమహేంద్రవరంలో రూ.3.04 కోట్లతో అభివృద్ధి పనులు

●డోర్ టు డోర్ కార్యక్రమంలో అభివృద్ధి పనుల వివరాల వెల్లడించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

రాజమహేంద్రవరం (చైతన్యరథం): నగరంలోని ప్రతి డివిజన్‌లో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. ఇందులో భాగంగా 35వ డివిజన్ అభివృద్ధికి మొత్తం రూ.3.04 కోట్లతో వివిధ పనులు చేపట్టినట్లు వెల్లడించారు. డోర్ టు డోర్ కార్యక్రమంలో భాగంగా శనివారం 35వ డివిజన్‌లో పర్యటించిన ఎమ్మెల్యే వాసు స్థానిక ప్రజలను కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డివిజన్‌లో రూ.304.71 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలతో రూపొందించిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేసి, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 35వ డివిజన్‌లో ఇప్పటికే రూ.90.94 లక్షల విలువైన అభివృద్ధి పనులు పూర్తయ్యాయని, మరో రూ.84 లక్షల పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా రూ.129.77 లక్షల విలువైన పనులు ప్రారంభించినట్లు వెల్లడించారు. ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలను నేరుగా తెలుసుకోవడం, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం, అభివృద్ధి పనుల వివరాలను ప్రజలకు తెలియజేయడమే డోర్ టు డోర్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ స్పష్టం చేశారు.

పొట్టిలంకలో ముంపు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తాం!

●త్వరలోనే డ్రైనేజీ సమస్యకు తెరదించుతాం..

●పొట్టిలంక ప్రచారంలోఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి

కడియం (చైతన్యరథం): కడియం మండలం పొట్టిలంక గ్రామ ప్రజలను ఏళ్లుగా వేధిస్తున్న ముంపు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి హామీ ఇచ్చారు. గ్రామంలో మురుగునీరు, వర్షపు నీరు బయటకు వెళ్లేందుకు సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను త్వరలోనే పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం పొట్టిలంక గ్రామంలో జడ్పీటీసీ అభ్యర్థి రత్నం మహేశ్వరి అయ్యప్ప,ఎంపీపీ అభ్యర్థి బోడపాటి పుణ్యవతి గోపి,ఎంపీటీసీ అభ్యర్థి కామిరెడ్డి వీర వెంకట సత్యనారాయణ (సతీష్)తదితర కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే గోరంట్ల పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన సమస్యలను ప్రస్తావిస్తూ రెండు జిల్లాలకు సరిహద్దు గ్రామంగా ఉన్న పొట్టిలంకలో ముంపు నీరు బయటకు వెళ్లే డ్రైనేజీ వ్యవస్థ సమస్య చాలాకాలంగా ఉందన్నారు. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ఇప్పటికే రెండు జిల్లాల కలెక్టర్లతో చర్చలు జరిపామని, త్వరలోనే పరిష్కార మార్గం లభిస్తుందని తెలిపారు. అలాగే గ్రామ ప్రజల చిరకాల కోరిక అయిన వంతెన నిర్మాణానికి ఇప్పటికే శంకుస్థాపన చేశామని, త్వరలోనే నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో ఇప్పటికే పలు రహదారులను నిర్మించామని పేర్కొన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కూటమి అభ్యర్థుల విజయం అవసరమన్నారు. ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నరేళ్లలో గ్రామాల్లో సీసీ రహదారులు, డ్రైనేజీలు, గ్రామ సచివాలయాలు, విలేజ్ హెల్త్ క్లినిక్‌ల నిర్మాణాలను వేగవంతం చేశామని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని, ప్రధాని మోదీ కేంద్రం నుంచి సహకారం అందిస్తున్నారని అన్నారు.

జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో పార్టీలోకి చేరికలు... ఆహ్వానించిన టీడీపీ ఎమ్మెల్యే

జగ్గంపేట (చైతన్యరథం): జగ్గంపేట మండలం కాండ్రేగుల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రామిశెట్టి చంద్రరావు, యల్లాపు దొరబాబు ఆధ్వర్యంలో వైసీపీకి చెందిన పలువురు నాయకులు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. టీడీపీలోకి చేరిన వారిలో వరుపుల వీరబాబు, వరుపుల నాగరాజు, వరుపుల శేషారావు, వరుపుల సుబ్రహ్మణ్యం, వరుపుల రాంబాబు, వరుపుల రాజు, వరుపుల కొండలరావు, కర్ణాకుల సత్తిబాబు, నాగిరెడ్డి సత్తిబాబు, ఆకుల వెంకటేష్, ద్వారబంధం రాజు, అల్లాడ పాపారావు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ నాయకత్వంలో రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూ టమి అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ వారందరికీ టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలోకి వచ్చిన వారందరికీ సముచిత గౌరవం, ప్రాధాన్యత ఉంటుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జ్ బస్వ చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి : బొడ్డు వెంకటరమణ చౌదరి

రాజానగరం (చైతన్యరథం): సీతానగరం మండలం ఇనుగంటివారిపేట గ్రామంలో జనసేన, తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ కూటమి ఆధ్వర్యంలో గడపగడపకూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, రుడా చైర్మన్, తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాజానగరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి పాల్గొని కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ... రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో స్థానిక సంస్థల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ కూటమి అభ్యర్థి బత్తుల వెంకటలక్ష్మి గాజు గ్లాసు గుర్తుపై పోటీ చేస్తున్న విషయాన్ని ప్రజలకు తెలియజేస్తూ, ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థుల్ని గెలిపించండి.. బందరుని అభివృద్ధి చేసుకుందాం

●మాయ మాటలు చెప్పి మభ్యబెట్టే గొడ్డలి పార్టీకి ఓటుతో బుద్ధి చెప్పాలి

●ప్రజల కోసం, రాష్ట్రం బాగు కోసం నిత్యం ఆలోచించేది కూటమి ప్రభుత్వం మాత్రమే

●పెద్దపట్నం, కానూరు గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం (చైతన్యరథం) : అభివృద్ధి కోరుకునే ప్రతి ఒక్కరూ కూటమికే మద్దతిస్తారని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈ మేరకు మచిలీపట్నం నార్త్ మండలం జెడ్పీటీసీ అభ్యర్థి లంకె ఉషారాణి, కానూరు ఎంపీటీసీ అభ్యర్థి కాకర భవానీ, పార్టీసీనియర్ నాయకులు కొనకళ్ల జగన్నాథరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యన్నారాయణతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజల జనసందోహం మధ్య ఎన్నికల ప్రచారం హోరెత్తించారు. కూటమి అభ్యర్థులకే తమ మద్దతు ఉంటుందని ప్రజలు నీరాజనాలు పలికారు.

మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశాం. ఎల్ నినో కారణంగా ప్రపంచం మొత్తం ఇబ్బందులు పడుతున్నప్పటికీ.. గతంలో చంద్రబాబునాయుడు పట్టిసీమ నిర్మాణంతో నేడు ఈ ప్రాంతం మొత్తాన్ని సస్యశ్యామలం చేశారు. పట్టి సీమ ద్వారా సుమారు 500 టీఎంసీల సాగునీరు ప్రాంతానికి తీసుకొచ్చిన ఘనత చంద్రబాబుది. మంగినపూడి, పెదపట్నం పరిసర ప్రాంతాలన్నింటినీ పర్యాటకంగా అభివృద్ధి చేయబోతున్నాం. గతంలో బీచ్ ఫెస్టివల్ నిర్వహించాం. తాజాగా సాగరతీర మహాగణపతి ఉత్సవాల నిర్వహణతో ఆ ప్రాంతం పర్యాటకంగా అభివృద్ధి చేస్తున్నాం. టెంపుల్ టూరిజం ఏర్పాటు చేస్తాం. ఫలితంగా ఈ ప్రాంత ప్రజలకు ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయి.

బందరు మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించే లక్ష్యంతో ఉత్తర మండలం, దక్షిణ మండలాలుగా విభజించాం. ఉత్తర మండలం జెడ్పీటీసీ అభ్యర్థి లంకె ఉషారాణి, ఎంపీటీసీ అభ్యర్థిగా కాకర్ల భవానీతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గత ఐదు సంవత్సరాలు రాష్ట్రం అభివృద్ధికి దూరమైంది. వైసీపీ దుర్మార్గాలను సహించలేక కూటమిని గెలిపించారు. ప్రజల ఆశలు, ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలో పాలన సాగుతోంది. అభివృద్ధికి పెద్దపీట వేశాం. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, తాగునీటి సదుపాయాలు, డ్రైనేజీల నిర్మాణానికి అధిక ప్రాధాన్యమిచ్చాం. జగన్ రెడ్డి ఐదేళ్లు అధికారంలో ఉండి.. కేంద్రం నిధులు కూడా తీసుకురాలేకపోయారు. కనీసం స్థానిక ఎన్నికలు కూడా నిర్వహించకుండా అభివృద్ధిని దెబ్బతీశారు. కానీ కూటమి అధికారంలోకి రాగానే కేంద్రం నిధులు విస్తృతంగా తీసుకొచ్చాం. వందల కోట్ల కేంద్ర నిధులు తీసుకొచ్చి నియోజకవర్గంలో పనులు చేస్తున్నాం. కానూరు-మోరి గ్రామానికి మధ్య రూ.20 కోట్ల వ్యయంతో వంతెన, రోడ్డు నిర్మాణం చేస్తున్నాం. పోలాటితిప్ప-గరాలదిబ్బ మధ్య గడిమేరు, గుండేరుపై రెండు వంతెనలు నిర్మిస్తున్నాం.

గతంలో సెంటు స్థలం పేరుతో పేదలను దగా చేశారు. కాన నేడు అందరికీ కనీసం 2 సెంట్ల స్థలం ఇచ్చేలా ప్రణాళిక రచిస్తున్నాం. సబ్సిడీ కూడా రూ.2.50 లక్షలు మంజూరు చేయనున్నాం. పెద్దపట్నం గ్రామంలో తాగునీటి కుళాయిల ఏర్పాటుకు చిత్తశుద్ధితో ఉన్నాం. కేంద్రంలో రాష్ట్రంలో ఉమ్మడి ప్రభుత్వం ఉంది. స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపుతో ట్రిపుల్ ఇంజిన్ సర్కారును ఏర్పాటు చేస్తాం. పెద్దపట్నం గ్రామానికి 24 గంటల విద్యుత్ అందించిన ఘనత కూడా కూటమి ప్రభుత్వానిదే.

గొడ్డలి పార్టీ ఐదేళ్ల పాలనలో అరాచకాలు, దాడులు, దౌర్జన్యాలు తప్ప సాధించిందేమీ లేదు. రాష్ట్రంలో స్వేచ్ఛ లేకుండా చేశారు. బందరు మండలంలో అభివృద్ధి జరిగిందంటే అది కేవలం కూటమి ప్రభుత్వ హయాంలో మాత్రమే. అన్ని ప్రాంతాలకు రోడ్డు సదుపాయం కల్పిస్తున్నాం. లంక గ్రామాలకు వంతెనలు ఏర్పాటు చేసి అనుసంధానం పెంచుతాం. బందరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలిపితీరుతాను. ఈ ఎన్నికల సమరంలో ప్రజలే తమ ఓటు ఎవరికో నిర్ణయించుకోవాలని మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు.

చెప్పాం... చేస్తున్నాం! : ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

● కొమ్మమూరు కాలువ హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.68 కోట్ల నిధులు మంజూరుపై హర్షం వ్యక్తం

పొన్నూరు (చైతన్యరథం): కొమ్మమూరు కాలువపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.68 కోట్లకు ప్రభుత్వ అనుమతులు పొందడం చాలా సంతోషాన్నిచ్చిందని, ప్రజలకు మేమిచ్చిన ప్రతిహామీ అమలుకు కట్టుబడి అనునిత్యం పని చేస్తున్నామని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ వ్యాఖ్యానించారు. కొన్ని దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం దక్కినపుడు పడిన కష్టం అంతా మర్చిపోయి మరింత ఉత్సాహంగా పని చేసేందుకు దోహదపడతాయని, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలే కాక ప్రజల ఆకాంక్షలు, అవసరాలకు అనుగుణంగా పొన్నూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తూ వస్తున్నామని అన్నారు. కేవలం ఓట్ల కోసం చేసే రాజకీయాలు చెల్లవ్! ప్రజలకు చిత్త శుద్ధితో సేవ చేయడంలోనే సంతృప్తి ఉంటుందని నమ్మి ఐదు దశాబ్దాలుగా పొన్నూరు ప్రజల ఆశీస్సులతో ముందుకు సాగుతున్నాం. గుంటూరు-చీరాల ప్రధాన రహదారిలో కిలోమీటర్ 15/8 వద్ద కొమ్మమూరు కాలువపై 1865లో నిర్మించిన పాత వంతెన 2017 ఆగస్టులో కొంత భాగం దెబ్బతింది. నూతన వంతెన నిర్మాణానికి 2018లో టీడీపీ ప్రభుత్వం రూ.25 కోట్లతో అనుమతులు మంజూరు చేసింది. అనంతరం Inland Waterways Authority నిబంధనల ప్రకారం అంచనాలు సవరించడంతో నిర్మాణ వ్యయం రూ.46 కోట్లకు చేరింది, డిజైన్ మార్పుల కారణంగా అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి అదనపు నిధుల అవసరం ఏర్పడటంతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా నేడు సవరించిన మొత్తంతో పరిపాలనా అనుమతులు జారీచేసిన కూటమి ప్రభుత్వానికి ఎమ్మెల్యే నరేంద్రకుమార్ ధన్యవాధాలు తెలిపారు. త్వరితగతిన బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తామని నరేంద్ర స్పష్టం చేశారు.

వైసీపీ అక్రమాలపై అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యురాలు గళ్ళా మాధవి పిలుపునిచ్చారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని డివిజన్లలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైన హక్కు అని, డివిజన్లలోని అర్హులైన ప్రతి ఓటరూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా, స్వేచ్ఛగా వినియోగించుకునేలా తగిన చొరవ చూపాలని కార్యకర్తలకు సూచించారు. పోలింగ్ ప్రక్రియ ఎక్కడా ఎలాంటి ఆటంకాలు లేకుండా సజావుగా సాగేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని స్పష్టం చేశారు. ఇదే సమయంలో ఎన్నికల్లో వైసీపీ నేతలు అక్రమాలకు, అవకతవకలకు పాల్పడే ఆస్కారం ఉందని, కాబట్టి పోలింగ్ కేంద్రాల వద్ద నాయకులు, శ్రేణులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ నిఘా ఉంచాలని గళ్ళా మాధవి హెచ్చరించారు.

చంద్రబాబు నాయకత్వంలో విజయవాడ అభివృద్ధికి మహర్దశ

●ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు

విజయవాడ (చైతన్యరథం): నగర సమగ్ర అభివృద్ధే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దార్శనిక నాయకత్వంలో విజయవాడ అభివృద్ధి దిశగా అనేక కీలక ప్రాజెక్టులు చేపట్టామని ప్రభుత్వ విప్, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ... గతంలో విజయవాడ ఎదుర్కొన్న ట్రాఫిక్ సమస్యలు, వరద ముంపు, రవాణా ఇబ్బందులు, మౌలిక సదుపాయాల కొరతను దృష్టిలో పెట్టుకుని నగర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తున్నామని, ఫీచర్ వాల్ నిర్మాణానికి రూ.200 కోట్లు, బౌండరీ వాల్ నిర్మాణానికి రూ.28 కోట్లు, ప్రధాన వాటర్ డ్రైనేజీ పనులకు రూ.500 కోట్లు, ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం అభివృద్ధికి రూ.60కోట్లు, ప్రత్యామ్నాయ రహదారుల నిర్మాణానికి రూ.105 కోట్లు కేటాయించినట్లు వివరించారు. నగర పరిధిలో సుమారు 4 వేల అభివృద్ధి పనుల కోసం రూ.300 కోట్ల నిధులు ప్రణాళిక చేయగా, ప్రాంతీయ రక్షణ చర్యల కోసం తక్షణమే రూ.25 కోట్లు కేటాయించామని తెలిపారు. బౌండరీ వాల్ నిర్మాణాన్ని కేవలం మూడు నెలల్లో పూర్తి చేయడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు.

ప్రత్యామ్నాయ రహదారుల అభివృద్ధి

రవాణా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులతో కనకదుర్గమ్మ ఆలయం సమీపంలో ఫ్లైఓవర్ నిర్మాణం, బెంజ్ సర్కిల్ ఫ్లైఓవర్ ద్వారా ట్రాఫిక్ సమస్యల పరిష్కారం, ప్రత్యామ్నాయ రహదారుల అభివృద్ధి వంటి పనులతో నగరంలో రవాణా వ్యవస్థ మెరుగుపడిందన్నారు. రైల్వే స్టేషన్ల అభివృద్ధి, సబర్బన్ రైలు సదుపాయాలు, రైల్వే క్రాసింగ్ సమస్యల పరిష్కారం వంటి చర్యలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. గన్నవరం, బైపాస్ మార్గాల ద్వారా భారీ వాహనాలు నగరంలోకి ప్రవేశించకుండా రవాణా సౌకర్యాలు కల్పించడం వల్ల ట్రాఫిక్ ఒత్తిడి తగ్గుతుందని, అమరావతి గ్రీన్‌ఫీల్డ్ హైవే, విజయవాడ-మచిలీపట్నం జాతీయ రహదారి అభివృద్ధి ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి దోహదపడతాయని... పరిశ్రమలు - యువతకు ఉద్యోగ అవకాశాలు గన్నవరంలో హెచ్‌సీఎల్ సంస్థ ఏర్పాటుతో సుమారు 5 వేల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని, మల్లవల్లి పారిశ్రామికవాడను పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చేయడం ద్వారా మరిన్ని పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు వస్తాయని చెప్పారు.

ఆధునిక మౌలిక సదుపాయాలు

వరద నివారణ -- ప్రజలకు భరోసా కృష్ణానది వరదల కారణంగా విజయవాడలోని లోతట్టు ప్రాంతాలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు వరద నివారణ పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. కృష్ణా రిటైనింగ్ వాల్ తదితర రక్షణ పనుల ద్వారా నగర ప్రజలకు వరద ముప్పు నుంచి భద్రత కల్పించడమే లక్ష్యమని చెప్పారు. ఇబ్రహీంపట్నం ప్రాంతంలో వరద నీటి మళ్లింపు చర్యలు కూడా చేపడుతున్నామని వివరించారు. కొండ ప్రాంతాలు, నివాస ప్రాంతాల్లోని సుమారు లక్ష మందికి ధ్రువీకరణ పత్రాలు అందించడం, సింగ్‌నగర్ ప్రాంతంలో 25 వేల మందికి వస్త్రాల పంపిణీ వంటి కార్యక్రమాల ద్వారా ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. విజయవాడ అభివృద్ధికి నిరంతర కృషి విజయవాడను కేవలం వాణిజ్య నగరంగానే కాకుండా, మెరుగైన రవాణా వ్యవస్థ, ఆధునిక మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక అభివృద్ధి, పటిష్టమైన వరద నివారణ వ్యవస్థతో కూడిన అభివృద్ధి చెందిన నగరంగా తీర్చిదిద్దడమే మా సంకల్పమని బొండా ఉమామహేశ్వరరావు స్పష్టం చేశారు.

కూటమి అభ్యర్థి వెంకట బాల ప్రసాద్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి

●నూజెండ్ల మండలం ఐనవోలు, కొత్త చెరుకుంపాలెం, కొత్త జడ్డవారిపాలెం

గ్రామాల్లో కూటమి నేతల ఎన్నికల ప్రచారం... పాల్గొన్న ఎమ్మెల్యే చీఫ్ విప్ జీవీ

వినుకొండ (చైతన్యరథం): నియోజకవర్గం, నూజెండ్ల మండలం ఐనవోలు, కొత్త చెరుకుంపాలెం, కొత్త జడ్డవారిపాలెం గ్రామాల్లో కూటమి ప్రభుత్వం తరఫున ఎన్నికల ప్రచారంలో చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. కూటమి బలపరిచిన జడ్పీటీసీ అభ్యర్థి వెంకట బాల ప్రసాద్‌ను 'గాజు గ్లాసు' గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కొత్త చెరుకుంపాలెం గ్రామం మరియు అభ్యర్థులు కొత్త జడ్డవారిపాలెం గ్రామం నుండి పోటీ చేస్తున్న ఎంపీటీసీ అభ్యర్థులను కూడా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కార్యకర్తలు, నాయకులు అందరూ కలిసికట్టుగా శ్రమించి కూటమి అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నాగ శ్రీను రాయల్, నిశంకర్ శ్రీనివాసరావు, కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులను ఆదరించండి

స్థానిక ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పిలుపు

మార్కాపురం (చైతన్యరథం): ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కొనకనమిట్ల మండలంలో కూటమి జడ్పీటీసీ అభ్యర్థి కామసాని రామిరెడ్డి, స్థానిక కూటమి ఎంపీటీసీ అభ్యర్థులను గెలిపించాలని వాగమడుగు, మునగపాడు ఎంపీటీసీల ప్రాదేశికాల పరిధిలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వాగమడుగు గ్రామంలో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల మాట్లాడుతూ వైసీపీ జడ్పీటటీసీ అభ్యర్థి హైదరాబాదు నుంచి దిగుమతి అయ్యాడని అతనికి స్థానిక పరిస్థితులు పట్ల అవగాహన లేదని, స్థానికుడైన మన కూటమి అభ్యర్థి కామసాని రామిరెడ్డిని ఎంపీటీసీ అభ్యర్థులను గెలిపిస్తే ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసేవ చేస్తారని అన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో అరాచకం అన్యాయం రాజ్యమేలాయని ఎంతసేపు బటన్ నొక్కామని వైసీపీ నాయకులు చెప్పుకుంటారని, కానీ ఒక పెన్షన్ 3000 రూపాయలు ఇవ్వడానికి 4, 6 సంవత్సరాలు తీసుకున్న ఘనత వైసీపీ ప్రభుత్వానిదని అన్నారు. అమ్మఒడి పేరుతో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి ఇస్తామని బుటకపు టకపు వాగ్దానం చేసి ఒక్క విద్యార్థికి ఆర్థిక సహాయం పరిమితం చేసిన దుర్మార్గపు ప్రభుత్వమన్నారు. తమ ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు సూపర్‌గా అమలు చేస్తున్నామని ఇప్పటికే పెన్షన్ ను 4000 రూపాయలకు పెంచామని తల్లికి వందనం పేరుతో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమంది విద్యార్థులకు సంవత్సరానికి 13000 రూపాయల ఆర్థిక సహాయం చేస్తున్నామని, అన్నదాత సుఖీభవ పేరుతో రైతులకు సంవత్సరానికి 20వేల రూపాయలు ఎకౌంట్లో జమ చేస్తున్నాము, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని, సంవత్సరానికి కుటుంబానికి మూడు ఉచిత సిలిండర్లు సరఫరా చేస్తున్నామని, అన్న క్యాంటీన్ పేరుతో ఐదు రూపాయలకే నాణ్యమైన భోజనం అందిస్తున్నామని అన్నారు. మార్కాపురం జిల్లా ఇచ్చామని, వెలుగొండ ప్రాజెక్టు సాధించామని, మునుపెన్నడూ లేని విధంగా ఇంటింటికి పైప్ లైన్ తెచ్చామని ఇది చరిత్రరాత్మకమని, గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైన్లు వేస్తున్నామని, హర్టికల్చర్ హబ్ ద్వారా వచ్చే మూడు సంవత్సరాల్లో మన జిల్లాకు 5 వేల కోట్ల రూపాయలు వస్తాయని తద్వారా గ్రామాల్లోని తారు రోడ్లు, కోల్డ్ స్టోరేజ్ లు, పండ్ల మొక్కలు ఇస్తామని తద్వారా రైతులు హార్టికల్చర్ హబ్ ద్వారా కోట్ల రూపాయలు అర్జిస్తారని అన్నారు. ఎప్పుడు లేని విధంగా కొనకనమిట్ల మండలంలో మూడు వేల కోట్ల రూపాయలతో రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నామని, తద్వారా ఈ ప్రాంతంలో నిరుద్యోగులకు రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు. ఎప్పుడు లేనంతగా అభివృద్ధి చేస్తున్న మా కూటమి ప్రభుత్వానికి జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేస్తున్న కామసాని రామిరెడ్డి గారిని, కూటమి ఎంపీటీసీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

జోరుగా ఎన్నికల ప్రచారం

ఉత్సాహంగా పాల్గొన్న కార్యకర్తలు

సుండుపల్లి (చైతన్యరథం): తెలుగుదేశం అభిమానుల సందడి ప్రజల ఆత్మీయ ఆదరణ మధ్య కురవపల్లి,పెద్దపల్లి, తొగురుపల్లి(హరిజనవాడ)కందలవాండ్ల పల్లి, ముడంపాడు కస్పా,తిమ్మారెడ్డి పల్లి(హరిజనవాడ)లలో ఎన్నికల ప్రచారాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. సుండుపల్లి జడ్పీటీసీ అభ్యర్థి బుక్కే మంగె నాయక్, ముడుంపాడు ఎంపీటీసీ అభ్యర్థి బుక్కే సురేష్ నాయక్ విజయమే లక్ష్యంగా జరుగుతున్న ప్రచారానికి ప్రజాదరణ లభిస్తోంది. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎన్నారై యువనాయకులు సుగవాసి యువసేన అధ్యక్షుడు కంచన రెడ్డిశేఖర్, చెన్నం శెట్టి చిన్న సిద్ధయ్య, పసుపులేటి కృష్ణయ్య, శ్రీనివాసులు, కురవపల్లి బూత్ ఇంచార్జ్ సుబ్బయ్య, జనసేన సీనియర్ నాయకులు మచ్చా లక్ష్మీనారాయణ, ఫయాజ్,మున్నా,అశోక్, ధనశేఖర్, షేక్ బారేషా, శ్రీనివాస్ రాజు, రంగా రెడ్డి, మందా సంజీవ, గుణవర్ధన్, చలపతి, రామస్వామి, సిద్ధులు, రెడ్డయ్య శ్రీనాథ్, ఈశ్వరయ్య, దర్బార్ భాషా, పులి, హనుమాన్ నాయక్, బాబు నాయక్ కలిశెట్టి రామస్వామి,నాగయ్య,అశోక్ నాయక్ షేక్ ఖాదర్ వల్లీ, గౌస్, అన్నా నాయక్, కంచన సభాపతి కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నగొట్టిగల్లు టీడీపీలోకి భారీగా వైసీపీ శ్రేణుల చేరికలు

చిన్నగొట్టిగల్లు (చైతన్యరథం): చిన్నగొట్టిగల్లు మండలం సగిరాళ్ల చెరువు గ్రామంలోని హరిజనవాడకు చెందిన పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు శనివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని నాయకత్వంలో, చిన్నగొట్టిగల్లు మండల ఎంపీటీసీ అభ్యర్థి రాణెమ్మ కుమారుడు, ఎన్నారై టీడీపీ నేత ఉదయ్ ప్రకాష్‌తో పాటు క్లస్టర్ ఇన్‌చార్జి కుమార్, ఎర్రయ్య నాయుడు, షేక్ చోటాబాయ్, రామచంద్ర ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. సీఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పరిపాలనా సంస్కరణలు, ప్రజా సంక్షేమ పథకాలు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాయకత్వం, నియోజకవర్గ అభివృద్ధి పట్ల ఆయన చూపుతున్న శ్రద్ధ తమను ఆకర్షించాయని పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలు తెలిపారు. ఈ సందర్భంగా ఉదయ్ ప్రకాష్ మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, అన్ని వర్గాల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఎమ్మెల్యే పులివర్తి నాని నాయకత్వంలో గ్రామస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. కులమతాలకు అతీతంగా అందరినీ కలుపుకొని, గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొంటూ, నూతనంగా తెలుగుదేశం పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలందరికీ హృదయపూర్వక స్వాగతం పలికి, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

కూటమితోనే స్థానిక సంస్థల అభివృద్ధి

యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్

తిరుపతి (చైతన్యరథం): తిరుపతి నగర అభివృద్ధి, భవిష్యత్ ప్రణాళికలను దృష్టిలో ఉంచుకుని స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్ విజ్ఞప్తి చేశారు. శనివారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ వర్గాల మద్దతు టీడీపీ, ఎన్డీఏ కూటమికే ఉందని పేర్కొన్నారు. తిరుపతి మేయర్ అభ్యర్థి జేబీ శ్రీనివాస్‌తో పాటు కూటమి కార్పొరేటర్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. తిరుపతి నగర అభివృద్ధిలో ఎన్టీ రామారావు, నారా చంద్రబాబు నాయుడు పాత్ర కీలకమని అన్నారు. సిమ్స్ ఆసుపత్రి, మహిళా ప్రాంగణం, మహిళా విశ్వవిద్యాలయం వంటి సంస్థలు, తిరుమల, తిరుపతి అభివృద్ధి కార్యక్రమాలను ప్రస్తావించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాలను ఆయన ప్రస్తావించారు. తిరుపతి నగరంలో మౌలిక వసతులు, భక్తులకు అవసరమైన సౌకర్యాలు మరింత మెరుగుపడాలంటే కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. గత ఎన్నికల సమయంలో తిరుమల పింక్ డైమండ్ అంశాన్ని రాజకీయంగా ప్రస్తావించారని, ఆ తర్వాత దానిపై చర్చ జరగలేదని విమర్శించారు.

పల్లె ప్రగతి కోసం కూటమికి ఓటెయ్యాలి

స్థానిక ఎన్నికల ప్రచారంలూ టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ ఎం ఉమేష్ రావు పిలుపు

తొట్టంబేడు (చైతన్యరథం): గత వైసిపి ప్రభుత్వ పాలనాకాలంలో జగన్ రెడ్డి నిర్లక్ష్యం కారణంగా మరుగున పడిన గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలను మళ్ళీ ప్రారంభించి పల్లెలను ప్రగతి పథంలో నడిపించడానికి సైకిల్ గుర్తుకు ఓట్లేయమని తొట్టంబేడు మండల ఓటర్లను తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ ఉమేష్ రావు విజ్ఞప్తి చేశారు. తొట్టంబేడు మండలం, జెడ్పీటీసీ స్థానానికి ఎన్డీయే కూటమి బలపరచిన అభ్యర్థిగా పోటీ చేస్తున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, తొట్టంబేడు మండల అధ్యక్షుడు రావిళ్ళ మునిరాజా నాయుడికి మద్దతుగా నిలిచి, తమ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై ముద్రించి అఖండ విజయాన్ని చేకూర్చమని తొట్టంబేడు యంపిటీసీ సెగ్మెంట్, బీడీ కాలనీ లోని ఓటర్లను కలిసి విజ్ఞప్తి చేశారు. ఒకవైపు సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూనే, అభివృద్ధికి కార్యక్రమాలను కూడా సమాంతరంగా చేపడుతున్న ఎన్డీయే కూటమి ప్రభుత్వ పాలనలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పల్లెలు అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్నాయని, దానిలో భాగంగానే సీఎం చంద్రబాబు డీసీయం పవన్ కళ్యాణ్ పల్లె పండుగ 3.0 ద్వారా సుమారు పదకొండు వేల ఎనభై ఐదు కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారన్నారు. దీనితో ఏపీ పల్లెలను స్వర్ణ పంచాయతీలుగా తీర్చిదిద్దడానికి నిబద్ధతతో పనిచేస్తున్నారని కొనియాడారు. ప్రజావసరాల ప్రాధాన్యతను గుర్తించి పల్లె పండుగ 3.0 ద్వారా కూటమి ప్రభుత్వం ద్వారా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారని తెలిపారు. గ్రామీణుల రోడ్డు కష్టాలకు శాశ్వత పరిష్కారానికి తగిన విధంగా చర్యలు చేపట్టిన సియం చంద్రబాబు డిప్యూటీ సియం పవన్ కళ్యాణ్ దార్శనిక పాలనలో మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. సుమారు రూ.2,700 కోట్లతో 6,000 కి.మీల అంతర్గత రహదారులు వేస్తుండటం, పల్లెల్లో రవాణా సౌకర్యాలను మెరుగుపరచడం కోసం మరో రూ.1,750 కోట్లతో 2,500 కి.మీల బీటీ రోడ్లు నిర్మిస్తున్న ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి ప్రజలు తమ ఆశీస్సులు మెండుగా అందించాలని విజ్ఞప్తి చేశారు. గత పాలకులు అశ్రద్ధ చేయడం ద్వారా ఉన్న వాటికి నిర్వహణ లేక, కొత్తవి రాక ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని కనీస సౌకర్యాలు లేక ఇబ్బంది పడిన పల్లెల్లో సమూలంగా మార్పు తెస్తూ పల్లె పండుగ 3.0 కార్యక్రమాన్ని ఎన్డీయే కూటమి ప్రభుత్వం చేపట్టడం ద్వారా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. పరిశుభ్రమైన స్వచ్ఛమైన గ్రామాలు, సౌకర్యవంతమైన అత్యాధునిక రహదారులు, పాడి రైతులకు అవసరమైన అండ, పచ్చని ఉద్యాన తోటల పెంపకం వంటి అనేక కార్యక్రమాల సమగ్ర గ్రామీణ అభివృద్ధి కార్యక్రమం అయిన పల్లె పండుగ 3.0 ద్వారా మన శ్రీకాళహస్తి నియోజకవర్గంలో కూడా స్థానిక ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కూడా తీసుకుంటున్న ప్రగతి అడుగులతో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పల్లెల ముఖచిత్రంలో మార్పు కనిపించనుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎం సుబ్బయ్య, బీసీ విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం. ఉమేష్ రావు, తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, తొట్టంబేడు ఎంపీటీసీ సెగ్మెంట్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి చిల్లకూరు ఆనందమ్మ, శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ ఛైర్మన్ డీవీ నారాయణ, తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి చిల్లకూరు మణి, తిరుపతి పార్లమెంటు నాయకులు మునిరాజా యాదవ్, సయ్యద్ చాంద్ బాషా, గాజుల భగత్, గగన్ యాదవ్, వెంకటేశ్వర్లు, చందు, ముని, శివ, భువన కుమార్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

ఆ ఉన్మాదిని వదిలే ప్రసక్తే లేదు

రాప్తాడు ఘటనలో గాయపడిన విద్యార్థినులను ఫోన్లో పరామర్శించిన సీఎం చంద్రబాబు, తల్లిదండ్రులను ఓదార్చిన సునీత, మెరుగైన చికిత్స అందించాలని ఆదేశం

రాప్తాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థినిపై జరిగిన అమానుష దాడి తనను ఎంతో కలచి వేసిందని.. ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఈ ఘటనపై సమాచారం తెలిసిన వెంటనే ఆసుపత్రికి చేరుకున్న ఆమె, చికిత్స పొందుతున్న గోపికను చూశారు. అలాగే ఈ దాడిలో గాయపడిన మరో విద్యార్థిని, షాక్ గురైన మరో విద్యార్థిని పరామర్శించారు. గోపిక ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో మాట్లాడారు. అనంతరం కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోన్లో వారిని పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ పాఠశాలలో ఇలాంటి సంఘటన జరగడం.. అందునా అంత దారుణంగా దాడి చేయడం కలిచి వేసిందన్నారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ తీవ్రంగా స్పందించారన్నారు. ముగ్గురు నేతలూ నేరుగా ఫోన్ చేసి ఘటనకు సంబంధించిన వివరాలను ఆరా తీశారని.. తీవ్ర ఆవేదనకు గురైన తల్లిదండ్రులతో ఫోన్ లో మాట్లాడారన్నారు. ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని గట్టి భరోసా ఇచ్చారు. నిందితుడు ఎంతటి వాడైనా సరే, చట్టం ముందు కఠినంగా శిక్షిస్తామని, ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టే ప్రసక్తి లేదన్నారు. ఈ విషయంలో ప్రభుత్వ యాక్షన్ అత్యంత వేగంగా, కఠినంగా ఉంటుందని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండటానికి ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని ఆదేశించారు. విద్యార్థుల రక్షణ కోసం ఇకపై ప్రతి పాఠశాల ప్రాంగణంలో భద్రతా నియమాలను కఠినతరం చేస్తామని స్పష్టం చేశారు. ఈ క్లిష్ట సమయంలో బాధిత కుటుంబానికి మెరుగైన వైద్యంతో పాటు, ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని రకాల సహాయ సహకారాలను త్వరితగతిన అందిస్తామన్నారు. నియోజకవర్గంలో మహిళలు, బాలికల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని ఎమ్మెల్యే సునీత తెలిపారు..

ఆపదలో పేదలకు అండగా కూటమి ప్రభుత్వం

135 మందికి రూ.51.24 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ
పాల్గొన్న టీడీపీ ఇంచార్జి ఎన్‌రాఘవేంద్ర రెడ్డి

మంత్రాలయం (చైతన్యరథం): టీడీపీ కార్యాలయంలో 20వ విడత ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంత్రాలయం టీడీపీ ఇంచార్జి ఎన్‌రాఘవేంద్ర రెడ్డి నియోజకవర్గంలోని 135 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.51,24,316 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. మంత్రాలయం మండలంలో 31 మందికి రూ.14,60,006 లక్షల రూపాయలు, కోసిగి మండలం: 51 మందికి రూ.15,36,369 లక్షల రూపాయలు, కౌతాళం మండలం: 30 మందికి రూ.10,98,303 లక్షల రూపాయలు. పెద్దకడుబూరు మండలం: 23 మందికి రూ.10,29,638 లక్షల రూపాయలుల(ఇప్పటివరకు 20 విడతల్లో మొత్తం 706 మంది లబ్ధిదారులకు రూ.3,47,82,664 కోట్ల రూపాయల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ జరిగిందని రాఘవేంద్ర రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, మంత్రి నారా లోకేష్ బాబు చొరవతో సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేస్తామని తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా అనారోగ్యం, ఆపదలతో ఇబ్బందులు పడుతున్న పేద ప్రజలకు అండగా నిలుస్తూ, వారికి ప్రభుత్వం అందించే సహాయాన్ని చేరువ చేసేందుకు తన వంతు కృషి కొనసాగిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల కూటమి నాయకులు, మండలాల అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జిలు గ్రామ అధ్యక్షులు, యూనిట్, బూత్ ఇన్చార్జులు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమాభివృద్ధి కోసం కూటమికి ఓటెయ్యండి : ఎంపీ బీకే, ఎమ్మెల్యే పరిటాల పిలుపు

కనగానపల్లి (చైతన్యరథం): అభివృద్ధి, సంక్షేమం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, వ్యవసాయ ప్రగతి లక్ష్యంగా రెండున్నరేళ్ల కూటమి పాలన సాగిందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. కనగానపల్లి మండలంలో ఎమ్మెల్యే సునీతతో పాటు టీడీపీ నాయకులు, భారీ సంఖ్యలో తరలివచ్చిన కార్యకర్తలతో కలిసి గ్రామాల్లో పర్యటించారు. కనగానపల్లి మండల జడ్పీటీసీ అభ్యర్థి సాకే పోతలయ్య, మామిళ్లపల్లి ఎంపీటీసీ అభ్యర్థి బట్టా అనిత, దాదులూరు ఎంపీటీసీ అభ్యర్థి తలారి శ్రావణి, తూముచర్ల ఎంపీటీసీ అభ్యర్థి యాతం పోతలయ్యలను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఆమె ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఆత్మకూరు మండలం సనప గ్రామంలో కూడా సునీత ప్రచారం సాగింది. ఆత్మకూరు జడ్పీటీసీ అభ్యర్థి బండి భారతి, స్థానిక ఎంపీటీసీ అభ్యర్థి పోతలయ్యకు మద్దతుగా హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి ప్రచారం నిర్వహిస్తుండగా ఆయనతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. ఎంపీ, ఎమ్మెల్యే ఇద్దరూ కలిసి కూటమి అభ్యర్థుల గెలుపు కోసం రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ కనగానపల్లి మండలంలో గత రెండేళ్లలో జరిగిన రూ.80 కోట్లకు పైగా అభివృద్ధి పనులను వివరించారు. మండలంలో రూ. 32 కోట్లతో సిసి, తారు రోడ్లు, రూ. 80 లక్షలతో 3 హెల్త్ క్లినిక్‌లు, రూ. 2.60 కోట్లతో కేజీబీవీ జూనియర్ కాలేజీ అప్‌గ్రేడేషన్, తాగునీటి జూబ్లో పథకం నిర్వహణకు రూ. 1.20 కోట్లు వెచ్చించామన్నారు. ముఖ్యంగా దాదులూరులో రూ. 10 కోట్లతో నూతన ఇండస్ట్రియల్ పార్క్, ముత్తవకుంట్ల సబ్‌స్టేషన్ కోసం రూ. 3.30 కోట్లు, కనకదాస కళ్యాణమండపానికి రూ. 60 లక్షలు, రెడ్డివారికుంట చెరువు మరమ్మతులకు రూ. 90 లక్షలు కేటాయించి పనులు పూర్తి చేశామని చెప్పారు. కూటమి ప్రభుత్వం చేసిన ఈ రికార్డు స్థాయి ప్రగతిని చూసి ఓటేయాలని, గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన వైసీపీకి ఈ స్థానిక ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో ప్రజలంతా కలిసి గెట్టి బుద్ధి చెప్పాలని పరిటాల సునీత, ఎంపీ పార్థసారథి పిలుపునిచ్చారు. అంతేకాకుండా అభివృద్ధి సంక్షేమం విషయంలో కక్షలు కార్పణ్యాలకు వెళ్లకుండా అన్ని పార్టీల నాయకులు కలిసి రావాలని, మన గ్రామాలను అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. గ్రామంలో శిథిలావస్థకు చేరుకున్న చావడి భవనానికి నిధులు కేటాయించి నూతన భవనాన్ని నిర్మిస్తామని హామీ ఇచ్చారు.



రాప్తాడులో గాయపడిన విద్యార్థినిని అనంతపురం గవర్నమెంట్ హాస్పిటల్‌లో పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను ఆదేశించిన హిందూపురం పార్లమెంట్ సభ్యుడు బీకే పార్థసారథి తదితరులు

కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించండి

గోరంట్ల మండలం ఎన్నికల ప్రచారంలో మంత్రి సవిత పిలుపు

గోరంట్ల (చైతన్యరథం): అభివృద్ధిని చూసి ఓటు వేయాలని, అభివృద్ధిని అడ్డుకుంటున్న వైసీపీకి ఓటుతో బుద్ధి చెప్పాలని బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి సవిత ప్రజలకు పిలుపునిచ్చారు. గోరంట్ల మండలంలో కూటమి అభ్యర్థులకు మద్దతుగా మంత్రి సవిత విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ భాగస్వామ్యంతో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలు, ఇతర సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తున్నాయని వివరించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతోందన్నారు. గోరంట్ల మండలంలోని మారుమూల గ్రామాలకు సైతం రహదారి సదుపాయం కల్పిస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ప్రజలు కూటమి అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసేందుకు అవకాశం కల్పించాలని కోరారు. పెనుకొండ నియోజకవర్గానికి కొంతమంది వలస పక్షులు ఇక్కడికి వచ్చి ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని, వారి మాటలను పట్టించుకోవాల్సిన అవసరం లేదని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధిని వైసీపీ నాయకులు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని, అలాంటి వారికి ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. పెనుకొండ నియోజకవర్గంలో పారిశ్రామికంగా గోరంట్ల ప్రాంతం అభివృద్ధి చెందుతోందని, మరిన్ని పరిశ్రమలు ఈ ప్రాంతానికి రానున్నాయని తెలిపారు. పరిశ్రమల రాకతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరిగి ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని చెప్పారు. నియోజకవర్గంలోని ప్రతి పంచాయతీ నుంచి సుమారు 50 మందికి కియాలో ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగాలంటే కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ ఎన్నికల్లో గోరంట్ల జడ్పీటీసీ జనసేన అభ్యర్థి సునేత్ర యాదవ్‌కు గ్లాసు గుర్తుపై ఓటు వేయాలని, అలాగే మందలపల్లి ఎంపీటీసీ అభ్యర్థి సావిత్రమ్మ కన్నారెడ్డి, పుట్టగుండ్లపల్లి ఎంపీటీసీ అభ్యర్థి శారదాబాయి, నార్శింపల్లి ఎంపీటీసీ అభ్యర్థి నాగభూషణ, బూదిలి ఎంపీటీసీ అభ్యర్థి శ్రావణి, రెడ్డిచెరువుపల్లి ఎంపీటీసీ అభ్యర్థి నిడిమామిడప్పలకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని మంత్రి సవిత ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జనసేన జడ్పీటీసీ అభ్యర్థి, కూటమి ఎంపీటీసీ అభ్యర్థులు, మండల కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

యాన్బూలో తెలుగు వారి ఆత్మీయ కలయిక

ఆనందోత్సాహాలతో దసరా, బతుకమ్మ వేడుకలు

యాన్బూ (సౌదీ అరేబియా): ఒకరిద్దరు చేసుకుంటే వ్యక్తిగత విందు... అందరూ కలిసి చేసుకుంటే పండుగ... మాతృభూమికి దూరంగా అరబ్బునాట అందరూ కలిసి ఆనందోత్సాహంతో చేసుకునే పండుగ ఒక మధుర అనుభూతి. సౌదీ అరేబియాలోని మదీన రాష్ట్రంలోని యాన్బూ నగరంలో తెలుగు ప్రవాసీయులు అనేక మంది ఉన్నారు. వీరిలో అనేక మంది దసరా, బతుకమ్మ వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఏడేళ్ల మేధాంశ్ సంపత్‌రావు పుట్టింది గుజరాత్‌లో పెరుగుతోంది సౌదీ అరేబియాలో. అతని తండ్రి వేణు కూడా గుజరాత్‌లో పుట్టి పెరిగాడు కానీ వారి తాత మూలాలు విశాఖపట్టణంలో ఉన్నాయి. తరాలు మారినా తెలుగును మరిచిపోలేదు, తెలుగు పండుగలను మరిచిపోలేదు. ఈ తరహాలో అనేక మంది కుటుంబ సమేతంగా వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొని పండుగ ఆనందాన్ని రెట్టింపు చేశారు.

యాన్బూ తరహా ప్రాంతంలో కూడా తెలుగు పండుగలు ఈ రకమైన వైభవంగా జరుగుతాయని ఊహించలేదని కొద్ది కాలం క్రితం ఇక్కడకు వచ్చిన నిజామాబాద్‌కు చెందిన సంజయ్, విశాఖపట్టణానికి చెందిన సతీష్ వ్యాఖ్యానించారు. యాన్బూలోని తెలుగు ప్రవాసీ ప్రముఖులు కాశీరాజ్ కమ్మరి, రషీద్ ఖాన్, టాటా మాటూరి, రవి, ప్రకాష్, వేణు, రాము, విజయ్, అవినాష్, ప్రభాకర్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగిన వేడుకల్లో స్త్రీ శక్తి పరమార్థంగా జరిగిన అమ్మవార్ల ప్రదర్శన ఆకట్టుకుంది. దీనిని చిన్నారులు తనిష్క, మహిత కావేష్, ఉన్ని మాన్వి, రుత్వీక, రమీజ్, లక్షిత, స్ఫూర్తి, జస్విత కృతి ప్రదర్శించగా కవిత కమ్మరి దర్శకత్వం వహించారు. బతుకమ్మలను సంప్రదాయ ఆటపాటలతో నిర్వహించి నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా సౌదీలోని ప్రముఖ తెలుగు గాయకులు అంజద్, గోపి మధురమైన పాటలతో సభికులను అలరించారు.

ఐయోవాలో 'కళా ఉత్సవ్'

శాస్త్రీయ, జానపద నృత్యాలతో ఉట్టిపడిన భారతీయ సంస్కృతి

ఐయోవా (అమెరికా): ఐయోవాలోని ఇండో-అమెరికన్ అసోసియేషన్, భారత కాన్సులేట్ జనరల్ సహకారంతో ఐయోవాలోని ఇండియా హెరిటేజ్ కల్చరల్ సెంటర్‌లో 'కళా ఉత్సవ్-2026' వైభవంగా సాగింది. కళాకారుల శాస్త్రీయ, జానపద నృత్యాలతో భారతీయత ఉట్టిపడింది. వాద్య, సంగీత ప్రదర్శనలు కూడా ఆకట్టుకున్నాయి. భారతదేశ గొప్ప వారసత్వాన్ని గుర్తుచేసేలా కళాకారులు ఎంతో ఉత్సాహంగా ఈ ప్రదర్శనలిచ్చారు. కాన్సుల్ జనరల్ ఆనంద్ ప్రకాష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన భారత్, యూఎస్ మధ్య వున్న శాశ్వతమైన సాంస్కృతిక సంబంధాలను బలోపేతం చేయడంలో ప్రవాస భారతీయుల పాత్రను ప్రముఖంగా ప్రస్తావించారు. ఎన్నికైన అధికారులు, సమాజ సభ్యులు హాజరయ్యారు. భారతదేశ వైవిధ్యం, సంప్రదాయాల మేళవింపుగా ఈ ఉత్సాహభరితమైన వేడుకను వారంతా ఆస్వాదించారు.

తెలుగు సారస్వత సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో

7న దీపావళి వేడుకలు

న్యూయార్క్: తెలుగు సారస్వత సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో దీపావళి వేడుకలు నిర్వహించేందుకు రెడీ అయ్యారు. ఇందులో భాగంగా సింగర్ సమీరా భరద్వాజ్ టీమ్ ఆధ్వర్యంలో లైవ్ కాన్సెర్ట్ ఏర్పాటు చేశారు. నవంబరు 7వ తేదీన "ది హిందూ టెంపుల్ సొసైటీ ఆఫ్ నార్త్ అమెరికా 143-09, హోలి ఎవెన్యూ, ఫ్లషింగ్, న్యూయార్క్ 11355 వేదికగా ఈ ప్రోగ్రాం జరగనుంది. సమీరా భరద్వాజ్, జుబల్, అక్షయ్, కార్తిక్ మల్యాల, షరన్, జయకార్ ఈ కాన్సెర్ట్‌లో వున్నారు. 7వ తేదీ సాయంత్రం 3 గంటల నుంచి ప్రెసిడెంట్ సుమంత్ రామిసెట్టి ఆధ్వర్యంలో సంబరాలు జరుగుతాయి. వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ సనిగేపల్లి, సెక్రెటరీ లావణ్య అట్లూరి, సునీల్ చల్లగుల్ల సహకారం అందిస్తున్నారు.

'భారత్ రైజింగ్: ఇన్ ది మోదీ ఎరా'

న్యూజెర్సీలో పుస్తకావిష్కరణకు ఏర్పాట్లు



న్యూజెర్సీ: ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో భారత్ సాధించిన ప్రగతిపై భారతీయ జనతా పార్టీ ఏపీ మీడియా ఇన్చార్జి డాక్టర్ దిలీప్ కిలారు 'భారత్ రైజింగ్: ఇన్ ది మోదీ ఎరా' పేరిట పుస్తకాన్ని రచించారు. దీనిని ఘనంగా ఆవిష్కరించేందుకు న్యూజెర్సీలో ఏర్పాట్లు చేస్తున్నారు. మన్రో టౌన్‌షిప్‌లోని ఫోర్స్ గేట్ కంట్రీ క్లబ్ వేదికగా నవంబరు (ఆదివారం) సాయంత్రం 4.30 గంటలకు సభ జరగనుంది. ఈ కార్యక్రమానికి ఎన్నారై ప్రముఖులతో పాటు పలువురు మేధావులు, కమ్యూనిటీ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారు. పుస్తకావిష్కరణతో పాటు ప్రముఖుల ప్రసంగాలు, రచయితతో ముఖాముఖి, భారతదేశ అభివృద్ధి ప్రయాణంపై ప్రత్యేకంగా చర్చా గోష్ఠి నిర్వహించనున్నారు.

గ్రేటర్ చికాగో హిందూ ఆలయంలో

దీపావళి ప్రత్యేక కార్యక్రమాలివే

చికాగో: గ్రేటర్ చికాగో హిందూ ఆలయంలో నవంబరు 8వ తేదీన దీపావళి వేడుకలను కన్నుల పండువగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలివే...

- ఉదయం 9 గంటలకు శ్రీరామ సుప్రభాతం, ఆరాధన.
- ఉదయం 10 గంటలకు శ్రీమహాలక్ష్మి మూలమూర్తికి అభిషేకం.
- సాయంత్రం 6 గంటలకు శ్రీ మహాలక్ష్మి ఊంజల్ సేవతో పాటు సహస్రనామ కుంకుమార్చన, స్వర్ణ పుష్పార్చన, అష్టలక్ష్మీ స్తోత్ర పారాయణం, దీపోత్సం, హారతి, ప్రసాద వితరణ
- మధ్యాహ్నం 12 నుంచి రాత్రి 8 గంటల వరకు దీపావళి బజార్ అందు బాటులో వుంటుంది. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 6 గంటల వరకు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. సాయంత్రం 6.30 నుంచి రాత్రి 8 గంటల వరకు బాణసంచా కాల్చనున్నారు.
- అన్ని ఈవెంట్లకు స్పాన్సర్‌షిప్: $101, అభిషేకం: $51, కుంకుమార్చన: $21, స్వర్ణ పుష్పార్చన: $21. ఈ వేడుకలకు సంబంధించి మరిన్ని వివరాలు లేదా సందేహాల కోసం భక్తులు HTGC ఫ్రంట్ డెస్క్‌ను 630-972-0300 నెంబరు ద్వారా సంప్రదించవచ్చు.

ఘనంగా 'జాతీయ ఐక్యతా దివస్'

భారత ఉక్కు మనిషి వల్లభాయి పటేల్‌కు అఖండ నీరాజనాలు

భారత ఉక్కు మనిషి, దేశ తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ 151వ జయంతి సందర్భంగా శనివారం దేశవ్యాప్తంగా 'జాతీయ ఐక్యతా దివస్' ఘనంగా జరుపుకుంటున్నారు. రాజధాని ఢిల్లీతో పాటు దేశవ్యాప్తంగా పలువురు నాయకులు పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఢిల్లీలో ఏర్పాటు చేసిన స్మారక కార్యక్రమంలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ పటేల్‌కు పుష్పాంజలి ఘటించారు. ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ తరంజిత్ సింగ్ సంధూ, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా తదితరులు పాల్గొని పటేల్ చేసిన సేవలను స్మరించుకున్నారు. మహారాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కూడా పటేల్ జయంతి సందర్భంగా ప్రత్యేక నివాళులర్పించారు. ప్రధాని మోదీ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ.. సర్దార్ పటేల్‌ను 'అఖండ భారత్ శిల్పి' అని కొనియాడారు. బలమైన, సమర్థవంతమైన, స్వయంసమృద్ధి కలిగిన భారతదేశ నిర్మాణానికి పటేల్ తన జీవితాన్ని అంకితం చేశారని, ఆయన త్యాగం వికసిత భారత్ నిర్మాణానికి ప్రేరణ అని పేర్కొన్నారు. సర్దార్ పటేల్ ఆధునిక భారతదేశానికి పునాది వేసిన శిల్పి అని కొనియాడారు. సంస్థానాలను విలీనం చేసి దేశాన్ని ఒక్కటిగా నిర్మించడంలో ఆయన చూపిన ధైర్యం, సుదూర ఆలోచన చరిత్రాత్మకమైనవని పేర్కొన్నారు. ఆల్ ఇండియా సర్వీసెస్ ను ఏర్పాటు చేసి దేశ పాలనా వ్యవస్థకు బలమైన ఆధారాన్ని అందించారని, ఖేడా, బార్డోలీ సత్యాగ్రహాల ద్వారా రైతుల హక్కుల కోసం పోరాడారని అమిత్ షా గుర్తుచేశారు.

కోట్లాది మంది హిందువుల పేర్లు గల్లంతు

ఎస్ఐఆర్‌పై యోగి సంచలన ఆరోపణలు

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సర్ ప్రక్రియ తర్వాత ఓటర్ల జాబితా నుంచి కోట్లాది మంది హిందువుల పేర్లు గల్లంతయ్యాయని ఆయన ఆరోపించారు. సుమారు 1.27 కోట్ల మంది హిందువులను ఓటర్ల జాబితా నుంచి తొలగించారని పేర్కొన్నారు. అర్హులైన ఓటర్లందరినీ తిరిగి జాబితాలో చేర్చాల్సిన అవసరం ఉందని సీఎం నొక్కిచెప్పారు. ఈరోజు (శుక్రవారం) బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో యోగి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్ ప్రక్రియ, హిందువుల ఓట్ల తొలగింపుపై కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి యోగి మాట్లాడుతూ.. సర్ ప్రక్రియపై అప్రమత్తంగా ఉండాలని పార్టీ శ్రేణులను హెచ్చరించారు. ప్రస్తుతం యూపీలో సుమారు 13 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని, అయితే వాస్తవానికి ఆ సంఖ్య 16 కోట్లకు పైగా ఉండాలని సీఎం యోగి చెప్పారు. పంచాయతీ ఓటర్ల జాబితాలో పేర్లున్న 66 లక్షల మంది అసెంబ్లీ నియోజకవర్గాల జాబితాలో లేరని ఆరోపించారు. దీంతో 28 పట్టణ స్థానిక సంస్థల నియోజకవర్గాల్లో బీజేపీ బలహీన పడే పరిస్థితి నెలకొందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్న 55 లక్షల మంది పేర్లు కూడా ఓటర్ల జాబితాలో లేవని విమర్శించారు. అలాగే, 18–19 ఏళ్ల వయసున్న సుమారు 4.5 లక్షల మంది యువత ఓటర్ల జాబితాలో చోటు దక్కించుకోలేదని వెల్లడించారు. గత సర్ ప్రక్రియలో కేవలం నాలుగు లక్షల మందినే కొత్త ఓటర్లుగా చేర్చడంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అర్హులైన ఓటర్లందరి పేర్లు జాబితాలో ఉండేలా చూడాలని, ఇందుకోసం బూత్ స్థాయి అధికారులతో సమన్వయం చేసుకోవాలని పార్టీ కార్యకర్తలకు సీఎం సూచించారు. ఈ అంశంపై క్రమం తప్పకుండా సమీక్షలూ నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా హిందువుల ఓట్లు జాబితాలో ఉండేలా చూడాల్సిన బాధ్యతను ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ కార్యవర్గ సభ్యులకు అప్పగించారు. కాగా, సర్ ప్రక్రియ తర్వాత ఉత్తరప్రదేశ్ ఓటర్ల జాబితా నుంచి వివిధ కారణాలతో 2.04 కోట్ల మంది పేర్లను ఎన్నికల అధికారులు తొలగించారు. ఈ తొలగింపులు ప్రధానంగా పట్టణ ప్రాంతాల్లోనే ఎక్కువగా జరిగాయి. ముఖ్యంగా మహిళా ఓటర్లు తీవ్రంగా ప్రభావితమయ్యారు. అయితే, భారత ఎన్నికల సంఘం గణాంకాల ప్రకారం 84 లక్షలకు పైగా కొత్త ఓటర్ల పేర్లను జాబితాలో చేర్చారు. దీంతో యూపీలో తుది ఓటర్ల సంఖ్య 13,39,84,792కు చేరింది. అయితే, ఓటర్ల జాబితా నుంచి హిందువుల పేర్లు తొలగించారంటూ యోగి ఆదిత్యనాథ్ ఆరోపించడం ఇదే తొలిసారి కాదు. గతంలోనూ హిందువుల పేర్లు ఓటర్ల జాబితాలో ఉండేలా చూడాలని పలుమార్లు బీజేపీ కార్యకర్తలకు ఆయన సూచించారు.

సీఈసీపై ఇండియా కూటమి మాక్ పార్లమెంట్ : ఖండించిన బీజేపీ

దేశ రాజధాని ఢిల్లీలో ప్రతిపక్ష ఇండియా కూటమి మాక్ పార్లమెంట్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా కూటమి నేతలంతా దీనిని ప్రారంభించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధికారిక నివాసంలో మాక్ పార్లమెంట్ నిర్వహిస్తున్నారు. మాజీ లోక్‌సభ స్పీకర్ మీరా కుమార్ సభాపతి పాత్ర పోషిస్తూ కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తున్నారు. దీనికి కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో పాటు ఇండియా కూటమికి చెందిన పలువురు నేతలు హాజరయ్యారు. అలాగే కూటమి ముఖ్యమంత్రులూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే ప్రజా అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చర్చ ముగింపులో ప్రసంగించనున్నారు. కాగా, దేశంలో ఎన్నికల నిర్వహణ, ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్ ప్రక్రియలో అవకతవకలు జరిగాయని ఇండియా కూటమి ఆరోపిస్తోంది. ముఖ్యంగా ఓటర్ల పేర్ల తొలగింపు, ఎన్నికల సంఘం వ్యవహారశైలిపై ప్రతిపక్ష పార్టీలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. ఎన్నికల సంఘం నిష్పక్షపాతంగా వ్యవహరించడం లేదని, ప్రజాస్వామ్య వ్యవస్థకు నష్టం జరుగుతోందని కూటమి నేతలు విమర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ మేరకు మాక్ పార్లమెంట్‌ను నిర్వహిస్తున్నారు. మరోవైపు, దీనిపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. రాహుల్ గాంధీ వాస్తవ రాజకీయాల్లో గెలవలేక, తనకు నచ్చిన పార్లమెంట్‌ను తానే ఏర్పాటు చేసుకున్నారని ఎద్దేవా చేసింది.

జమ్మూకశ్మీర్ సీఎం ద్వితీయ వివాహం

సోషల్ మీడియాలో వెల్లడించిన ఒమర్ అబ్దుల్లా

జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సరికొత్త వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. ప్రముఖ జర్నలిస్ట్ నిధి రజ్దాన్‌ను ఆయన శుక్రవారం పెళ్లి చేసుకున్నారు. సోషల్ మీడియాలో ఈ విషయాన్ని అబ్దుల్లా పంచుకున్నారు. 'ఓ కొత్త ప్రయాణం ప్రారంభమైంది' అంటూ వారి పెళ్లిఫోటోలు షేర్ చేశారు. కాగా ఇది 'జమ్మూ' సీఎంకు రెండో వివాహం. తొలి భార్యతో ఆయనకు విడాకులు మంజూరు చేయడానికి కోర్టు ఇటీవలే అంగీకరించింది. ఒమర్ అబ్దుల్లాకు పాయల్ అబ్దుల్లాతో 1994లో వివాహమైంది. వైవాహిక జీవితంలో పలు వివాదాలు రావడంతో వీరు 2011లో విడిపోయారు. తరువాత విడాకుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. అయితే ఢిల్లీ హైకోర్టు ఈ దంపతులకు విడాకులు మంజూరు చేసేందుకు నిరాకరించింది. దీన్ని ఒమర్ అబ్దుల్లా సుప్రీం కోర్టులో సవాలు చేశారు. విచారణ చేపట్టిన కోర్టు విడాకులు మంజూరు చేయడానికి ఈ ఏడాది జూలై 31న అంగీకరించింది. దీంతో జర్నలిస్ట్ నిధి రజ్దాన్‌ను 'జమ్మూ' సీఎం ద్వితీయ వివాహం చేసుకున్నారు.

కసాయి బాలుడి రాక్షస దాడి మరణశయ్యపై అమాయక బాలిక

హర్యానాలోని పంచకులలో దారుణ ఘటన వెలుగు చూసింది. ఓ పాఠశాలలో బాలిక (6)పై మూడో తరగతి విద్యార్థి (8) దాడి చేయడం తీవ్ర కలకలం రేపుతోంది. చిన్నారిని విచక్షణారహితంగా కొట్టడంతో పాటు పెద్ద బండరాయితో ఆమె తలపై పలుమార్లు మోదాడు. రక్తపు మడుగులో పడి ఉన్న బాధితురాలిని తల్లిదండ్రులు ఆస్పత్రికి తరలించగా.. పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. కాగా, దాడికి సంబంధించిన సీసీటీవీ దృశ్యాలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. పంచకులలోని సంస్కృతి మోడల్ స్కూల్‌లో అక్టోబర్ 28న బాలికపై విద్యార్థి విచక్షణారహితంగా దాడి చేశాడు. ఆమెను ఓ తరగతి గదిలోకి ఈడ్చుకెళ్లి తలను బల్లకేసి బాదాడు. ఆ తర్వాత నేలపై పడేసి తన్నడం మొదలుపెట్టాడు. అనంతరం పెద్ద బండరాయితో పదేపదే కొడుతూ తీవ్రంగా గాయపరిచాడు. బాలుడి దాడితో స్పృహ కోల్పోయిన చిన్నారి రక్తపు మడుగులో పడిపోయింది. అయినప్పటికీ, ఏమాత్రం కనికరం చూపకుండా దాడిని కొనసాగించాడు. రాయితో పదేపదే ముఖం, తలపై కొట్టాడు. దాదాపు ఒకటిన్నర నిమిషాల తర్వాత తరగతి గది నుంచి అతను బయటకు వెళ్లిపోయాడు. ఇంత జరుగుతున్నా పాఠశాల విద్యార్థులు కానీ, సిబ్బంది కానీ ఈ ఘటనను గుర్తించలేదు. కాసేపటి తర్వాత బాలికను తీసుకెళ్లేందుకు ఆమె తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చారు. అప్పుడు దాడి చేసిన బాలుడే వారిని ఆమె వద్దకు తీసుకెళ్లాడు. 'మీ కూతురు ఇక్కడ పడి ఉంది' అని చూపించాడు. తీవ్ర గాయాలతో పడి ఉన్న చిన్నారిని తల్లిదండ్రులు సెక్టార్ 6లోని సమీప సివిల్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం పీజీఐ చండీగఢ్‌కు రిఫర్ చేశారు. బాలికను హుటాహుటిన అక్కడికి తరలించారు. పరీక్షించిన వైద్యులు పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఇంత చిన్న వయసులోనే బాలుడు ఇంతటి ఘోరానికి ఎందుకు పాల్పడ్డాడనే కోణంలో ఆరా తీశారు. ఈ మేరకు నిందితుడి తల్లిదండ్రులు, బంధువులను ప్రశ్నించారు. అయితే, ఉపాధ్యాయులకు ఫిర్యాదు చేస్తానని బాలిక చెప్పడంతోనే అతను దాడికి పాల్పడినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. ఈ ఘటనపై హర్యానా విద్యాశాఖ మంత్రి మహిపాల్ ఢండా స్పందించారు. విషయం తెలిసిన వెంటనే విచారణ కోసం ఓ కమిటీని ఏర్పాటు చేశారు. బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. కాగా, అంత చిన్న వయసులోనే బాలుడు ఇంతటి దారుణానికి ఒడిగట్టడంపై స్థానికులు, నెటిజన్లు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

స్పోర్ట్స్

చైతన్యరథం

భారత క్రికెట్ భవిష్యత్తుకు వైభవ్ మంచి పెట్టుబడి

సనత్ జయసూర్య

టీమిండియా యువ సంచలనం వైభవ్ సూర్యవంశీపై శ్రీలంక మాజీ కెప్టెన్ సనత్ జయసూర్య ప్రశంసలు కురిపించాడు. ఈ 15 ఏళ్ల యువ క్రికెటర్‌కు భారత జట్టు స్వేచ్ఛనివ్వాలని సూచించాడు. అతడిపై అనవసర అంచనాలు, ఒత్తిడి పెంచకుండా సహజ సిద్ధమైన ఆట ఆడేందుకు ప్రోత్సహించాలని అభిప్రాయపడ్డాడు. వైభవ్ భారత క్రికెట్ భవిష్యత్తుకు మంచి పెట్టుబడి అని పేర్కొన్నాడు. తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న జయసూర్య... వైభవ్ సూర్యవంశీ ఆటతీరుపై తన అభిప్రాయాలను పంచుకున్నాడు. 'వైభవ్ ఇంకా చాలా దూరం ప్రయాణించాల్సి ఉంది. అతడు భారత క్రికెట్‌కు మంచి భవిష్యత్తు. తన సహజమైన ఆటను ఆడనివ్వండి. అతడి పని అతడిని చేసుకోనివ్వండి. అలా చేస్తే భారత క్రికెట్‌కు అతడు మంచి పెట్టుబడిగా మారతాడు. వైభవ్ తన దూకుడైన బ్యాటింగ్‌తో ఇప్పటికే అందరి దృష్టినీ ఆకర్షిస్తున్నాడు. ఇలాంటి ప్రతిభావంతుడైన ఆటగాడి సహజమైన ఆటతీరులో జోక్యం చేసుకోకుండా ఎదిగేందుకు అవకాశం కల్పించాలి. భారత జట్టులో చాలా మంది ప్రతిభావంతులైన క్రికెటర్లు ఉన్నారు. ముఖ్యంగా అభిషేక్ శర్మ విషయానికి వస్తే.. అతడు ఆల్‌రౌండర్ బ్యాటర్. అతడి ఆటలో చాలా స్పెషాలిటీస్ ఉన్నాయి. మైదానంలోని అన్ని వైపులా షాట్లు ఆడగలడు. అదే అతడి గొప్పతనం' అని జయసూర్య తెలిపాడు.

టెస్ట్ క్రికెట్‌లో చరిత్ర సృష్టించిన రబాడా

తక్కువ బంతులేసి

ఎక్కువ వికెట్లు పడగొట్టిన బౌలర్‌గా రికార్డు

టెస్ట్ క్రికెట్‌లో దక్షిణాఫ్రికా స్టార్ ఫాస్ట్ బౌలర్ కాగిసో రబాడా సరికొత్త చరిత్ర సృష్టించాడు. బంతుల పరంగా అత్యంత వేగంగా 350 వికెట్లు పడగొట్టిన బౌలర్‌గా ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. కేప్‌టౌన్‌లోని న్యూలాండ్స్ వేదికగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న మూడో టెస్టు ఐదో రోజు ఆటలో రబాడా ఈ అరుదైన మైలురాయిని అందుకున్నాడు. సిరీస్ విజేతను నిర్ణయించే ఈ మ్యాచ్‌లో 288 పరుగుల లక్ష్య ఛేదనకు ఆస్ట్రేలియా బరిలో దిగగా ఈ ఇన్నింగ్స్‌లోనే రబాడా ఈ ఘనత సాధించాడు. ఆసీస్ స్టార్ బ్యాటర్ ట్రావిస్ హెడ్‌ను ఔట్ చేయడం ద్వారా రబాడా తన 350వ వికెట్‌ను ఖాతాలో వేసుకున్నాడు. ఈ ఫీట్ సాధించడానికి రబాడాకు కేవలం 13,808 బంతులు మాత్రమే అవసరమయ్యాయి. అంతకు ముందు ఈ రికార్డు దక్షిణాఫ్రికాకే చెందిన మరో దిగ్గజ పేసర్ డేల్ స్టెయిన్ (14,719 బంతులు) పేరిట ఉండేది. ఇప్పుడు రబాడా తన సహచరుడిని అధిగమించి అగ్రస్థానంలో నిలిచాడు. ఈ జాబితాలో పాకిస్థాన్ మాజీ పేసర్ వకార్ యూనిస్ (14,905 బంతులు) మూడో స్థానంలో ఉన్నాడు. ఇక ఆడిన మ్యాచ్‌లపరంగా చూసినా రబాడా అద్భుతమైన రికార్డును సొంతం చేసుకున్నాడు. అతను తన 75వ టెస్టు మ్యాచ్‌లోనే ఈ ఘనతను అందుకున్నాడు. ఫాస్ట్ బౌలర్లలో అత్యంత వేగంగా 350 వికెట్లు తీసిన వారిలో వెస్టిండీస్ లెజెండ్ మాల్కం మార్షల్‌తో కలిసి సంయుక్తంగా నాలుగో స్థానంలో నిలిచాడు. ఈ జాబితాలో న్యూజిలాండ్ దిగ్గజం రిచర్డ్ హ్యాడ్లీ, డేల్ స్టెయిన్ (69 టెస్టులు) అగ్రస్థానంలో ఉన్నారు.

అమ్మ సూచనతోనే 45

జెర్సీ వెనుక అసలు కథ వెల్లడించిన రోహిత్ శర్మ

టీమిండియా స్టార్ క్రికెటర్ రోహిత్ శర్మ పేరు వినగానే అభిమానులకు వెంటనే గుర్తొచ్చేది 45 నెంబరు జెర్సీ. మైదానంలో 45 నెంబరుతో బరిలోకి దిగే రోహిత్.. తన బ్యాటింగ్‌తో ఎన్నో అద్భుతాలు చేశాడు. అయితే ఈ జెర్సీ నెంబరును ఎంచుకోవడం వెనుక ఓ ఆసక్తికరమైన కథ ఉందట. తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న రోహిత్ శర్మ తన జెర్సీ నెంబరు వెనుక ఉన్న అసలు విషయాన్ని వెల్లడించాడు.

'నాకు సింగిల్ డిజిట్ అంటే ఇష్టం. కానీ అప్పటికే 5, 8, 9 వంటి నంబర్లను ఇతర ఆటగాళ్లు తీసుకున్నారు. దీంతో చివరగా 19 నెంబరు మాత్రమే మిగిలింది. అది నాకూ నచ్చడంతో అండర్-19 క్రికెట్‌లోనూ 19 నెంబరు జెర్సీతోనే ఆడాను. అండర్-19లో 19 నెంబరుతో ఆడొచ్చు. కానీ భారత జట్టుకు ఎంపికైతే ఆ నెంబరు తీసుకోలేవు. అది రాహుల్ ద్రవిడ్ నెంబరు అని ఓ ప్లేయర్ నాతో చెప్పాడు. ఆ సమయంలో రాహుల్ ద్రవిడ్ భారత జట్టు కెప్టెన్‌గా 19 నెంబరు జెర్సీతో ఆడుతున్నాడు. దీంతో తనకు ఎంతో ఇష్టమైన నెంబరును వదులుకోవాల్సి వచ్చింది' అని రోహిత్ శర్మ వెల్లడించాడు.

తల్లి సూచనతో 45

'19 నెంబరు నాకు దక్కదని తెలియడంతో వెంటనే తల్లికి ఫోన్ చేశా. 'అమ్మా.. ఈ నెంబరుతో ఆడలేనట. ఇప్పుడు నేను ఏ నెంబరు ఎంచుకోవాలి? నువ్వే చెప్పు' అని అడిగా. 9 నెంబరుతో ఆడాలని సూచించింది. కానీ ఆ జెర్సీ అప్పటికే మరో ప్లేయర్ తీసుకున్నాడు. నాకు 4, 5 పక్కపక్కన ఉంటే చాలా బాగుంటుందని అనిపించింది. అమ్మకు కూడా అదే చెప్పాను. ఎందుకంటే 4, 5 కలిపితే 9 అవుతుంది. పైగా జెర్సీపై కూడా ఆ నెంబరు చూడటానికి బాగుంటుంది' అని రోహిత్ వెల్లడించాడు.

న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్

ప్రసిద్ధ్ కృష్ణ స్థానంలో ఆకిబ్ నబీకి ఛాన్స్

న్యూజిలాండ్‌తో జరగనున్న వన్డే సిరీస్‌కు భారత జట్టులో కీలక మార్పు చోటు చేసుకుంది. గాయం కారణంగా జట్టుకు దూరమైన స్టార్ పేసర్ ప్రసిద్ధ కృష్ణ స్థానంలో జమ్మూ కశ్మీర్ సంచలనం ఆకిబ్ నబీకి బీసీసీఐ అవకాశం కల్పించింది. కాగా నవంబరు 4 నుంచి భారత్-న్యూజిలాండ్ జట్లు ఐదు వన్డేల సిరీస్‌లో తలపడనున్నాయి. తొలుత చివరి రెండు వన్డేల కోసం మాత్రమే ఎంపికైన నబీ.. తాజా పరిణామాలతో తొలి మూడు వన్డే మ్యాచ్‌ల్లో కూడా ఆడనున్నాడు. కాగా ఈ సిరీస్‌లో భారత్ రెండు వేర్వేరు జట్లతో బరిలోకి దిగనున్న సంగతి తెలిసిందే. వెస్టిండీస్‌తో గువాహటిలో జరిగిన రెండో వన్డేలో ప్రసిద్ధ్ కృష్ణ గాయపడ్డాడు. అయితే ఫిట్‌నెస్‌కు లోబడి భారత వన్డే జట్టులో ప్రసిద్ధ్‌కు చోటు కల్పించారు. అయితే గాయం నుంచి పూర్తిగా కోలుకోకపోవడంతో న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు అతడిని దూరంగా ఉంచాలని టీమ్ మేనేజ్‌మెంట్ నిర్ణయించింది. రానున్న టెస్టు సిరీస్‌కు అతడు పూర్తి ఫిట్‌నెస్‌తో అందుబాటులో ఉండాలన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

పేస్ బాధ్యతలు తీసుకునేదెవరు?

న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు భారత పేస్ విభాగం కొంత అనుభవలేమితో కనిపిస్తోంది. అర్ష్‌దీప్ సింగ్, అన్షుల్ కాంబోజ్, ఆకిబ్ నబీకి అంతర్జాతీయ స్థాయిలో పరిమిత అనుభవమే ఉంది. మహ్మద్ సిరాజ్ మాత్రమే 50కి పైగా వన్డేలు ఆడిన ప్రధాన పేసర్‌గా జట్టులో ఉన్నాడు. మరోవైపు స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాకు ఈ సిరీస్ నుంచి విశ్రాంతి కల్పించారు. దీంతో పేస్ బాధ్యతలు తీసుకునేదెవరనే చర్చ మొదలైంది.

భారత మహిళల తొలి టెస్టుకు 50 ఏళ్లు

1976 అక్టోబరు 31... సరిగ్గా 50 ఏళ్ల క్రితం ఇదే రోజు బెంగళూరులోని ఎం.చిన్నస్వామి స్టేడియం వేదికగా భారత మహిళల క్రికెట్ చరిత్రలో ఓ కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. వెస్టిండీస్‌తో భారత మహిళల జట్టు తన తొలి అధికారిక టెస్టు మ్యాచ్ ఆడింది. భారత మహిళల క్రికెట్ ఇప్పుడు ప్రపంచ స్థాయిలో దూసుకుపోతుంది. హర్మన్‌ప్రీత్ కౌర్, స్మృతి మంధాన, షఫాలీ వర్మ, జెమీమా రోడ్రిగ్స్ వంటి స్టార్ క్రికెటర్లు కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్నారు. బీసీసీఐ కాంట్రాక్టులు, మహిళల ప్రీమియర్ లీగ్ ద్వారా భారీ ఆదాయం, ప్రకటనలతో నేటి క్రికెటర్లకు మంచి గుర్తింపు లభిస్తోంది. కానీ ఈ స్థాయికి మహిళల క్రికెట్ చేరుకోవడం వెనుక ఎన్నో కష్టాలు, మరెన్నో త్యాగాలు ఉన్నాయి. తాజాగా ఆ మరుపురాని క్షణాలను గుర్తు చేసుకుంటూ బీసీసీఐ సోషల్ మీడియా వేదికగా స్పెషల్ పోస్ట్ చేసింది. టీమిండియా మాజీ మహిళా కెప్టెన్లను సత్కరించింది.

టీ20లో రషీద్‌ఖాన్ ప్రపంచ రికార్డు

200 వికెట్లు తీసిన తొలి బౌలర్‌గా

అఫ్గానిస్థాన్ స్టార్ బౌలర్ రషీద్ ఖాన్ అరుదైన ఘనత సాధించాడు. పురుషుల టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో 200 వికెట్లు తీసిన తొలి బౌలర్‌గా చరిత్ర సృష్టించాడు. జింబాబ్వేతో జరిగిన రెండో టీ20లో రషీద్ ఈ ఘనత అందుకున్నాడు. జింబాబ్వే బ్యాటర్ మారుమణిని ఎల్బీడబ్ల్యూగా ఔట్ చేయడంతో రషీద్ ఖాతాలో 200వ వికెట్ చేరింది. 120 మ్యాచ్‌ల్లోనే రషీద్ ఖాన్ ఈ మైలురాయిని అందుకోవడం విశేషం. 2025 సెప్టెంబరులో న్యూజిలాండ్ మాజీ బౌలర్ టిమ్ సౌథీని అధిగమించి ఈ రికార్డును సొంతం చేసుకున్నాడు. ఏడాది కాలంగా రషీద్‌ఖాన్ అగ్రస్థానంలోనే కొనసాగుతున్నాడు.

టీ20ల్లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితా

రషీద్‌ఖాన్ (అఫ్గానిస్థాన్) – 120 మ్యాచ్‌లు, 200 వికెట్లు

ఆదిల్ రషీద్ (ఇంగ్లండ్) – 153 మ్యాచ్‌లు, 171 వికెట్లు

ఎహ్సాన్ ఖాన్ (హాంకాంగ్) – 119 మ్యాచ్‌లు, 165 వికెట్లు

ఇష్ సోధి (న్యూజిలాండ్) – 142 మ్యాచ్‌లు, 165 వికెట్లు

టిమ్ సౌథీ (న్యూజిలాండ్) – 126 మ్యాచ్‌లు, 164 వికెట్లు

ముంబై బ్యాటింగ్ కోచ్‌గా రాబిన్ ఊతప్ప

న్యూఢిల్లీ: ఐపీఎల్-2027 సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని ముంబై ఇండియన్స్ జట్టు తమ కోచింగ్ స్ట్రక్చర్‌లో కీలక మార్పులు చేపట్టింది. ఇందులో భాగంగా భారత మాజీ ఆటగాడు రాబిన్ ఊతప్పను ముంబై ఇండియన్స్ బ్యాటింగ్ కోచ్‌గా నియమించింది. మిచెల్ మెక్లెనగన్‌ను బౌలింగ్ కోచ్‌గా, టి.దిలీప్‌ను ఫీల్డింగ్ కోచ్‌గా, ధవళ్ కులకర్ణిని డెవలప్‌మెంట్ బౌలింగ్ కోచ్‌గా నియమిస్తూ నిర్ణయం తీసుకుంది. కీరన్ పొలార్డ్ సారథ్యంలోని కోచింగ్ బృందంలో వీరంతా కొత్త బాధ్యతలు చేపట్టనున్నారు.

రాబిన్ ఉతప్ప స్పందన: "అభిమానుల నమ్మకాన్ని మళ్లీ నిలబెట్టుకోవాల్సి ఉంది. తిరిగి అండర్ డాగ్స్‌గా బరిలోకి దిగుతున్నాం. ఎక్కడ నుంచి మొదలుపెట్టామో అక్కడికే తిరిగి వచ్చినట్టు అనిపిస్తోంది. సొంత గడ్డపై ముంబై తిరుగులేని శక్తి. అదే దూకుడును ప్రతి మైదానంలోకీ తీసుకెళ్లడమే నా లక్ష్యం" అని ఊతప్ప పేర్కొన్నారు. తొలి సీజన్‌లో ముంబై తరపున 14 మ్యాచ్‌లు ఆడిన ఊతప్ప 320 పరుగులు చేశారు. 2025 ఐపీఎల్‌లో మూడో స్థానంలో నిలిచిన ముంబై... ఈ సీజన్‌లో తొమ్మిదో స్థానంతో సరిపెట్టుకుంది. కాగా 2020లో ముంబై చివరిసారిగా ఐపీఎల్ టైటిల్ సాధించింది.

చైతన్య రథం
సినిమా
ఆదివారం 1 నవంబరు 2026 X

తెరపైనే రావణుడు... నిజ జీవితంలో రాముడినే: యశ్

కేజీఎఫ్ సినిమాలతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న కన్నడ స్టార్ యశ్ ఇప్పుడు'రామాయణం' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ సినిమాలో ఆయన రావణుడి పాత్రను పోషిస్తున్నారు. సినిమా ప్రచార కార్యక్రమాల్లో భాగంగా రణబీర్‌కపూర్, యశ్, రకుల్‌ప్రీత్‌సింగ్ ప్రముఖ యాంకర్ సుమతో ప్రత్యేక ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యశ్ తన పిల్లలతో రామాయణం గురించి జరిగిన ఆసక్తికర సంభాషణను పంచుకున్నారు.'రామాయణం' సినిమాలో తాను రావణుడి పాత్ర పోషిస్తున్న విషయాన్ని పిల్లలకు చెప్పినప్పుడు వారు ఆశ్చర్య పోయారు. రావణుడిగా ఎందుకు నటిస్తున్నావు? రాముడిగా ఎందుకు నటించట్లేదని అడిగారు అని యశ్ గుర్తుచేసుకున్నారు. పిల్లల ప్రశ్నకు సమాధానంగా రాముడి గొప్పతనం గురించి వివరించినట్టు చెప్పారు. చివరికి మనం రాముడిని అనుసరించాల్సిందే. నిజ జీవితంలో నేను రాముడిని,తెరపై రావణుడినిఅంటూ యశ్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ఆసక్తి రేకెత్తిస్తున్నాయి. రావణుడికి అందం, శక్తి, జ్ఞానం వంటి ఎన్నో గొప్ప లక్షణాలు ఉన్నప్పటికీ... రాముడి ధర్మం, విలువలు అంతకంటే గొప్పవని యశ్ అభిప్రాయపడ్డారు. జీవితంలో విజయం సాధించాలంటే రాముడి వ్యక్తిత్వంలోని గొప్ప లక్షణాలను, ఆయన అనుసరించిన విలువలను ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు.రామాయణం వంటి ఇతిహాస కథలు పిల్లలకు జీవిత విలువలను నేర్పించడంలో ఎంతో ఉపయోగపడతాయని యశ్ అభిప్రాయపడ్డారు. తల్లిదండ్రులు పిల్లలకు ఏది మంచో, ఏది చెడో నేరుగా చెప్పడం కంటే కథల ద్వారా వివరించడం మరింత ప్రభావవంతంగా ఉంటుందని అన్నారు. 'రామాయణం వంటి కథలు పిల్లలకు జీవితాన్ని, మన విలువలను వారి సొంత ఆలోచనలతో అర్థం చేసుకునే స్వేచ్ఛను ఇస్తాయి. గత తరాల అనుభవాలు, జ్ఞానం, విజ్ఞతను కథల రూపంలో వారికి అందించవచ్చు అని యశ్ వివరించారు.

ప్రముఖ దర్శకుడు, నిర్మాత
సంజయ్ గుప్తా కన్నుమూత

బాలీవుడ్‌లో విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ దర్శకుడు, నిర్మాత సంజయ్ గుప్తా(57) కన్నుమూశారు.శుక్రవారం రాత్రి తన ఇంటి బాత్‌రూమ్‌లో ప్రమాదవశాత్తు జారి పడటంతో ఆయన తలకు తీవ్రగాయమైంది. ఈ గాయం కారణంగానే సంజయ్ మరణించినట్టు తెలుస్తోంది. ఆయనమరణవార్తను దర్శకుడు అశోక్ పండిట్ ధ్రువీకరించారు. సంజయ్ మృతికి పలువురు సినీ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. 1994లో వచ్చిన 'ఆతిష్' సినిమాతో సంజయ్ గుప్తా దర్శకుడిగా తన ప్రయాణాన్ని ప్రారంభించారు. అనంతరం 'కాంటే', 'జిందా','షూటౌట్ ఎట్‌లోఖండ్ వాలా', 'షూటౌట్ ఎట్ వడాలా', 'కాబిల్', 'జజ్బా', 'ముంబై సాగా' వంటి చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ముఖ్యంగా ముంబై అండర్‌వరల్డ్, క్రైమ్, యాక్షన్ నేపథ్యంలో సినిమాలను తెరకెక్కించడంలో తనకంటూ ప్రత్యేక శైలి ఏర్పరుచుకున్నారు. దర్శకుడిగానే కాకుండా నిర్మాత, రచయితగానూ సంజయ్ గుప్తా తన ప్రతిభ చాటుకున్నారు.

రామ్‌చరణ్-సుకుమార్ సినిమా
ప్రారంభోత్సవానికి వేళాయె..

మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్, క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ కలయికలో తెరకెక్కనున్న భారీ చిత్రం కోసం మెగా అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. 'రంగస్థలం' వంటి సంచలన విజయం తర్వాత ఈ ఇద్దరూ మరోసారి కలిసి పనిచేస్తుండ టంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ ఆసక్తికరమైన విష యం బయటకొచ్చింది. ఆదివారం ఈ చిత్రం ఘనంగా ప్రారంభం కానుండ గా... అంతకంటే ముందే సుకుమార్ భార్య తబిత సోషల్‌మీడియాలో పెట్టిన పోస్ట్ అభిమానుల్లో ఉత్సాహాన్ని పెంచింది. తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో తబితా సుకుమార్ ఈ సినిమా గురించి భావోద్వేగపూరితంగా స్పందించారు.

'సుకుమార్ భార్యగా ఈ ప్రాజెక్ట్ తనకు ఎంతో గర్వంగా, ఆనందంగా ఉంది. ఈ సినిమా రచన కోసం సుకుమార్ ఎంత కష్టపడ్డారో, ఎన్ని గంటలు శ్రమించారో నాకు తెలుసు. ఆయన పడిన కష్టం, అభిరుచి, అంకితభావం ఇప్పుడు తెరపైకి రాబోతుండటం ఎంతో ప్రత్యేకంగా అనిపిస్తోంది' అని తబిత వెల్లడించారు. అంతే కాదు ఎంతో అభిమానాన్ని సంపాదించుకున్న రామ్ చరణ్–సుకుమార్ కలయిక రెండోసారి ప్రేక్షకుల ముందుకు వస్తుండటంతో అంచనాలు మరింత పెరిగాయని తెలిపారు. ఈ వేదికతో ప్రాజెక్ట్‌కు సంబంధించిన మరిన్ని వివరాలు బయటకు వచ్చే అవకాశం ఉంది.

మ్యూజిక్ డైరెక్టర్‌పై క్లారిటీ
అనిరుధ్, జీవీ ప్రకాష్‌లకు నో ఛాన్స్

నందమూరి నటసింహం బాలకృష్ణ, దర్శకుడు కొరటాల శివ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న భారీ చిత్రం చీదీఖ 112పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన సంగీత దర్శకుడి ఎంపికపై ఆసక్తికర చర్చ నడుస్తోంది. సంగీతం అందించబోయే దర్శకుడు ఎవరనే విషయంపై గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో రకరకాల వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. తొలుత తమిళ స్టార్ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ ఈ ప్రాజెక్ట్‌కు పనిచేయబోతున్నారని ప్రచారం జరిగింది. అయితే ఆయన వరుస సినిమాలతో బిజీగా ఉండటంతో ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నట్లు కథనాలు వెలువడ్డాయి. ఆ తర్వాత మరో ప్రముఖ సంగీత దర్శకుడు జీవీ ప్రకాష్ కుమార్‌ను తీసుకున్నారంటూ వార్తలు వచ్చాయి. కాగా ఈ వరుస ప్రచారాలకు చిత్ర బృందం తాజాగా స్పందించింది. అనిరుధ్ రవిచందర్, జీవీ ప్రకాష్ కుమార్‌లలో ఎవరినీ ఇప్పటివరకు అధికారికంగా ఖరారు చేయలేదని స్పష్టం చేసింది. ప్రస్తుతం పలువురు సంగీత దర్శకులతో చర్చలు జరుగుతున్నప్పటికీ తుది నిర్ణయం తీసుకోలేదని అంటున్నారు. సాంకేతిక నిపుణుల ఎంపిక పూర్తయిన తర్వాత చిత్ర బృందమే అధికారికంగా వివరాలు వెల్లడించనుంది. అప్పటివరకు సోషల్ మీడియాలో వస్తున్న ప్రచారాలను నమ్మవద్దని మేకర్స్ సూచించారు.

రాజకీయాల వల్లే ప్రకాశ్‌రాజ్‌ని
సినిమాల నుంచి తొలగించారు: పోని వర్మ

ప్రముఖ నటుడు ప్రకాశ్‌రాజ్ తన రాజకీయ, సామాజిక అభిప్రాయాలను నిర్భయంగా వ్యక్తపరచడం వల్ల సినీ కెరీర్‌పై తీవ్రమైన ప్రతికూల ప్రభావం పడిందని ఆయన భార్య, ప్రముఖ కొరియోగ్రాఫర్ పోనీ వర్మ తాజాగా వెల్లడించారు. దేశంలో జరిగే పలు సామాజిక పరిణామాలు, ప్రభుత్వ విధానాలపై ప్రకాశ్‌రాజ్ ఎప్పుడూ ముందుండి ప్రశ్నలు సంధిస్తుంటారు. ముఖ్యంగా సోషల్ మీడియా వేదికగా 'జస్ట్ ఆస్కింగ్' అనే హ్యాష్‌ట్యాగ్‌తో తన మనసులోని మాటను కుండబద్దలు కొట్టినట్టు చెప్పడం వల్లే ఆయన ఎన్నో అవకాశాలను కోల్పోవాల్సి వచ్చిందని పోనీ వర్మ పేర్కొన్నారు. ఓ యూట్యూబ్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పోనీ వర్మ ఈ విషయాలను పంచుకున్నారు. మొదట్లో ప్రకాశ్‌రాజ్ రాజకీయాలపై మాట్లాడే విధానం తనను ఎంతో భయపెట్టేదని ఆమె గుర్తుచేసుకున్నారు. ముఖ్యంగా జర్నలిస్ట్ గౌరీ లంకేశ్ హత్య ఘటన ప్రకాశ్‌రాజ్‌ను మానసికంగా తీవ్రంగా కలచివేసిందని తెలిపారు. ఆ సంఘటన తర్వాతే ఆయనలో ఆలోచనా విధానం పూర్తిగా మారిపోయిందని, ఇలా భయపడుతూ బతకడం ఎందుకు? అని ఆయన ప్రశ్నించుకున్నారని చెప్పారు. ఆ క్షణం నుంచే సామాజిక మాధ్యమాల ద్వారా సమాజంలో జరుగుతున్న తప్పులను ప్రశ్నించడం మొదలుపెట్టారని ఆమె వివరించారు.

అయితే ఈ సామాజిక స్పృహ ఆయన సినీ కెరీర్‌కు మాత్రం భారీ మూల్యాన్నే తెచ్చిపెట్టిందని పోనీ వర్మ ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన బహిరంగంగా గళం విప్పడం వల్ల పలు సినిమా అవకాశాలు, బ్రాండ్ ఎండార్స్‌మెంట్లు, ప్రకటనల ప్రాజెక్టులు చేజారిపోయాయని చెప్పారు. కొందరు దర్శక-నిర్మాతలు ఆయనకు ఇప్పటికే అడ్వాన్స్‌లు కూడా ఇచ్చారని, కానీ రాజకీయ ఒత్తిళ్ల కారణంగా ఆ తర్వాత సినిమాల నుంచి ఆయనను తొలగించిన సందర్భాలు కూడా ఉన్నాయని ఆమె సంచలన నిజాలను వెల్లడించారు.

తమ్ముడిగా భావించి వదిలేయండి

దిల్జీత్ దోసాంజ్ వివాదానికి అభిజీత్ దిప్కే ఫుల్‌స్టాప్

పంజాబీ స్టార్ సింగర్, నటుడు దిల్జీత్ దోసాంజ్, కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దిప్కే మధ్య కొంతకాలంగా నడుస్తున్న వివాదానికి తెరపడింది. ఈ సమస్యపై అభిజీత్ దిప్కే సోషల్ మీడియా వేదికగా స్పందించారు. 'చిన్న తమ్ముడిగా భావించి ఈ వివాదాన్ని ఇక్కడితో వదిలేయండి. మీ గత వ్యాఖ్యలతో బాధపడినప్పటికీ, మీపై నాకు ఎలాంటి వ్యక్తిగతంగా కక్ష లేదు. నిజానికి నేను మీకు వీరాభిమానిని, ఆ అభిమానంలో ఎలాంటి మార్పూ లేదు అని పేర్కొన్నారు. అమెరికాలో జరిగిన దిల్జీత్ కన్సర్ట్‌కు తాను వెళ్లిన విషయాన్ని గుర్తుచేసుకుంటూ.. ఒక ఆర్టిస్ట్‌గా, మంచి మనిషిగా ఆయనపై తనకు ఎప్పుడూ గౌరవం ఉంటుందని, ఈ వివాదానికి అక్కడితో ముగింపు పలుకుదామని దిప్కే పిలుపునిచ్చారు.